అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:04 సంచిక :343 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ బుధవారం- 06 -ఆగస్టు - 2025

## విజయవాడలో దేశంలోనే
# అతిపెద్ద గ్రీన్ స్కిల్లింగ్ డ్రైవ్

- ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేశ్
- పునరుత్పాదక ఇంధన నైపుణ్య కేంద్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ ముందడుగు
- సౌర, పవన విద్యుత్ రంగాల్లో వేలాది మంది యువతకు నైపుణ్య శిక్షణ
- కార్యక్రమానికి హాజరుకానున్న 250కి పైగా పరిశ్రమల ప్రతినిధులు
- ఏపీఎస్ఎస్‌డీసీ, స్వనీతి ఇనిషియేటివ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈవెంట్
- 2030 నాటికి 160 గిగావాట్ల సోలార్ మరియు విండ్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని కార్యాచరణ రూపొందించారు
- ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిలో మాత్రమే కాకుండా గ్లోబల్ టాలెంట్ ఎగుమతిదారుగా కూడా నిలవనుంది



గ్రీన్ వర్క్ ఫోర్స్ విప్లవానికి కేంద్ర బిందువుగా మారేందుకు రాష్ట్రం శరవేగంగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు విజయవాడ నోవాటెల్ హెూటల్ లో దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్ ను చేపడుతోంది. దేశ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్ ను శక్తివంతం చేయడంతో పాటు సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్ గా ఏపీ అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, స్వనీతి ఇనిషియేటివ్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో ఈ డ్రైవ్ ను నిర్వహిస్తున్నాయి. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో 250కి పైగా పరిశ్రమల ప్రతినిధులు, ముఖ్యమైన అభివృద్ధి భాగస్వాములు హాజరుకానున్నారు. భారతదేశం 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్య లక్ష్యాన్ని సాధించేందుకు వేగంగా అడుగులు వేస్తుండగా... ఆంధ్రప్రదేశ్ ఈ గ్రీన్ వర్క్‌ఫోర్స్ విప్లవానికి కేంద్రబిందువుగా మారనుంది. భారతదేశంలోనే అతిపెద్ద గ్రీన్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ క్లీన్ ఎనర్జీ ఆర్థిక వ్యవస్థకు మానవ వనరుల కేంద్రంగా ఎదగనుంది.

- మిగతా 2 లో

# ఆర్టికల్ 370 రద్దుకు ఆరేళ్లు



- దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్
- ఈ నిర్ణయంతో జాతీయ సమగ్రత బలపడిందని వెల్లడి
- కశ్మీర్‌లో ఐక్యత, సమానత్వం పెరిగాయన్న పవన్
- 2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370ని రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం
- అభివృద్ధి దిశగా జమ్మూకశ్మీర్, లడఖ్ పయనం
- ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో పాలన, మౌలిక సదుపాయాలు, సామాజిక అభివృద్ధి రంగాల్లో గణనీయమైన మార్పులు

జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక స్వయం ప్రతిపత్తిని కల్పించిన ఆర్టికల్ 370ని రద్దు చేసి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నిర్ణయం దేశ ఐక్యత, సమానత్వాన్ని బలోపేతం చేసే దిశగా వేసిన ఒక చారిత్రాత్మక ముందడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు. 2019 ఆగస్టు 5న కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ చట్టం రద్దుతో జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించారు. ఈ ఆరో వార్షికోత్సవం సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. ఈ నిర్ణయం దేశంలోని అన్ని రాష్ట్రాల మధ్య సమానత్వాన్ని

- మిగతా 2 లో

# జగన్ హయాంలోనే రెడ్ బుక్ రాజ్యాంగం నడిచింది

- ప్రజా సంక్షేమాన్ని జగన్ ఏనాడూ పట్టించుకోలేదన్న మంత్రి నిమ్మల
- తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపాటు
- టిడ్కో ఇళ్లపై రుణం తీసుకుని జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపణ
- ఏడాది పాలనలో వివిధ శాఖల నుంచి రూ. 430 కోట్ల పనులు తన నియోజవర్గంలో జరుగుతున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడ చెప్పారు



జగన్ హయాంలోనే రెడ్ బుక్ రాజ్యాంగం నడిచిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పాలకొల్లులో మీడియాతో మాట్లాడుతూ... కక్షలు, అక్రమ కేసులు, దాడులు, విధ్వంస పాలన తప్పితే ప్రజా సంక్షేమాన్ని జగన్ ఏనాడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. పాలకొల్లు వైసీపీ నేతలు క్రికెట్ బెట్టింగ్ లో దొరికినా, వారి అక్రమ సంపాదన

- మిగతా 2 లో

## అనిల్ అంబానీ
# రూ.17 వేల కోట్ల లోన్ ఫ్రాడ్

- ఈడీ విచారణకు హాజరైన రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీ
- యెస్ బ్యాంక్ రుణాల కేసులో గంటల తరబడి విచారణ
- రూ.17,000 కోట్ల నిధుల మళ్లింపు, మోసంపై ప్రధాన ఆరోపణలు
- డొల్ల కంపెనీల ద్వారా నిధులు మళ్లించారా అనే కోణంలో దర్యాప్తు
- ఇటీవల ముంబై, ఢిల్లీ కార్యాలయాల్లో ఈడీ సోదాలు
- సీబీఐ కూడా రంగంలోకి దిగడంతో కేసులో ఉత్కంఠ
- రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు సంబంధించిన రూ. 14,000 కోట్లకు పైగా భారీ మోసం మరో కీలక అంశంగా ఉంది



ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ గ్రూప్ (ఆర్ఏఏజీఏ) ఛైర్మన్ అనిల్ అంబానీ మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎదుట విచారణకు హాజరయ్యారు. రూ.17 వేల కోట్ల బ్యాంకు రుణాల మళ్లింపు, మనీలాండరింగ్ ఆరోపణలకు సంబంధించిన కేసులో అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. "తీసుకున్న రుణాలను డొల్ల కంపెనీలకు మళ్లించారా?", "నిధులు ఏవైనా రాజకీయ పార్టీలకు చేరాయా?", "అధికారులకు లంచాలు ఇచ్చారా?" వంటి కీలక ప్రశ్నలను ఈడీ అధికారులు సంధించినట్టు సమాచారం. గత దశాబ్ద కాలంగా అనిల్ అంబానీ తన గ్రూప్ కంపెనీలు తీసుకున్న రుణాలను వాటి అసలు ప్రయోజనాలకు కాకుండా

## పుతిన్‌పై కోపం, ఉక్రెయిన్‌పై ఫ్రస్టేషన్‌ను ట్రంప్ భారత్‌పై తీర్చుకుంటున్నారా?



- భారత్‌పై ట్రంప్ కఠిన వైఖరి వెనుక కారమేంటి?
- రష్యా చమురు కొనుగోలు కోసం ట్రంప్ భారతదేశంపై ఇంత కఠినంగా చర్యలు తీసుకునే వారు కాదు
- పుతిన్ పట్ల తనకున్న నిరాశను ఆయన భారతదేశంపై స్పష్టంగా చూపిస్తున్నారు
- రష్యాకు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉన్న భారత్‌పై భారత్‌పై సుంకాల దాడి చేస్తున్నారు
- రష్యా- ఉక్రెయిన్ యుద్ధాన్ని ఇంకా ఆపలేకపోయారని స్థానిక మీడియా వర్గాలు నిలదీస్తున్నాయి
- వీటన్నింటి వల్ల ట్రంప్ ఇప్పుడు భారత్‌పై చర్యలకు ఉపక్రమించినట్లు ఉన్నారు

## ఉత్తర కాశీలో జలప్రళయం... కొట్టుకుపోయిన గ్రామం

- ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలో కుండపోత వర్షం
- ఆకస్మిక వరదలకు పూర్తిగా కొట్టుకుపోయిన ఓ గ్రామం
- పలువురు స్థానికులు గల్లంతైనట్లు సమాచారం
- ధారాలీ మార్కెట్ ప్రాంతంలో భారీ ఆస్తి నష్టం
- సైన్యం, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు
- ముందుగానే అత్యంత భారీ వర్షాల హెచ్చరిక జారీ చేసిన ఐఎండీ



దేవభూమి ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. ఉత్తరకాశీ జిల్లాలో మంగళవారం సంభవించిన కుండపోత వర్షం (క్లౌడ్ బరస్ట్) పెను విషాదాన్ని మిగిల్చింది. హర్సిల్ సమీపంలోని

## భారీ వర్షాల హెచ్చరిక
# సీఎం కీలక ఆదేశాలు!



- సీఎం రేవంత్ కీలక అలెర్ట్ ఇక తాజాగా రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అలర్ట్ చేశారు
- అన్ని జిల్లాల కలెక్టర్లు, అన్ని శాఖల అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు
- పజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం కీలక ఆదేశాలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 8వ తేదీ వరకు వర్షాలు కురుస్తాయని, రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ కూడా ప్రకటించింది. తెలంగాణా రాష్ట్రంలో భారీ వర్షాలు... సీఎం రేవంత్ కీలక అలెర్ట్ ఇక తాజాగా రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అలర్ట్ చేశారు.

## ఎవరి కాళ్లో పట్టుకోవాల్సిన అవసరం నాకు లేదు
### కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



- ఎల్బీ నగర్ నుంచి పోటీ చేసి ఉంటే మంత్రి పదవి వచ్చేదన్న కోమటిరెడ్డి
- మంత్రినైతే బాగుంటుందని మునుగోడు ప్రజలు కోరుకుంటున్నారని వ్యాఖ్య
- వేరే పార్టీల నుంచి వచ్చిన వారికి కూడా మంత్రి పదవులు ఇచ్చారని విమర్శ
- తన నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయనని చెప్పారు

# కాటన్ మాదిరి కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారు

- సర్ ఆర్థర్ కాటన్ తో కేసీఆర్ ను పోల్చిన హరీశ్ రావు
- కాటన్ మాదిరిగానే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన కేసీఆర్ కూడా తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన అన్నారు
- తెలంగాణకు కాళేశ్వరం గుండెకాయ వంటిదని వ్యాఖ్య
- రాష్ట్ర భవిష్యత్తు కోసం కాళేశ్వరం, మల్లన్నసాగర్ వంటి ప్రాజెక్టులను కేసీఆర్ నిర్మించారని కితాబు



బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు రాజమండ్రి వద్ద గోదావరి నదిపై ధవళేశ్వరం బ్యారేజీని కట్టి ఉభయ గోదావరి జిల్లాల ప్రజల గుండెల్లో నిలిచిపోయిన సర్ ఆర్థర్ కాటన్ తో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను పోల్చారు. కాటన్ మాదిరిగానే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన కేసీఆర్ కూడా తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన అన్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో

# సంపాదకీయం

## కులం అవినీతి అహంకారం

కులం, అహంకారం, అవినీతి... మన ప్రజాస్వామ్య వ్యవస్థలను, సమాజాన్ని పట్టి పీడిస్తున్న జాడ్యాలు. కులం రెండువైపులా పదును ఉన్న కత్తిగా మారింది. అధికారంతో కూడిన అహంకారం వ్యవస్థల విధ్వంసానికి దారితీస్తున్నది. ఇక స్వార్థం డబ్బు రూపంలో జడలు విప్పుతున్నది. సమాజ ధర్మాన్నే సవాలు చేస్తున్నది. తిమ్మిని బమ్మిని చేసే సాధనంగా, అన్యాయాన్ని న్యాయంగా, అధర్మాన్ని ధర్మంగా చిత్రించే స్థాయికి అది ఎదిగింది. ధనమూల మిదం జగత్ అన్న సామెతను పరిపూర్ణంగా నిజం చేస్తున్నది. వీటన్నిటికీ మూలాధారం రాజకీయం. మంచీ చెడును వేరు చేయలేనంతగా రూపు మార్చుకుంది నేటి రాజకీయం.కులం గురించి అడగడాన్ని, మాట్లాడడాన్ని ఒకప్పుడు చిన్నతనంగా చూసేవారు. కులనిర్మూలన ఉద్యమాలు కూడ ఆంధ్రలో ఒకప్పుడు బలంగానే ఉండేవి. అందుకోసం కులాంతర వివాహాలను కూడ నాస్తికులు, హేతువాదులు, కమ్యూనిస్టులు ప్రోత్సహించేవారు. కాని క్రమంగా పరిస్థితులు మారిపోయాయి. కుల ప్రాతిపదికన ఎక్కడికక్కడ సంఘాలు ఏర్పడడం, రాజకీయ డిమాండ్లను తెరపైకి తేవడం మొదలయింది. సామాజిక న్యాయం ప్రధాన విధానంగా, నినాదంగా మారిపోయింది. వర్గం బదులు వర్ణం / కులం వెనుకబడిన తనానికి ప్రమాణం అయింది. కమ్యూనిస్టులలో కూడ క్రమంగా ఈ విషయంలో కొంత మార్పు వచ్చింది. కులానికి – అది ఏ కులమైనా – గౌరవం పెరిగిపోయింది. ఆత్మన్యూనత స్థాయి నుంచి ఆత్మగౌరవ స్థాయికి చేరుకుంది. ఒకప్పుడు పత్రికలలో కులం గురించి రాస్తే చిరాకుపడేవారు. ఒకవేళ రాయవలసి వచ్చినా 'సామాజిక వర్గం' అనే మాటను కులానికి ప్రత్యామ్నాయంగా, తప్పించుకునే ఉపాయంగా వాడేవారు. కాని సమాజంలోను, రాజకీయాలలోను వచ్చిన మార్పులతో మీడియా కూడ ఇప్పుడు నేరుగా రంగంలోకి వచ్చేసింది. కులప్రాతిపదికన వివరాలు ఇవ్వడం, విశ్లేషణలు చేయడం ఎక్కువయింది. ఎవరయినా అదేమని ప్రశ్నిస్తే 'ఏమిటయ్యా ఎంతకాలం దాచిపెడతావు?' అని ఎదురు ప్రశ్నించే పరిస్థితి. ఆ విధంగా కులం వేసుకున్న ముసుగు తొలగిపోయింది. ఇంకా చెప్పాలంటే, కులాభిమానం ముదిరి పాకానపడి కులద్వేషంగా కూడ జడలు విప్పుతున్నది.అధికారంలో ఉన్నవారికి అహంకారం కూడదంటారు. అదే పతనానికి దగ్గర దారి అని కూడా అంటారు. వ్యక్తులకే కాదు, మొత్తం సమాజానికి కూడా నష్టం జరుగుతుంది. కాని ఆచరణలో అహంకారం ఆవహించని ముఖ్యమంత్రులు తక్కువ. ఎంత ఎక్కువ అధికారం లభిస్తే, మరెంత ఎక్కువకాలం అధికారంలో కొనసాగితే అంత ఎక్కువగా అహంకారం ప్రదర్శించడం కద్దు! ఆంధ్రప్రదేశ్‌లో అధికారం చెలాయించిన 16 మంది ముఖ్యమంత్రులలో ఎక్కువ భాగం ఎంతో కొంత ఈ ధోరణి ప్రదర్శించినవారే! రెండవసారి ముఖ్యమంత్రి అయితే ఇక చెప్పనవసరం లేదు. అహంకారానికి తాము ఆమడదూరం అనుకునేవాళ్ళు, ఒకసారి ముఖ్యమంత్రి గద్దెనెక్కగానే, వారికి తెలియకుండానే అహంకారభూతం ఆవహిస్తుంది. జనానికి దూరం చేస్తుంది. ఇది అవరోహణకు నాంది.అహంకారం తర్వాత ముఖ్యమంత్రులను, తద్వారా ప్రజాజీవితాన్ని భ్రష్టుపట్టించే మరో జాడ్యం డబ్బు పిచ్చి. అవినీతి అనే మాట దీనికి పర్యాయపదం. అధికారం అందించే అవకాశాలు అనేకం తన్నుకుంటూ వస్తాయి. ఒకసారి రుచి మరిగితే ఇక అంతే సంగతులు! అవినీతి విషయంలో మన ముఖ్యమంత్రులను అందరినీ ఒకే గాటన కట్టలేం! తొలితరం ముఖ్యమంత్రులది అదొక తరహా! అవినీతి మకిలకు వీలయినంత దూరం! కాని మధ్యకాలం నాటికి మరికొంత మార్పు! చూసీచూడనట్టు నడిపించే మధ్యస్థ రకం. ఇక కొత్త మిలీనియం అయితే బిలియన్‌ల వ్యవహారంగా మారిపోయింది. ఎన్నికలలో వాడకం పెరిగేకొద్దీ, ఆర్జన కూడా అమాంతం పెరిగిపోయింది. అవసరాల హద్దులను కూడ దాటిపోయింది. కొందరికయితే ఆకాశమే హద్దు. వందల వేల కోట్ల మాటలు మూటలు – కాకపోతే కీర్తికాంక్ష ఉన్నవారు ఇందులో రవంత నయం. అభివృద్ధి %–% అవినీతి బొమ్మ బొరుసు కావడం ఈనాటి రాజకీయంలో ఒక విషాదపర్వం.స్వాతంత్ర్యానంతర రాజకీయాలలో మత సమీకరణలు ప్రధానంగా ఉండేవి. హిందూత్వ పేరుతో బీజేపీ, సెక్యులరిజం పేరుతో కాంగ్రెస్ పని చేసేవి. ప్రయోజనం పొందేవి. ఇది దేశవ్యాప్త ధోరణి. ఇటీవలి కాలంలో ఇది బీజేపీకి అనుకూలంగా మారడంతో కాంగ్రెసు పార్టీ దానికి విరుగుడుగా కులం మంత్రాన్ని తెరపైకి తెచ్చింది. కులం ప్రాంతీయ రాజకీయ చదరంగంలో ఎప్పుడూ కదను తొక్కే అశ్వం లాంటిదే. కులం బలంతో ఏర్పడిన ప్రాంతీయ పార్టీలు కూడ చాలానే ఉన్నాయి. బలహీనవర్గాలు ఓకే. కానీ అగ్రకులాల చాటింపు కూడ ఇటీవల మరీ బహిరంగం అయిపోయింది. కాంగ్రెసు విధానాలకు అనుగుణంగా రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెసు ప్రభుత్వం తెలంగాణలో కులగణన చేపట్టింది. దానినీ విపక్షాలు వివాదాస్పదం చేశాయి. అయితే కేంద్ర ప్రభుత్వం కూడ ఇటీవల కులగణనకు పచ్చజెండా ఊపింది. నిజానికి కులం విషయంలో ఉన్నంత భావోద్రేక అనుబంధం మతం విషయంలో ఉండదు. కులానికి పుట్టుకతోనే విడదీయరాని బంధం ఏర్పడుతుంది. (ఆంధ్ర రాష్ట్రంలో కులాన్ని బట్టి పార్టీ విధేయత యథాలాపంగా నిర్ణయమైపోతున్నది.) మతాన్ని మార్చుకోగలం కాని, కులాన్ని మార్చుకోలేం. కాని ఆచరణలో అలా లేదు. మతం మారిన కుటుంబాలు, తమతో పాటే కులాన్ని వెంట తీసుకువెడుతున్నాయి. ఆంధ్ర, రాయలసీమలలో కమ్మ, రెడ్డితో సహా అగ్రకులాలలో కూడ ఈ 'ద్వంద్వ పౌరసత్వం' బాగా కనబడుతుంది. వాళ్లంతా క్రిస్టియన్‌లకు క్రిస్టియన్‌లు, కులానికి తమ కులస్థులు. గుంటూరు మెట్ట ప్రాంతాలలో, ముఖ్యంగా పల్నాడులో ఈ పరిస్థితి కనిపిస్తుంది. మళ్లీ ఇస్లాంలోకి మారితే ఇది కుదరదు. ముస్లింలలో కులానికి తావు ఉండదు. అయితే ఇందులో కూడా బీసీ కులాలు / వర్గాలను గుర్తిస్తున్నారు. ఈ కులగణన లక్ష్యం మొత్తం – జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్న డిమాండ్ నుంచి పుట్టుకువచ్చిందే!

## పుతిన్‌పై కోపం, ఉక్రెయిన్‌పై ఫ్రస్టేషన్‌ను ట్రంప్ భారత్‌పై తీర్చుకుంటున్నారా?



**మొదటిపేజీ తరువాయి –**
భారత్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న కఠిన వైఖరిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఇటీవల భారత్‌పై 25 శాతం అదనపు దిగుమతి సుంకాలను ప్రకటించిన ట్రంప్, రష్యా నుంచి ఆయుధాలు, ముడి చమురును కొంటున్నందుకు పెనాల్టీని విధిస్తామని హెచ్చరించారు. ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న మొదటి టర్మ్?లో, రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా భారత్ పట్ల సౌమ్యంగా వ్యవహరించిన ట్రంప్?కు భారత్?పై ఉన్నట్టుండి కోపమెందుకు వచ్చింది? రష్యా- ఉక్రెయిన్ యుద్ధం విషయంలో తను అనుకున్నది జరగలేదన్న నిర్వేదంలో ట్రంప్ ఉన్నారా? పుతిన్‌పై వచ్చిన కోపం, ఉక్రెయిన్?పై ఫ్రస్టేషన్?ను ట్రంప్ భారత్?పై తీర్చుకుంటున్నారా? వంటి ప్రశ్నలపై ఈటీవీ భారత్? ప్రత్యేక కథనం.

**ట్రంప్‌పై భారత్‌కు ఎందుకు కోపం?**

అయితే నిన్నమొన్నటి వరకు భారత్‌తో చక్కగా వ్యవహరించిన ట్రంప్, ఇప్పుడు అక్కసు వెళ్లగక్కడం వెనుక వివిధ కారణాలు వినిపిస్తున్నాయి. నిజానికి రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వారం రోజుల్లో రష్యా- ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేస్తానని గొప్పలు చెప్పుకున్నారు. అది వారం కాస్త నెలలుగా మారింది. ఇప్పటి వరకు యుద్ధం ఆగేలా ట్రంప్ చేయలేకపోయారు. కొన్ని రోజుల క్రితం యుద్ధం ఆపడానికి ఆగస్టు 8వ తేదీని డెడ్‌లైన్‌ను విధించారు.

**పుతిన్ పట్టించుకోకపోవడంతోనే!**

కానీ దానికి ఇంకా మూడు రోజుల సమయమే ఉన్నా, ఇప్పటికీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ బేఖాతరు చేస్తున్నారు. కనీసం ఒక్కసారి కూడా ఆయన ట్రంప్ డెడ్?లైన్?పై స్వయంగా స్పందించలేదు. చెప్పాలంటే, ట్రంప్ వ్యాఖ్యలను ఆయన పూర్తిగా పట్టించుకోవడం లేదు. దీంతో రష్యాపై ట్రంప్ చాలా కోపంతో ఉన్నారు. తన మాటలను పట్టించుకోవడం లేదని ఆగ్రహంతో ఉన్నట్లు కనిపిస్తున్నారు. అదే సమయంలో ఉక్రెయిన్?పై ఫ్రస్టేషన్‌తో కూడా ఉన్నారు.

**అనుకున్నది జరగలేదన్న నిర్వేదంలో!** నిజానికి ఉక్రెయిన్‌కు అమెరికా ఎప్పటి నుంచో మద్దతు ఇస్తుంది. 2022 ఫిబ్రవరి నుంచి ఇప్పటిదాకా ఉక్రెయిన్‌కు అమెరికా దాదాపు రూ.15 లక్షల కోట్లకుపైగా సైనిక సహాయాన్ని అందించింది. ఆ దేశంలో రక్తపాతాన్ని సృష్టిస్తున్న రష్యాపై తీవ్రంగా మండిపడుతోంది. అందులో భాగంగానే ఇప్పుడు యుద్ధాన్ని ఆపేలా ట్రంప్ పథకాలు రచిస్తున్నారు. కానీ అవి సక్సెస్ అవ్వడం లేదు. పుతిన్ దగ్గర ట్రంప్ పప్పులు ఉడకడం లేదు. నయానో భయానో మాస్కోను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. కానీ అది కుదరక ఉక్రెయిన్‌పై ఫ్రస్టేషన్‌తో ఉన్నారు. యుద్ధం విషయంలో తను అనుకున్నది జరగలేదన్న నిర్వేదంలో ఉన్నారు.నిరాశ, నిస్పృహలతో మునిగితేలుతున్నారు. తాను ప్రపంచానికి శాంతి దూత కావాలనుకున్న కల నెలవేరలేదని కలత చెందుతున్నట్లు ఉన్నారు. అదే సమయంలో ఆయనకు సొంత దేశంలోనూ విమర్శలు వస్తున్నాయి. రష్యా- ఉక్రెయిన్ యుద్ధాన్ని ఇంకా ఆపలేకపోయారని స్థానిక మీడియా వర్గాలు నిలదీస్తున్నాయి. దీంతో వీటన్నింటి వల్ల ట్రంప్ ఇప్పుడు భారత్‌పై చర్యలకు ఉపక్రమించినట్లు ఉన్నారు. రష్యాకు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉన్న భారత్‌పై భారత్‌పై సుంకాల దాడి చేస్తున్నారు. పలువురు నిపుణులు కూడా అదే చెబుతున్నారు."ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపేయాలన్న ట్రంప్ పిలుపును పుతిన్ పట్టించుకోలేదు. రష్యా చమురు కొనుగోలు కోసం ట్రంప్ భారతదేశంపై ఇంత కఠినంగా చర్యలు తీసుకునే వారు కాదు. పుతిన్ పట్ల తనకున్న నిరాశను ఆయన భారతదేశంపై స్పష్టంగా చూపిస్తున్నారు" "ఎక్కువ ఖరీదైన అమెరికన్ చమురును భారత్ కొనుగోలు చేయాలని ట్రంప్ కోరుకుంటున్నారు. 2021లో ఉక్రెయిన్‌పై రష్యా దాడికి ముందు, అమెరికా దగ్గర చమురు కొనుగోలు చేసిన దేశాల్లో భారత్? అగ్రస్థానంలో ఉంది. కానీ ఆ తర్వాత రష్య నుంచి చమురు దిగుమ తులను పెంచింది. అది కూడా ట్రంప్? కోపంలో ఒక కారణం కావచ్చు. ట్రేడ్? డీల్ ఖరారు కాకపోవడం కూడా మరో కారణం కావొచ్చు" అని తెలిపారు. ఏదేమైనా పుతిన్‌పై కోపం, ఉక్రెయిన్‌పై ఫ్రస్టేషన్‌ను ట్రంప్ భారత్‌పై తీర్చుకుంటున్నారని అంటున్నారు. భారత్‌నే ట్రంప్ లక్ష్యంగా చేసుకోవడాన్ని ఖండిస్తున్నారు.

## ఎవరి కాళ్లో పట్టుకోవాల్సిన అవసరం నాకు లేదు



మంత్రి పదవిపై తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్బీ నగర్ నుంచి పోటీ చేసి ఉంటే తనకు మంత్రి పదవి వచ్చేదని... కానీ, నియోజ కవర్గ ప్రజల కోసం మునుగోడు నుంచి పోటీ చేశానని చెప్పారు. తనకు మంత్రి పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుందని అన్నారు. మంత్రి పదవి కావాలా? మునుగోడు ప్రజలు కావాలా? అని అడిగితే... తనకు మునుగోడు ప్రజలే కావాలని చెబుతానని తెలిపారు.తాను మంత్రినైతే మంచి జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి, తన జూనియర్లకు కూడా మంత్రి పదవులు ఇచ్చారని... ఎవరి కాళ్లో మొక్కి మంత్రి పదవి తెచ్చుకోవాల్సిన అవసరం తనకు లేదని అన్నారు. తన నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయనని చెప్పారు.

## భారీ వర్షాల హెచ్చరిక..సీఎం కీలక ఆదేశాలు!



**మొదటిపేజీ తరువాయి –** అన్ని జిల్లాల కలెక్టర్లు, అన్ని శాఖల అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కీలక ఆదేశాలు ఇచ్చారు. వచ్చే మూడు రోజులు వర్షాలే.. సీఎం ఏం చెప్పారంటే సెక్రటేరియట్లో ఉన్నతాధికారులతో మాట్లాడిన సీఎం లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షితంగా ఉండేలా సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. జిహెచ్ఎంసి తోపాటు రాష్ట్రవ్యాప్తంగా వరద నీటి ఉధృతి ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. ఇక రానున్న మూడు రోజులు కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోని అన్ని విభాగాలతో పరిస్థితిని నిరంతరం సమీక్షించాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ఎలాంటి పరిస్థితి అయినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి ఎక్కడ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని, అందరూ జిల్లాలలోనే అందుబాటులో ఉండాలని సూచించారు. విపత్తు సహాయక బృందాలు అందుబాటులో ఉండి తక్షణమే స్పందించాలని ఆయన అన్నారు. ఇక సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు తమకు నివేదికలు అందించాలని ఉన్నతాధికారులు కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. %ూశ్రీంశీ =ముఃు% నాలుగురోజులు వర్షాలే... హెచ్చరిస్తున్న బంగాళాఖాతం.. ఐఎండీ అలెర్ట్! నేడు 13 జిల్లాలు, రేపు 12 జిల్లాలలో భారీ వర్షం ఇదిలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలతో పాటు హైదరాబాద్లోని అనేక ప్రాంతాలలో నిన్న భారీ వర్షం కురిసింది. ప్రస్తుతం కూడా రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని జిల్లాలలో భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ తెలిపింది. నేడు రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాలలో వర్షం కురుస్తుందని పేర్కొంది. రేపు 12 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్న క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి అని పేర్కొంది.

## విజయవాడలో దేశంలోనే అతిపెద్ద గ్రీన్ స్కిల్లింగ్ డ్రైవ్

**మొదటిపేజీ తరువాయి – వేలాది మంది యువతకు సోలార్, విండ్ ఎనర్జీ రంగాల్లో నైపుణ్య శిక్షణ**

పునరుత్పాదక ఇంధన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది యువతకు సోలార్, విండ్ ఎనర్జీ రంగాల్లో తయారీ నుంచి ఇన్‌స్టలేషన్, ఆపరేషన్స్, నిర్వహణ వరకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. ఇది కేవలం నైపుణ్య శిక్షణ కార్యక్రమం మాత్రమే మాత్రమే కాకుండా క్లీన్ ఎనర్జీ, వాతావరణ మార్పులకు తగ్గ నైపుణ్యాల అభివృద్ధికి, పరిశ్రమల వృద్ధికి దోహదపడే విధంగా రూపొందించారు. 2030 నాటికి 160 గిగావాట్ల సోలార్ మరియు విండ్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని కార్యాచరణ రూపొందించారు.ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిలో మాత్రమే కాకుండా గ్లోబల్ టాలెంట్ ఎగుమతిదారుగా కూడా నిలవనుంది. ఈ సమావేశంలో మూడు హై-ఇంపాక్ట్ ప్యానెల్ డిస్కషన్స్ నిర్వహించనున్నారు. సోలార్, విండ్ పరిశ్రమల దిగ్గజాలు... పాలసీ మేకర్లు, శిక్షణ సంస్థలతో కలిసి డిమాండ్ ఆధారిత, పరిశ్రమల అవసరాలకు తగ్గ వర్క్ ఫోర్స్ అభివృద్ధికి రోడ్‌మ్యాప్ రూపొందించనున్నారు. అదనంగా ప్రైవేట్ సెక్టార్ గ్రీన్ స్కిల్లింగ్ టాస్క్‌ఫోర్స్‌ను కూడా ప్రారంభించనున్నారు.

## జగన్ హయాంలోనే రెడ్ బుక్ రాజ్యాంగం నడిచింది

**మొదటిపేజీ తరువాయి –** వెలుగు చూసినా దినపత్రికలో ఎందుకు ప్రచురించలేదని రామానాయుడు ప్రశ్నించారు. తాను బాధ్యతతో పని చేస్తుంటే... సాక్షి దినపత్రికలో కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో వివిధ శాఖల నుంచి రూ. 430 కోట్ల పనులు తన నియోజవర్గంలో జరుగుతున్నాయని చెప్పారు.టిడ్కో గృహాల ప్రారంభోత్సవ సభలో స్టేజిపై నుంచి తమను గెంటివేసినప్పుడు సాక్షి పత్రిక ఏమైందని మండిపడ్డారు. తమపై దాడులు చేసి తమపైనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టిన చరిత్ర వైసీపీదని అన్నారు. తాము నిర్మించిన ఒక్కో టిడ్కో ఇంటిపై రూ. 3.65 లక్షల రుణం తీసుకుని గత జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు.

## కాటన్ మాదిరి కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారు



మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.బ్రిటీష్ పాలనా కాలంలో ధవళేశ్వరం బ్యారేజీని ఆర్థర్ కాటన్ నిర్మించారని... రైతులకు మేలు జరగాలనే ఆకాంక్షతో ఉభయ గోదావరి జిల్లాలనకు సాగునీరు అందించారని హరీశ్ కొనియాడారు. ఆ రోజుల్లోనే కాటన్ మీద బ్రిటీష్ ప్రభుత్వం హెమింగ్టన్ కమిషన్ వేసిందని... ఆ కమిషన్ కాటన్ ను 900 ప్రశ్నలు అడిగి ఎంతో కాలం వేధించిందని తెలిపారు. అయినా, చివరకు ఏం జరిగింది? ఇప్పటికీ గోదావరి జిల్లాల ప్రజల గుండెల్లో కాటన్ నిలిచిపోయారని అన్నారు. అదే విధంగా చరిత్ర పుటల్లో తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ నిలిచిపోతారని చెప్పారు.తెలంగాణకు కాళేశ్వరం గుండెకాయ వంటిదని హరీశ్ అన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ కు కూడా తెలుసని వ్యాఖ్యానించారు. మల్లన్నసాగర్ నుంచి మూసీలోకి నీళ్లు పోయడానికి రూ. 6 వేల కోట్లకు టెండర్లను ఫైనల్ చేశారని... మల్లన్నసాగర్ కాళేశ్వరంలో భాగమేనని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్ కోసం కాళేశ్వరం, మల్లన్నసాగర్ లాంటి ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారని చెప్పారు.

## ఆర్టికల్ 370 రద్దుకు ఆరేళ్లు

**మొదటిపేజీ తరువాయి –** పెంపొందించిందని, జాతీయ సమగ్రతను మరింత బలపరిచిందని పేర్కొన్నారు.ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో పాలన, మౌలిక సదుపాయాలు, సామాజిక అభివృద్ధి రంగాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయని ఆయన నొక్కి చెప్పారు. అధికారిక గణాంకాల ప్రకారం, 2019 నుంచి ఇప్పటివరకు ఆ ప్రాంతంలో సుమారు 5,600 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు వచ్చాయని, మరో 66,000 కోట్ల రూపాయల విలువైన ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. ఈ పరిణామాలు కశ్మీర్ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయని అన్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు రాజ్యసభలో 125–61, లోక్‌సభలో 370–70 ఓట్ల తేడాతో భారీ మెజారిటీతో ఆమోదం లభించింది. ఈ నిర్ణయం దేశ సమైక్యతను, రాజ్యాంగ సమగ్రతను కాపాడటానికి తీసుకున్న సాహసోపేతమైన చర్యగా పవన్ కల్యాణ్ వంటి నేతలు అభివర్ణిస్తున్నారు.

## రూ.17 వేల కోట్ల లోన్ ఫ్రాడ్ కేసు అనిల్ అంబానీపై ఈడీ ప్రశ్నల వర్షం



**మొదటిపేజీ తరువాయి –** ఉద్దేశపూర్వకంగా పక్కదారి పట్టించారనే ఆరోపణలపై ఈడీ దృష్టి సారించింది. ఈ కేసులో రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిలయన్స్ కమ్యూనికేషన్స్ వంటి పలు కంపెనీలు ఉన్నాయి. ముఖ్యంగా 2017 నుంచి 2019 మధ్య యెస్ బ్యాంక్ నుంచి తీసుకున్న సుమారు రూ. 3,000 కోట్ల రుణాల మళ్లింపు ఒక అంశం కాగా, రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు సంబంధించిన రూ. 14,000 కోట్లకు పైగా భారీ మోసం మరో కీలక అంశంగా ఉంది.ఈ కేసు దర్యాప్తులో భాగంగా గత వారం ఈడీ అధికారులు ముంబై, ఢిల్లీలోని అనిల్ అంబానీకి సంబంధించిన పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో పెద్ద ఎత్తున పత్రాలు, హార్డ్ డ్రైవ్‌లు, ఇతర డిజిటల్ రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. యెస్ బ్యాంక్ రుణ మోసం కేసులో మనీలాండరింగ్ కోణంలో మొదలైన ఈ దర్యాప్తు, ఇప్పుడు మరింత విస్తృతంగా మారింది.బ్యాంకు నిధులను డొల్ల కంపెనీల ద్వారా మళ్లించి, రిలయన్స్ గ్రూప్ సంస్థలు దుర్వినియోగం చేశాయా అనే దానిపై ఈడీ ప్రధానంగా దృష్టి సారించింది. ఇదే సమయంలో, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) కూడా అనిల్ అంబానీ గ్రూపులోని ఇతర కంపెనీలపై తనదైన శైలిలో విచారణ ప్రారంభించినట్లు తెలుస్తోంది. కాగా, అనిల్ అంబానీ విచారణను అధికారులు కెమెరాల్లో రికార్డ్ చేస్తున్నారని, విచారణ సమయంలో న్యాయవాదిని అనుమతించలేదని నివేదికలు చెబుతున్నాయి.

## ఉత్తర కాశీలో జలప్రళయం కొట్టుకుపోయిన గ్రామం



ధారాలీ ప్రాంతంలో ఆకస్మిక వరద పోటెత్తడంతో ఒక గ్రామం పూర్తిగా కొట్టుకుపోయినట్లు అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనలో పలువురు స్థానికులు గల్లంతైనట్లు సమాచారం అందడంతో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.ధారాలీ వద్ద ఉన్న ఖీర్ గఢ్ వాగులో నీటిమట్టం ఒక్కసారిగా ప్రమాదకర స్థాయిలో పెరగడంతో వరద నీరు సమీపంలోని మార్కెట్ ప్రాంతాన్ని ముంచెత్తింది. దీనివల్ల తీవ్ర ఆస్తి నష్టం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీస్, అగ్నిమాపక శాఖ, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్డీఆర్ఎఫ్), భారత సైన్యం రంగంలోకి దిగాయి. విపత్తు సహాయక బృందాలు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు ప్రారంభించాయి.ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ధారాలీ ప్రాంతంలో కుండపోత వర్షం వల్ల జరిగిన నష్టం గురించి తెలిసి చాలా బాధపడ్డాను. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, జిల్లా యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నాయి" అని ఆయన 'ఎక్స్' వేదికగా తెలిపారు. సీనియర్ అధికారులతో తాను నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నానని చెప్పారు. "అందరూ క్షేమంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.అధికారులు నదీ తీర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. నదులు, వాగుల వద్దకు వెళ్లవద్దని, పిల్లలు, పశువుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.కాగా, ఆగస్టు 4 నుంచి ఉత్తరకాశీ, పౌరీ గఢ్వాల్, టెహ్రీ, చమోలీ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఒకరోజు ముందే హెచ్చరికలు జారీ చేసింది. ఈ హెచ్చరికల నేపథ్యంలో డెహ్రాడూన్ జిల్లా యంత్రాంగం పాఠశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించింది. ముఖ్యమంత్రి ధామి కూడా అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ సమావేశం నిర్వహించి సంసిద్ధతను సమీక్షించారు. అయినప్పటికీ ఈ స్థాయిలో నష్టం జరగడం విచారకరం.

## బాలాజీ నగర్ రేణుక ఎల్లమ్మ గుడిలో గాజుల పూజ







**అక్షర విజేత జనగామ ప్రతినిధి :** శ్రావణమాసం పురస్కరించుకొని జనగామ పట్టణంలో మూడో వార్డు పరిధిలోని బాలాజీ నగర్ లో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి మహాలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారికి ప్రీతికరమైన మంగళవారం శ్రావణమాసం సర్వ శుభప్రదమని, లోక కళ్యాణార్థమై మహిళలు సౌభాగ్యాన్ని కాంక్షిస్తూ కుటుంబ సంక్షేమానికి ప్రతీకగా భావిస్తారు . ఈ పూజ వల్ల స్త్రీలు సుఖసంతోషాలతో ఉంటారని నమ్ముతారు. అనంతరం అమ్మవారిని గాజులతో అలంకరించి గాజుల పూజ,సహస్ర కుంకుమార్చనలు ఆలయ పూజారి మారుపాక శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం పోసి కట్న కానుకలు సమర్పించారు.భక్తి గీతాలతో సహస్ర పారాయణాలతో భజనలతో అలరించారు. ఈ పూజ వల్ల అమ్మవారి అనుగ్రహం లభిస్తుందని భక్తులు విశ్వాసిస్తారు. అమ్మవారికిష్టమైన నైవేద్యాలు సమర్పించారు. అనంతరం పసుపు, కుంకుమ, బొట్టు గాజులు పంపిణీ చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ పరిసర ప్రాంత భక్తులు విచ్చేసి తమ కోరికలు తీరాలని మొక్కుకొని ప్రసాదాలు స్వీకరించారు.

### పాపన్నపేట తహసీల్దార్ కార్యాలయాన్ని
## తనిఖీ చేసిన ఆర్డిఓ రమాదేవి

**భూభారతి అర్జీలను వెంటనే పరిష్కరించాలి**



**అక్షరవిజేత, పాపన్నపేట :** పాపన్నపేట మండల తహసిల్దార్ కార్యాలయాన్ని మెదక్ రెవిన్యూ డివిజనల్ అధికారి రమాదేవి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూభారతి సంబంధిత రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ఆర్జీలను తక్షణమే విచారించి పరిష్కరించే దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు శ్రీనివాస్ తదితర సిబ్బంది ఉన్నారు.

## ఎన్కతలలో ఘనంగా ముర్రుపాల వారోత్సవాలు

**పుట్టిన బిడ్డకు ముర్రుపాలు ఎంతో అవసరం**

**అంగన్వాడి టీచర్ ఎల్ ప్రమీల**





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** పుట్టిన బిడ్డకు ముర్రుపాలు ఎంతో అవసరమని అంగన్వాడి టీచర్ ఎల్ ప్రమీల అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో ఘనంగా ముర్రుపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ ఎల్ ప్రమీల మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు ఎంతో ఉపయోగపడతాయని, శిశువు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. పుట్టిన శిశువుకు ముర్రుపాలు అందిస్తే భవిష్యత్తులో రోగ నిరోధక శక్తిని కలిగి ఉంటారని అన్నారు. పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలెం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాలు ఎస్ పార్వతమ్మ, ఎం లక్ష్మి, ఆశాలు, గర్భిణి బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

### టీచర్ కూతురు జన్మదినం సందర్భంగా
## విద్యార్థులకు మూల్యాంకన పుస్తకాల పంపిణీ



**అక్షరవిజేత,పాపన్నపేట :** విద్యార్థులు మూల్యాంకన పుస్తకాలు సద్వినియోగం చేసుకోవాలని పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మహేశ్వర్ సూచించారు.పాపన్నపేట జెడ్పి ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు మంగ నర్సింలు తన కుమార్తె సహస్ర జన్మదినం పురస్కరించుకొని విద్యార్థులకు నిర్మాణాత్మక మూల్యాంకన పుస్తకాలను బహుకరించగా, వీటిని హెచ్ఎం చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సంధర్భంగా హెచ్ఎం మహేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ తప్పనిసరిగా వీటిని వినియోంచుకోవాలని అన్నారు. తెలుగు ఉపాధ్యాయులు నర్సింలు చేసిన ప్రయత్నాన్ని ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రగతి నిర్మాణ పనులను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్





**అక్షర విజేత కృష్ణ :** మక్తల్ నియోజకవర్గంలో కొనసాగుతున్న ప్రగతి నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పర్యవేక్షించారు. మక్తల్ సమీపంలో 916/2, 917/2 సర్వే నంబర్ లోని పదెకరాల ప్రభుత్వ స్థలంలో రూ. 34 కోట్ల వ్యయంతో చేపట్టిన 150 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. నిర్మాణ పనులు పిల్లర్ల దశలోనే ఉన్నాయని, పనుల్లో వేగం పెంచాలని ఆమె సూచించారు. మైల్డ్ స్టోన్ ప్రకారం నిర్మాణ పనులు త్వరగా జరగాలని ఆదేశించారు. ఆస్పత్రి భవన నిర్మాణ నమూనా ప్లాన్ ను ఆమె పరిశీలించారు. అనంతరం కృష్ణా మండల కేంద్రంలో రెండు ఎకరాల ప్రభుత్వ స్థలంలో రూ.156 లక్షల నిధులతో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను సైతం కలెక్టర్ పరిశీలించారు. ప్లాస్టరింగ్ దశలో ఉన్న పి హెచ్ సీ భవనం లోపల కొనసాగుతున్న మెడికల్ ఆఫీసర్ గది, స్టాఫ్ రూమ్, ఫార్మసీ, ఇమ్యూనైజేషన్ గదులను చూశారు. నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయని సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రశ్నించగా మరో మూడు నెలల్లో నిర్మాణ పనులు పూర్తవుతాయని వారు తెలిపారు. పిహెచ్ సీ చుట్టూ ప్రహరీ నిర్మాణం ప్రతిపాదనల్లో ఉందా లేదా? అడిగి తెలుసుకున్నారు. జింకల పార్కు ఏర్పాటు కోసం మూడ్ మల్ శివారులో ప్రభుత్వ స్థలాన్ని అటవీ శాఖ అధికారులకు అప్పగించారా ?లేదా ? అని రెవెన్యూ అధికారులను అడిగిన కలెక్టర్ వెంటనే అప్పగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, టీజీఎంఎస్ఐడీసీ ఈ ఈ వేణుగోపాల్, డీ.ఈ. కృష్ణ మూర్తి, ఏ.ఈ. సాయి మురారి, మక్తల్, కృష్ణా తహసిలార్లు సతీష్ కుమార్, శ్రీనివాస్, ఎంపీడీఓ రమేష్ కుమార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీక్షణ





**అక్షర విజేత, దుండిగల్ :-** నగరంలోని బిఆర్ఎస్ భవన్ వేదికగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా తెలంగాణ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేసేందుకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చేసిన కృషిని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలంగాణ ప్రజానీకానికి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు వివరించగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్ రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీధర్ హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పాలకుల హయాంలో అడుగడుగునా నిర్లక్ష్యానికి గురై పాలకుల అసమర్ధ పాలనతో, తెలంగాణపై ఉన్న వివక్షతతో ఎటువంటి అభివృద్ధికి నోచుకోక బీడుబారిన తెలంగాణ ప్రాంతాన్ని మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా సస్యశ్యామలం చేసిన అపర భగీరధుడు, తెలంగాణ దార్శనికులు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ దేనని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలో తన బృహత్తర ప్రణాళికలతో కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టుతో రైతన్న కళ్ళల్లో ఆనందం నింపి, నాడు దండగగా ఉన్న వ్యవసాయ రంగాన్ని పండుగగా మార్చిన గొప్ప నేత కెసిఆర్ కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టుతో తెలంగాణను సస్యశ్యామలం చేసి దేశంలోనే అత్యధిక దిగుబడి నిచ్చే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దిన కెసిఆర్ పై అవినీతి మరక అంటించేందుకు ఈ స్కాంగ్రెస్ ప్రభుత్వం కుటిలయత్నాలు చేస్తుందని, దీనిని ప్రజలంతా గమనిస్తున్నారని, అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర ప్రగతిని కుంటుపరచిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు నేడు పెద్దలు హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో నాడు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ఆవశ్యకత, ఇంత భారీ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగానికి కలిగిన లబ్ధిని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో చేస్తున్న అసంబద్ధ ఆరోపణలను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలకు వివరించాలన్నారుతెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీయే రక్ష అని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు, నాయకులు, అభిమానులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దిశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం

**అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దు**

**తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తుంచుకొని చదువుకోవాలి**

**మర్కూక్ ఎస్ఐ దామోదర్,**



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చేబర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి గుడ్ టచ్ బాడ్ టచ్ గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి మర్కూక్ ఎస్ఐ దామోదర్ గజ్వేల్ షీటీమ్ బృందం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మర్కూక్ ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా మంగళవారం రోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి మానవ అక్రమ రవాణా బాల్య వివాహాలు బాల కార్మికుల పనిచేసే చోట వేధింపులు గుడ్ టచ్ బాడ్ టచ్ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు సైబర్ నేరాలు సైబర్ బెదిరింపులు మైనర్ డ్రైవింగ్ అపరిచిత వ్యక్తుల పట్ల ఉండవలసిన జాగ్రత్త చర్యలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగిందిఅని అన్నారు. ఎవరన్నా అవహేళన చేసినట్లు మాట్లాడినా అసభ్యకరంగా మాట్లాడిన ఇలాంటి వేధింపులకు గురిచేసిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ శంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు,గజ్వేల్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి,మహిళా కానిస్టేబుల్ శ్యామల,కానిస్టేబుళ్లు మహేష్,రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి: రవి రాజ్ రాథోడ్



**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం నాకు కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని అవినీతి దోపిడీ కొనసాగుతున్న వేళ, అధికార పదవిని దుర్వినియోగం చేసుకునే అధికారులపై శాశ్వత చర్యలు తీసుకోవాలని ఎన్బిఎంఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ డిమాండ్ చేశారు. లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్గా పట్టుబడిన వారిని విధుల నుంచి సస్పెండ్ చేయడమే కాదు, వారి ఆస్తుల్ని కూడా ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.సెప్టెంబర్ 2025 వరకు గడిచిన ఏడాది కాలంలో ఏసీబీ సంచలన వేటు కొనసాగుతోంది. ఏకంగా 148 కేసులు నమోదు చేసి, 145 మంది అవినీతి అధికారులను అరెస్ట్ చేయడం గమనార్హం. జులై నెలలోనే 22 కేసులు నమోదయ్యాయి. వీటిలో 13 ట్రాప్ కేసులు, ఒక ఆదాయానికి మించిన ఆస్తుల కేసు, ఒక క్రిమినల్ మిస్కాండక్ట్, ఒక ఎంక్వైరీ, ఇంకా ఆరు ఆకస్మిక తనిఖీలకు సంబంధించిన కేసులు ఉన్నాయి.ఏసీబీ డీజీ విజయ్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం, ట్రాప్ కేసుల్లో రూ.5.75 లక్షల నగదు, ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో రూ.11.50 కోట్లు విలువైన స్థిరాస్తులు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. ఆర్టీఏ చెక్‌పోస్టులు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిర్వహించిన తనిఖీలలో రూ.1.49 లక్షల నగదు లెక్కల్లో చూపకుండా ఉన్నదిగా బయటపడింది.రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ, ఇదంతా చూస్తే అవినీతి స్థాయిలు భయంకరంగా ఉన్నాయన్న సంగతి అర్థమవుతుంది. ఇది కేవలం మొదటి దశ. ప్రభుత్వ ఉద్యోగి తన బాధ్యతను నిర్వర్తించకపోతే, ప్రజలే నష్టపోతారు. అలాంటి వారిపట్ల కఠినంగా వ్యవహరించాలి. శాశ్వత సస్పెన్షన్, ఆస్తుల జప్తు తప్పనిసరి" అని స్పష్టం చేశారు.అంతేకాదు, ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ముచ్చటగా మూడు నెలలకు ఒకసారి పారిశుద్ధ్యం ట్రాక్టర్

**వినాయకపురం పంచాయతీలో ఎక్కడ కనిపించని పారిశుధ్యం ట్రాక్టర్ చెత్తతో పేరుకుపోతున్న వీధులు**





**అక్షరవిజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం వినాయకపురం. గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యం ట్రాక్టర్ ఉన్న మూడు నెలలకు ఒకసారి తిప్పుతున్నారని. ఎక్కడచెత్త. అక్కడే పేరుకుపోయి.ఈగలు దోమలతో అల్లాడుతున్నామని. మరోవైపు పదుల సంఖ్యలో చికెన్ దుకాణాలు ఉండటం వలన ఈగలు విపరీతంగా ఉండీ ఇంట్లో కూర్చోడానికి కూడా ఇబ్బందికరంగా ఉందని డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం ఉన్నా కూడా వాటిని అధికారులు పట్టించు కోవడం లేదు అని. దోమలతో దుర్వాసనతో ఇబ్బందులకు గురి అవుతున్నామని. అసలే వర్షాకాలం దోమల కాటుకి. డెంగ్యూ మలేరియా వ్యాధులు ప్రబలి మరణించే అవకాశాలు ఉన్నాయని. మమ్మల్ని అనారోగ్యం పాలు కాకుండా చూడాలని.గుండెలు అరచేతిలో పెట్టుకుని భయంతో బతుకుతున్నామని. ప్రభుత్వాలు మారుతున్న మా బతుకులు మారడం లేదు అని చెత్త సేకరించడానికి ఉన్న ట్రాక్టర్లు చెత్తలోనే ఉంటున్నాయని. మూడు నెలలకు ఒకసారి తిప్పుతుంటారని. నెలకు ఒకసారి కూడా బ్లీచింగ్ చల్లడం లేదుఅని.ఇకనైనా పై అధికారులు. దృష్టి సారించి.మమ్మల్ని అనారోగ్యం పాలు కాకుండా చూడాలని. వినాయకపురం ప్రజలు కోరుచున్నారు. వినాయకపురంపంచాయతీ కార్యదర్శినిలిఅక్షర విజేత రిపోర్టర్.వివరణ అడుగుదామని శారవాణి ద్వారా ప్రయత్నించిన అందుబాటులో లేరు,

## భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి





**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**ఆర్డీఓలు, తహసీల్దార్లతో వీ.సీ ద్వారా సమీక్ష జరిపిన కలెక్టర్**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట ఆర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఆర్.ఐలు, సర్వేయర్లతో భూభారతిపై సమీక్ష నిర్వహించారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ డిచ్పల్లి నుండి వీ.సీలో పాల్గొన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో మండలం వారీగా తహసిల్దార్, ఇతర సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీఓలు ప్రతిరోజు ఒక మండలాన్ని తప్పనిసరిగా సందర్శిస్తూ, భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలన జరపాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం జరుగుతున్న మండలాల తహసీల్దార్లను, జాప్యానికి గల కారణాలు ఏమిటని ప్రశ్నించారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పదేపదే చెబుతున్నప్పటికీ, ఆర్జీల సత్వర పరిష్కారానికి ఎందుకు చొరవ చూపడం లేదని పలువురు తహశీల్దార్ల పని తీరుపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ఆమోదించిన దరఖాస్తులను 24 గంటల లోపు ఆర్డీఓల ఆమోదం కోసం పంపించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులతో పాటు మీ-సేవ కేంద్రాల ద్వారా ఆన్లైన్ లో వచ్చిన భూభారతి అర్జీలను కూడా వెంటదివెంట పరిష్కరించాలని అన్నారు. సాదా బైనామా కు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, ప్రభుత్వం నుండి మార్గదర్శకాలు అందిన వెంటనే క్షేత్రస్థాయి




పరిశీలన నిర్వహించేందుకు వీలుగా నోటీసులు రూపొందించుకుని అన్ని విధాలుగా సమాయత్తం అయి ఉండాలని కలెక్టర్ సూచించారు. స్పష్టమైన కార్యాచరణను రూపొందించుకుని భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు, అన్ని మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# కుర్నాపల్లిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు









### ఫాగింగ్ చేయించడంలో నిర్లక్ష్యం వహించిన కార్యదర్శిపై ఆగ్రహం

### ఫ్రై డే డ్రై డే పక్కాగా అమలు కావాలని ఆదేశం

**అక్షర విజేత,ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిపై ఆరా :** నిజామాబాద్ ప్రతినిధి :ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు జరిపారు. స్థానికంగా గల పల్లె దవాఖానాను, సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను సందర్శించారు. ముందుగా పల్లె దవాఖానాను కలెక్టర్ తనిఖీ చేసి, నిర్వహణ తీరును పరిశీలించారు. సిబ్బంది హాజరు, అవుట్ పేషంట్ల రిజిస్టర్లను తనిఖీ చేశారు. టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ అమలుతో పాటు సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపడుతున్న చర్యల గురించి ఆరా తీశారు. గ్రామంలో ఇతర ప్రాంతం నుండి వచ్చిన ఒకరికి డెంగ్యూ వచ్చిందని ఆరోగ్య కార్యకర్త శైలజ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో దోమల నియంత్రణ కోసం చేపడుతున్న చర్యల గురించి సమీక్షించిన సందర్భంగా, స్ప్రే, ఫాగింగ్ చేయించడం లేదని వెల్లడి కావడంతో గ్రామ కార్యదర్శి సురేష్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన నెలన్నర రోజుల నుండి పదేపదే చెబుతున్నప్పటికీ, ఇంతవరకు స్ప్రే ఎందుకు చేయించలేదని నిలదీశారు. అక్కడినుండే జిల్లా పంచాయతీ అధికారికి ఫోన్ చేసి, అన్ని జీ.పీలలో పక్కాగా ఫాగింగ్ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక్కో గ్రామం వారీగా పరిశీలన జరిపించి, నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రతి పక్షం రోజులకు ఒకసారి తప్పనిసరిగా అన్ని నివాస ప్రదేశాలలో ఫాగింగ్ చేయించాలని, ఫ్రైడే - డ్రైడే పక్కాగా అమలయ్యేలా చూడాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాల పరిరక్షణ విషయంలో అలసత్వానికి తావు లేకుండా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరీలు పొందిన లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని, రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో ఇందిరమ్మ లబ్దిదారులకు ఇప్పటికే రూ. 30 కోట్ల పైచిలుకు రుణ సదుపాయం అందించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఇంకనూ అవసరం అయిన వారికి రుణ వసతి సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం అందిస్తుండగా, ఉచిత ఇసుకను సమకూరుస్తున్నామని గుర్తు చేశారు. అయినప్పటికీ లబ్దిదారులు ఎవరైనా ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ముందుకు రాకపోతే, అలాంటి వారి నుండి రాతపూర్వకంగా లేఖలు తీసుకుని లబ్దిదారుల జాబితా నుండి పేర్లను తొలగించాలని, వారి స్థానంలో అర్హత కలిగిన ఇతరులకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నూటికి నూరు శాతం ఇందిరమ్మ ఇళ్ళ పనులు ప్రారంభం అయ్యేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుపుతూ, ఇంటి నిర్మాణం చేపట్టేలా లబ్దిదారులను ప్రోత్సహించాలని సూచించారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన రెండు పడక గదుల ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎంపీడీఓ ఆఫీసులో ప్రజాపాలన సేవా కేంద్రం కొనసాగుతున్న విషయం ప్రజలందరికి తెలిసేలా కార్యాలయం వద్ద ఫ్లెక్సిని ఏర్పాటు చేయించాలని సూచించారు. కాగా, ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, ఎరువుల నిల్వలను పరిశీలించారు. అక్కడికి వచ్చిన స్థానిక రైతులను పలుకరించి, ఎరువులు సరిపడా అందుతున్నాయా అని ఆరా తీశారు. ఎరువుల పంపిణీ సంతృప్తికరంగా ఉందని, తమ అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్నాయని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ, జిల్లాలో ఎప్పుడు కూడా 11 వేల మెట్రిక్ టన్నుల వరకు ఎరువుల నిల్వలు మిగిలి ఉండగానే, కొత్తగా ఎరువుల స్టాక్ తెప్పించుకోవడం జరుగుతోందని అన్నారు. అన్ని ప్రాంతాలలో ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాలికాబద్దంగా చర్యలు తీసుకున్న ఫలితంగా ఎక్కడ కూడా కొరత ఏర్పడలేదని, రైతులు కూడా ఒకేసారి కాకుండా తమ అవసరాలకు అనుగుణంగా ఎరువులను తీసుకువెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ వానాకాలం సీజన్ పంటకు సంబంధించి ఇప్పటికే రెండు దఫాలుగా ఎరువుల వాడకం పూర్తయ్యిందని, చివరిదైన మూడవ దఫా వినియోగం సజావుగా సాగుతోందని గుర్తు చేశారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# వర్షాలకు ఇల్లు కూలిన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాట సుధా శ్రీనివాస్ గౌడ్







**అక్షర విజేత పటాన్చెరు :** ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పటాన్‌చెరు నియోజకవర్గంలోని పాత రామచంద్రాపురం ప్రాంతానికి చెందిన సురేష్ గారు నివసిస్తున్న ఇల్లు పూర్తిగా కూలిపోయింది. ఈ దుర్ఘటనలో ఆయన తల్లి మరియు కూతురు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ బాధితుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ఇలాంటి కష్టకాలాల్లో బాధిత కుటుంబానికి అండగా ఉండడం మన బాధ్యత అన్నారు. అదేవిదంగా ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందేలా చూస్తామని, సంబంధిత అధికారులను కూడా అప్రమత్తం చేస్తామని కాట సుధా శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు.

# భవిత కేంద్రాన్ని ప్రారంభిన మండల విద్యాధికారి నిజాముద్దీన్



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముడుమాల యందు భవిత కేంద్రాన్ని మండల విద్యాధికారి నిజాముద్దీన్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాటలు రాని, చెవులు వినపడని,మానసికంగా వైకల్యం కలిగిన,చదువులో పూర్తిగా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా చొరవ తీసుకుని వారికి తర్ఫీదు ఇచ్చే కార్యక్రమమే భవిత కేంద్రం ఉద్దేశ్యం అని పేర్కొన్నారు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముడుమాలలో మొత్తం 281మంది విద్యార్థులకు గాను దాదాపు 18మంది విద్యార్థులను గుర్తించినట్లు తెలిపారు. వీరందరిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి అని సూచించారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ప్రత్యేక ఉపాధ్యాయురాలు జ్యోతి, సిఆర్పి అమీన్ రెడ్డి, ఉపాధ్యాయులు నరేష్, రవి,భారతి,రవికుమార్, ఆస్మా నిషాత్, పద్మావతమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

# గ్రామీణ వైద్యులపై ఐఎంసి డాక్టర్ల దాడులను ఆపాలి

### ఆర్ఎంపీలకు గుర్తింపునిచ్చేంత వరకు పోరాటమే

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి

### ఆర్ఎంపీలను నకిలీ వైద్యులు అనడం సరికాదు

### గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించాలిగ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు



**అక్షర విజేత కారేపల్లి :-** నిత్యం గ్రామాలలో ప్రజలతో మమేకమై జీవిస్తూ ప్రాథమిక వైద్యం చేసుకుని జీవించే గ్రామీణ వైద్యులపై ఐఎంసి,ఐ ఎం ఏ డాక్టర్ల దాడులను ఆపివేసి గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించి స్వేచ్ఛగా గ్రామాలలో వైద్యం చేసుకునే వెసులుబాటు కల్పించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కారేపల్లిలోని సీతారామ హొటల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆర్ఎంపి,పిఎంపీలకు ప్యారా మెడికల్ బోర్డు ద్వారా శిక్షణ ఇచ్చేందుకు నిధులు మంజూరు చేసిన శిక్షణ ఇచ్చిన విధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పారామెడికల్ బోర్డు కు సరిపడా నిధులు విడుదల చేసి ఆర్ఎంపీపీ ఎంపీలకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇవ్వాలనికోరారు.ఎలాంటి రహదారి సౌకర్యంలేని మారుమూల ప్రాంతాలలో సైతం రేయి అనక పగలనక పేద ప్రజలకు సేవా భావంతో అతి తక్కువ ధరకు మారుమూల పల్లె ప్రజలకు ప్రాథమిక వైద్యం అందిస్తున్న ఆర్.ఎం.పి,పి.ఎం.పిలపై కొంతమంది క్వాలిఫైడ్ డాక్టర్లు కక్ష పూరితంగా వ్యవహరిస్తూ ఎలాంటి వైద్య సేవలు అందించరాదని గ్రామ గ్రామం తిరుగుతూ ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను సీజ్ చేయటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఆర్ఎంపీలపై దాడులు చేసి క్లినిక్ లను సీజ్ చేస్తే ప్రజల తిరుగుబాటుకు గురికాక తప్పదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఆర్ఎంపీలను నకిలీ వైద్యులు అనడం సరికాదు గ్రామాలలో ప్రాథమిక వైద్యం చేసే ఆర్ఎంపీలను నకిలీ వైద్యులని ముద్ర వేయటం ఐ ఎం సి డాక్టర్లకు తగదని జిల్లా అధ్యక్షులు పిట్టల హితవు పలికారు.ప్రతి గ్రామీణ వైద్యుడు ఏదైనా క్వాలిఫై డాక్టర్ వద్ద ఐదు నుండి పది సంవత్సరాలు వైద్య సేవలను అందించి మాత్రమే ప్రాథమిక వైద్యం అందిస్తున్న విషయం మీకు తెలుసు కదా అన్నారు. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ వైద్యులకు గుర్తింపు నివ్వాలన్నారు. ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వ లక్ష్యం పూర్తి కావాలంటే గ్రామీణ వైద్యులను ప్రభుత్వపరంగా అందించే వైద్య సేవలలో భాగస్వాములను చేయాలని డిమాండ్ చేశారు. మంత్రులు ప్రజాప్రతినిధులు గ్రామీణ వైద్యుల గుర్తింపు కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి ప్రస్తుతం ప్రభుత్వంలో భాగస్వాములైన మంత్రులు,ప్రజా ప్రతినిధులు గ్రామీణ వైద్యులకు గుర్తింపు వచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని జిల్లా అధ్యక్షులు పిట్టల కోరారు. ఆర్ఎంపీలు కేవలం ప్రాథమిక వైద్యం మాత్రమే చేస్తున్నారని అలాంటి వారిని స్వేచ్ఛగా గ్రామాలలో వైద్యం చేయించుకోనివ్వాలని ప్రభుత్వ వైద్యాధికారులు క్వాలిఫైడ్ డాక్టర్లకు ఆయన సూచించారు.ఆర్ఎంపీలకు గుర్తింపు ఇవ్వనిచో తెలంగాణ రాష్ట్రంలోని అన్నీ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం చేసి పోరాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు గరిడేపల్లి వెంకటరామయ్య,ఆకారపు రఘు, సింగరేణి మండల అధ్యక్షులు మండేపూడి వీరయ్య చౌదరి,బండి వెంకటేశ్వర్లు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 924 జీవోను రద్దు చేసి ఉద్యోగ భద్రత కలిగించాలి

### ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు 26000 ఇవ్వాలి



**అక్షర విజేత గరిడేపల్లి :** మంగళవారం గరిడేపల్లి పట్టణ కేంద్రంలో ఆశా వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ ఉమా అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్కే యాకుబ్ మాట్లాడుతూ 924 జీవోని రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని యాకూబ్ డిమాండ్ చేశారు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు దాటిన కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం కన్ఫ్యూజన్లో ఉందని యాకూబ్ అన్నారు వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు ఇచ్చి కార్మికులకి అవసరం వచ్చిన సందర్భం బట్టి సెలవులు ఇవ్వాలని నెలకు 5 రోజులైనా సెలవు ఉన్నట్లయితే కార్మికులు ఫ్రీగా డ్యూటీ చేయడానికి వెసులుబాటు కలుగుతుందని అన్నారు కార్మికులకి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు అర్హులైన వారిని నియమించాలని అన్నారు ఈ కార్యక్రమంలో అరుణ భవాని నాగమణి నిర్మల సుహాసిని సైదమ్మ వీరమ్మ జానమ్మ హేమలత సుధా ఉమా మల్లేశ్వరి రాములమ్మ తదితరులు పాల్గొన్నారు

# దొరికిన సొమ్మును దాతృత్వంతో అప్పగించిన.. దారెల్లి



**అక్షర విజేత ఎర్రుపాలెం :** పైసా దొరికితే పక్కవాడు చూస్తాడేమో అని చిట్టుకున్న జేబులేసుకునే నేటి రోజుల్లో వందలు కాదు, వేలు కాదు, సుమారు ఆరు లక్షల నగదు బంగారంతో కూడిన బ్యాగు దొరకగా పోలీస్ స్టేషన్లో అప్పగించి మానవత్వం చాటుకున్న మదిరకు చెందిన మానవతావాది దారెల్లి బాబురావును పలువురు అభినందించారు. వివరాల్లోకెళ్తే ఖమ్మం జిల్లా మధిర పట్నానికి చెందిన దారెల్లి బాబురావు వృత్తి రీత్యా విద్యుత్తు లైన్మెన్, గత రెండు రోజుల క్రితం తాను విధులు నిర్వహిస్తున్న సమీపంలో ఒక బ్యాగు కనిపించగా అనుమానంతో దాన్ని పరిశీలించి చూడగా బంగారం నగదు ఉన్నట్లు గ్రహించి కష్టపడని సొమ్ము కాసైన నాకొద్దనుకొని దొరికిన బ్యాగును పోలీస్ స్టేషన్లో అప్పజెప్పి పోగొట్టుకున్న వారికి అందజేసి మానవత్వం చాటుకున్న గొప్ప మనసున్న మహారాజు అని చాటి చెప్పారు. ఇంకా ఈ రోజుల్లో ఇలాంటి వారు ఉన్నారా అని ముక్కున వేసుకొని ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.మాయమైపోతున్నాడమ్మా ,మనిషన్నవాడు మానవత్వం లేదు చూడు మచ్చుకైన అని ఓ కవి రాయగా ఉన్నాడు ఉన్నాడు మదిర్లో ఉన్నాడు మన దారిల్లి దాతృత్వ హృదయం కలిగిన దారిల్లి దానిని నిజం చేసి చూపించాడు చూడు.ఇంతటి దయార్థ హృదయం కలిగిన మహోన్నతమైన మనసున్న మానవతా వాదిని ఎర్రుపాలెం మండలానికి చెందిన నవతరం గ్రూపు సభ్యుల ఆధ్వర్యంలో ఆహ్వానించి స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో మంగళవారం ఘనంగా శాలువతో సత్కరించారు. అనంతరం నవతరం గ్రూప్ అధ్యక్షులు కోటా లోకేష్ మాట్లాడుతూ నీతి నిజాయితీతో దొరికిన సొమ్మును అప్పజెప్పటం చాలా అభినందనీయమని కొనియాడారు.మధిర పట్టణానికి చెందిన దారెల్లి బాబురావు వృత్తిరీత్యా విద్యుత్తు లైన్మెన్ గా విధులు నిర్వహిస్తుండగా విధి నిర్వహణలో భాగంగా తన కళ్ళ ముందు కనపడ్డ ధనం తో కూడిన బ్యాగును గుట్టు చప్పుడు కాకుండా దాచుకోవచ్చు కానీ పరుల సొమ్ము పాపం వంటిదనే సత్యాన్ని గ్రహించి పోలీసులకు అప్పజెప్పటంలో నిజాయితీని చాటుకున్నారని దానికి మా నవతరం గ్రూప్ సభ్యుల తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. తెలుపుకుంటున్నామన్నారు కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు,కార్యదర్శి సగ్గుర్తి ముత్యాలరావు,గౌరవ సభ్యులు దేవరకొండ కోటేశ్వరావు,కిషోర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగం పై అవగాహన



**అక్షర విజేత, ఏర్గట్ల :** మండలంలోని గుమ్మిర్యాల గ్రామంలో ఏర్గట్ల పోలీసువారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలు గంజాయి వంటి మత్తు పదార్థాలను వాడటం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రజలు మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని, సైబర్ నేరగాళ్ల మోసాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. ఇందులో భాగంగా ఏర్గట్ల ఎస్.ఐ పడాల రాజేశ్వర్ కార్యక్రమంలో పాల్గొని గ్రామస్తులను సైబర్ నేరాలపై గంజాయి వినియోగం దానివల్ల జరిగే అనర్థాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# పాలస్తీనా సంఘీభావ సదస్సు, ర్యాలీ జయప్రదం చేయండి

### ఎస్ జి పి ఏ టి వినతి



**అక్షర విజేత ఖమ్మం :-** ఈనెల 7 న పాలస్తీనాకు సంఘీభావం గా భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే సదస్సు,పెవిలియన్ గ్రౌండ్స్ నుండి జరిగే ర్యాలీలో పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలనిఎస్జీపిఏటి విజ్ఞప్తి చేసింది. మంగళవారం నాడు కృషిభవన్ లో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి)ముఖ్యకార్యకర్తల సమావేశంపాలస్తీనా సంఘీభావ బ్యానర్,కరపత్రాలు ప్రదర్శించారు. పాలస్తీనా పౌరసమాజం పై, ముఖ్యం గా చిన్నారులపై ఇజ్రాయెల్ సాగిస్తున్న పాశవిక మారణకాండను సకల మానవాళి గర్హించాలని ఎస్జిపిఏటి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్ కోరారు. కార్యక్రమంలో సీనియర్ పెన్షనర్లు దుగ్గినేని శ్రీనివాసరావు, పి. కోటేశ్వరరావు, తాతారాఘవయ్య, సంఘ బాధ్యులు భాస్కరాచారి, ఎదమళ్ళ సత్యనారాయణ, వీరభద్రరావు, ప్రసాదరావు, బెల్లంరాధాకృష్ణ, రామనర్సయ్య, హమీద్, హుస్సేన్, ఎల్విరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ద

# బీసీ రిజర్వేషన్ పట్ల కేంద్రం చిత్తశుద్ధితో ప్రవర్తించాలి

### బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల పరిధిలోని గానుగొండ గ్రామంలో బీసీ హక్కుల సాధన సమితి ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కులగణ ను చేపట్టి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి అట్టి బిల్లును శాసనసభలో ఆమోదింపజేసి కేంద్రానికి పంపితే గత నాలుగు నెలల కాలంగా ఆ బిల్లును కేంద్ర ప్రభుత్వం పెండింగ్ లో పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా బీసీలు ఉద్యమిస్తుంటే ఉద్యమాన్ని తప్పు దోవ పట్టించేందుకు ఒకపక్క బిజెపి ధర్నాలు చేయడం మరో పక్క బిఆర్ఎస్ అనుబంధ సంఘం తెలంగాణ జాగృతి వారు నిరాహార దీక్ష చేయడం చూస్తుంటే సురభి నాటకాలు గుర్తుకొస్తున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. జనాభా దాబాషా ప్రకారం ఏ కులం జనాభా ఎంత ఉంటే శాస్త్రీయంగా ఆయా కులాలకు అదే దామాషా పద్ధతిలో విద్య ఉద్యోగం ఉపాధి రంగాల్లోనూ మరియు రాజకీయ రంగాలలో రిజర్వేషన్ కల్పిస్తే అందరికీ స్వాతంత్ర ఫలాలు అందుతాయని అందరూ ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం ఉంటుందని తద్వారా దేశం పురోగతి సాధిస్తుందని ఆయన అన్నారు జనాభాలో 50% పైగా ఉన్న బీసీలు అభివృద్ధి చెందకపోతే దేశం ఎలా అభివృద్ధి చెందుతుందని, స్వాతంత్ర వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్న నేటికీ బీసీలు ఓట్లు వేసే యంత్రాలు గానే ఉన్నారని ఇకనైనా ఇప్పుడైనా బీసీలు కళ్ళు తెరిచి తమ న్యాయమైన హక్కులకై ఉద్యమించాలని, దేశవ్యాప్తంగా కులగణన జరిపి, చట్టసభల్లో అనగా పార్లమెంటు మరియు అసెంబ్లీలో 50% సీట్లు బీసీలకు రిజర్వ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ల జానయ్య సిపిఐ జిల్లా సభ్య సభ్యులు యల్లావుల రమేష్ మెండే లింగరాజు జక్కుల రమణ పాల్గొన్నారు

### మర్కూక్ మండల కేంద్రంలో

# ఉచిత మెగా వైద్య శిబిరం

### మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్



**అక్షర విజేత గజ్వేల్ :** ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ అన్నారు.సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో గ్రామ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ ఆధ్వర్యంలో మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం మంగళవారం రోజు నిర్వహించడం జరిగినది.ఈ వైద్య శిబిరంలో బీపీ షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు చెవి,ముక్కు,గొంతు,వరిబీజము,బీజకుట్టు గడ్డలు,కనతులు,థైరాయిడ్ గడ్డలు,గర్భ సంచికి సంబంధించిన సమస్యలు,కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు,చర్మ సమస్యలు,మోకాళ్ళ నొప్పుల, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో 110మందికి షుగర్ బీపీ టెస్టులు చేయడం జరిగిందని,ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 30మందిని రిఫర్ రాయడం జరిగిందని,వారిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుంది అని.డాక్టర్లు అభిజ్ఞ,శ్రేయస్,వర్షిత,దీప్తి,లక్ష్మి ప్రసన్న అన్నారు.ఈ వైద్య శిభిర కార్యక్రమంలో కార్యదర్శి శాంతి,కారోబార్ అరుణ,మార్కెటింగ్ ఇంచార్జి కుమార స్వామి, నవీన్, సునీల్ త్రివేణి, దీక్ష, రజినీకాంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సహాయకుడి మృతికి సాయం



**అక్షర విజేత ,మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలోని పేదింటి వ్యక్తి అయినా రాజనాల స్వామి ఇటీవలే అనారోగ్యంతో మరణించడం జరిగింది. అతడి పేరు గ్రామంలో ప్రతి ఒక్కరి నోట సుపరిచితం. అంత గొప్ప పనితనంతో తనను తాను మెప్పించుకుని గ్రామంలోని కూలి పనులు చేసుకుని జీవనానికి సాగిస్తూ తన కుటుంబాన్ని పోషించుకునేవాడు. అంతేకాకుండా గ్రామపంచాయతీ పరిధిలో గల అనేక పనులను నల్లాల పైపుల రిపేరు వంటి పనులను చేసేవాడు కొన్ని నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మరణించడం జరిగింది. వారి కుటుంబానికి అంబటిపల్లి గ్రామపంచాయతీ నుండి కొంత సహాయంగా వారి కుటుంబానికి పంచాయతీ కార్యదర్శి రమేష్ కారోబార్ సతీష్ ఆర్థిక సాయం అందిస్తూ అతని యొక్క మరణ ధ్రువీకరణ పత్రాన్ని వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ కారోబార్ సతీష్ ఫీల్డ్ అసిస్టెంట్ రాజబాబు. మరియు గట్టయ్య లక్ష్మయ్య పాల్గొన్నారు.

## మండలంలో కొనసాగుతున్న పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా కార్యక్రమం



అక్షర విజేత మల్యాల కొండగట్టు : మల్యాల మండలం రాజారం గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. స్థానిక సంస్థల ఎలక్షన్లలో పార్టీ బలోపేతం కొరకై ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాలతో పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా కార్యక్రమం చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు దొంగ నంద రెడ్డి,బతిని శ్రీనివాస్ గౌడ్,వెలుమ లక్ష్మారెడ్డి,దార ఆదిరెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శనిగారపు తిరుపతి, ఎడిపల్లి రాజీరెడ్డి,బక్క శెట్టి శ్రీనివాస్,శ్రీకాంత్, నరసింహారెడ్డి,చంద్రశేఖర్,మేక లక్ష్మణ్,సతీష్ రెడ్డి, దిండు ప్రవీణ్,మిట్రీ శ్రీనివాస్,కటకం వినయ్,కోరేపూ వెంకటేష్,చిరుత మారుతి,శరత్,నులుగొండా సురేష్ ,మొనుగురి ప్రదీప్,కోరే రెడ్డి,రాజేశం,బండి రవి, కిషన్ రెడ్డి,ఎండి రఫీక్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## డబ్బా పాలు వద్దు- తల్లిపాలే ముద్దు

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

ఐసిడిఎస్ సూపర్ వైజర్ ప్రేమ జ్యోతి.



అక్షర విజేత,కేసముద్రం : మండలంలోనిక్యాంపు తండా గ్రామపంచాయతీ పరిధి మాత్య తండా అంగన్వాడి కేంద్రంలో మంగళవారం అంగన్వాడీ టీచర్ తిరునగరి వాణి ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ ప్రేమ జ్యోతి పాల్గొని మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు ముర్రుపాలే సంపూర్ణ పోషకాలని ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటి నుండి వారం రోజులపాటు అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తల్లి బిడ్డకు ముర్రు పాలు పట్టించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరిగి శిశువుకు రోగాలు దరిచేరవని సరైన అవగాహన లేని కారణంగా ముర్రు పాలు బిడ్డకు తాపించకపోవడంతో త్వరగా వ్యాధి బారిన పడే ప్రమాదం ఉంటుందని బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ రాదన్నారు. తల్లిపాలలో ఖనిజాలు, మాంసకృతులు, విటమిన్- ఏ సమృద్ధిగా ఉంటాయని పిల్లలకు అస్తమా మలబద్ధకం రాకుండా ఉంటాయని వివరించారు. ఇప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టించాలని డబ్బా పాలు వద్దు తల్లిపాలే ముద్దు అని తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లికి మానసిక ఒత్తిడి రక్తస్రావం తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ తిరునగరి వాణి, పాఠశాల ఉపాధ్యాయులు ఉపేందర్ బాలింతలు, అంగన్వాడి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంట సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు..



అక్షరవిజేత,కేసముద్రం : మున్సిపాలిటీ కేంద్రంలో ప్రియతమ నాయకులు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ ఆయుబ్ ఖాన్,ధన్నసరి మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న ముఖ్యఅతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న,గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండా సురేష్,తరాల సుధాకర్,బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి మహమ్మద్ తాజొద్దీన్, ఎండీ నవాజ్ అహ్మద్,కమల్,మాజీ ఉప సర్పంచ్ రఫీ,మాజీ వార్డు మెంబర్ బాలు, ఎండీ, ఎలేందర్,రాజేష్,పిల్లి రమేష్, బోడా విక్కి, శ్రీనివాస్,జల్లంపల్లి శ్రీనివాస్, ఎండీ అలీమ్, సేవల్, భదవత్ శంకర్, ఆంగోత్ బాల, బాధ్య నాయక్, ఉప్పునూతల శ్రీను,కోదండ పాణి, కళాధర్,ఎండీ సమీర్, కాట్రేవుల హరికృష్ణ, రాకేష్, అఖిల్, సంతోష్, సేవల్, చందు, చంటి, తదితరులు పాల్గొన్నారు

## ఆపదలో అండగా శివారెడ్డి



అక్షర విజేత గజ్వేల్ : ఆపదలో అండగా నిలిచి గొప్ప మనసు చాటుకున్న గార్లపాటి శివారెడ్డి మంగళవారం జగదేవపూర్ మండలంలోని తిగుల్ గ్రామానికి చెందిన రైతు బునారి నరేందర్ వారం రోజుల క్రితం ఉరి వేసుకుని హాత్మహత్య చేసుకున్నాడు. అతనికి ఒక్క పాప ఇద్దరు కుమారులు ఉన్నారు.వారి కుటుంబం ఆర్థిక పరిస్థితుల్లో ఉంది అని విషయం తెలుసుకున్న సూర్యాపేట జిల్లా పెన్ ఫహాడ్ మండలంలోని లింగాల గ్రామానికి చెందిన గార్లపాటి శివారెడ్డి తిగుల్ గ్రామానికి వచ్చి స్థానిక పిఏసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య తో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం వారి కుటుంబం లో ఉన్న ఆడబిడ్డ పేరున రూ .20000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గార్లపాటి శివారెడ్డి మాట్లాడుతూ మండలంలో ఎవరు ఆపదలో ఉన్న వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని పేర్కొన్నారు. నేను సంపాదించిన దాంట్లో లేని తృప్తి ఇలాంటి సేవ చేయడంలోనే సంతృప్తి ఆనందం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఐలయ్య,యూత్ నాయకులు మహేందర్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి ,మనోజ్, నిఖిల్ రెడ్డి, లోకేష్ ,పలువురు పాల్గొన్నారు.

## మండలంలో ఇంటింటికి ఘర్ ఘర్ బిజెపి







అక్షర విజేత మల్యాల కొండగట్టు : మల్యాల,ముత్యంపేట,గొల్లపల్లి,బల్వంతపూర్ మానాల గ్రామలలో మంగళవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఇంటింటికి ఘర్ ఘర్ బిజెపి (బిజెపి ప్రతి ఇంటికి) కార్యక్రమాన్ని నిర్వహించారు. నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని,చేపట్టిన అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఘర్ ఘర్ బిజెపి ముఖ్య ఉద్దేశమని మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం తెలిపారు. బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ముత్యంపేట గ్రామ ఇంచార్జి అవుదుర్తి రమ ఆధ్వర్యంలో గడప గడపకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యారెంటీల మోసాన్ని,బిఆర్ఎస్ అరాచక పాలన గురించి వివరిస్తూ బిజెపి తెలంగాణ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుందని,స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా బీజేపీ బలపర్చిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కెల్లేటి రమేష్,చిన్న మల్లేశం,నడిపి మల్లేశం,నాగరాజ్, గంగయ్య,పిల్లి రాజశేఖర్,బొబ్బిలి వెంకటస్వామి యాదవ్,బోట్ల ప్రసాద్,గంగారం,సంఘ శంకర్,బైరి బీరయ్య,పొనుగంటి గౌతం,కటకం లత,కొడిదల రాజయ్య,నక్క ఆనందం,మామిడి నాగరాజ్,గంగ మల్లు వెంకట్,బూత్ ఏజెంట్ పొనగంటి గౌతమ్,సంత శ్రీకాంత్,సామ మహిపాల్,పొనగంటి రమేష్,గుర్రం శ్రీధర్,రాఘవేంద్ర, మల్లేశం,చిరంజీవి,వామన్,కటకం లత కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ఎవరి బిక్ష కాదు.అవి రాజ్యాంగపు హక్కు

అర్హులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

ధర్మ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తాళ నరేష్



అక్షర విజేత: చిగురుమామిడి : ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందడం ప్రతి పౌరుడు రాజ్యాంగపు హక్కు అని, అవి ఎవరి భిక్ష కాదు అని ధర్మ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేష్ తెలిపారు. బుధవారం చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన దళిత కుటుంబం శ్రీనివాస్ - సృజన దంపతులు ఇందిరమ్మ అర్హుల జాబితాలో తమకు చోటు కల్పించలేదని మనస్థాపంచెంది పెట్రోల్ తాగి ఆత్మహత్యాయత్నం చేసి, రోడ్డుపై ధర్నా చేసిన విషయం మీద చిగురుమామిడి మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను పేదవాళ్లలో అత్యంత పేదవాళ్లకు అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ తీర్మానాన్ని సుందరగిరి ఇందిరమ్మ గ్రామ కమిటీ,గ్రామ కార్యదర్శి, మండల అధికార యంత్రం పూర్తిగా ధిక్కరించి అనర్హులకు చోటు కల్పించాలని విమర్శించారు.పేదవాడికి సంక్షేమ పథకాలను పొందే హక్కు ఉండగా,ఇందిరమ్మ కమిటీ ఎక్కడదని ప్రశ్నించారు.అర్హులను గుర్తించాల్సిన కార్యదర్శి ఒక దళిత కుటుంబం అర్హత కలిగి ఉన్న వారిని ఎందుకు జాబితాలో చేర్చలేదని ప్రశ్నించారు. ఒకవేళ అతని ప్రాణానికి ఏదైనా హాని జరిగి ఉంటే ఎవరు బాధ్యత వహించే వారిని ప్రశ్నించారు. ఆత్మహత్యాయత్నం చేసుకునేలాగా మానసికంగా ఇబ్బందులకు చేసిన గ్రామ కార్యదర్శి, ఇందిరమ్మ గ్రామ కమిటీలు, మండల అధికార యంత్రంగా మీద ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిగురుమామిడి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రతి ఇంటికి 10,000 నుండి 50,000 వేల రూపాయలు వరకు లంచాలు వసూలు చేస్తున్నారని,ఇందులో కార్యదర్శులు,మండల అధికార యంత్రాంగం వాటా ఉందని అన్నారు. మండలానికి మంజూరైన 305 ఇందిరమ్మ ఇళ్లలో నిజమైన అర్హులకు కేటాయించకుండా మోసం చేస్తున్న క్షేత్రస్థాయి పరిస్థితి హుస్నాబాద్ ఎమ్మెల్యే శాసనసభ్యులు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఉన్న ప్రభాకర్ కి కనిపించడం లేదా అని ప్రశ్నించారు.ప్రజాపాలన అంటే ఇదేనా?ఇందిరమ్మ గ్రామ కమిటీలు అధికారుల మితిమీరిన జోక్యం, అహంకారపూరితమైన ప్రభావంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయనీ, బాధితులకు ఏలాంటి ప్రాణహాని జరిగిన బాధ్యత గ్రామ కార్యదర్శి, ఇందిరమ్మ గ్రామ కమిటీ, మండల అధికార యంత్రంగం, ప్రభుత్వమే బాధ్యత వహించాల్సింది ఉంటుందని హెచ్చరించారు.ఇప్పటికైనా శ్రీనివాస్ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సుందరగిరి గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గాజుల రవి, నాయకులు అనిల్ కుమార్, భూపతి, రమేష్, శ్యామ్ మధు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా పాలరం బండి ఊరేగింపు





అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- ఇబ్రహీంపట్నం మండల తూలేకలన్ గ్రామంలో ఫ్రైడ్స్ యూత్ ఆధ్వర్యంలో పాలరం బండి ఊరేగింపు ఘనంగా నిర్వహించరు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలన్ గ్రామంలో ఫ్రైడ్స్ యూత్ ఆధ్వర్యంలో పాలరం బండి ఊరేగింపు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోదూరి రమేష్ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మహంకాళి, పోచమ్మ తల్లుల ఆశీర్వాదంతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో సంతోషంగా ఉండాలి అని వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలి అని యువత కూ ఉద్యోగ అవకాశాలు రావాలి అని గ్రామంలో ప్రజల కష్ట సుకలలో ఫ్రైడ్స్ యూత్ సభ్యులు గ్రామంలో ముందు వరుసలో వుంటారు. అని ఫ్రైడ్స్ యూత్ సభ్యులు గ్రామంలో ఫ్రైడ్స్ యూత్ మంచి పనులు చేస్తూ గ్రామ యువతకు ఆదర్శంగా ఉండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తు శేషంక్ రెడ్డి, కలకొండ కృష్ణ, బండ శ్రీశైలం, బన్నీ వెంకటేష్, కోదూరి పండు, సత్తు శ్రవణ్ రెడ్డి, దాచాపెల్లి సాయి, సిమ్మద్రి రెడ్డి, కోదూరి శ్రీశైలం, పోశెట్టి శివ, గుజ్జ సురేష్, కోదూరి శివ, శంకర వర ప్రసాద్, జక్కుల భాను, కాలకొండ శివ, బండ కిరణ్, సామ రాహుల్ రెడ్డి, బండ శ్రీకాంత్, సామ మహేందర్ రెడ్డి, బండ వంశీ, కోదూరి శివ, దొడ్డి మహేందర్, బన్నీ మహేష్, అచ్చన సుధీర్, ఆరుట్ల శివ, యర్నాగి సాయి, బన్నీ సిద్ధు, బండ దిలీప్, కోదూరి మల్లికార్జున, అచ్చన శివ, అచ్చన బన్నీ, కోదూరి మణిదీపక్, కాలకొండ నిఖిల్, అచ్చన భాను, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా బోడెపుడి 26 వర్ధంతి వేడుకలు



అక్షర విజేత ఎర్రుపాలెం: అమరజీవి బోడేపూడి వెంకటేశ్వరరావు 26వ వర్ధంతి వేడుకలను స్థానిక ఎర్రుపాలెం మండల కేంద్రంలోని మంగళవారం రామిశెట్టి పుల్లయ్య భవనం నందు సగ్గుర్తి సంజీవరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.తొలుత అమరజీవి బోడిపూడి వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు సందేశమిస్తూ వీర తెలంగాణ సాయుధ పోరాటంలో భాగంగా ఆంధ్ర మహాసభ పిలుపు మేరకు జీతగాళ్ళ సంఘం ఆర్గనైజర్ గా ప్రారంభమైన ఉద్యమ జీవితం ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)శాసనసభ పక్ష నాయకునిగా, పార్టీ సెక్రటేరియట్ సభ్యులుగా పలు బాధ్యతలు చేపట్టారు.మధిర నియోజకవర్గం నుండి తిరుగులేని ప్రజాధరణ కలిగిన నాయకుడుగా ప్రజా ప్రతినిధిగా అనేకసార్లు విజయం సాధించారు. ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అనేక సందర్భాల్లో ప్రత్యేకంగా పిలిపించుకొని రైతాంగ సమస్యలపై పలుమార్లు చర్చించుకున్నారు. వైరా చెరువు నీళ్లను చివరి ఆయకట్టు వరకు రైతన్నకు అందించడానికి నిరంతరం ప్రేమించారు. పంటలు ఎండిపోతున్న తరుణంలో రాత్రిపూట కాలువ గట్ల మీద జాగారం చేసి స్వయంగా పంటపొలాలకు నీరు అందించారు. వైరా పట్నంలో వీధి వ్యాపారస్తులనుతొలగించాలని పలుమార్లు తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తే వాటిని అడ్డుకొని వారికి అండగా నిలబడ్డారు.ఆయన ఉన్నంతకాలం వారి జోలికి పాలకులు వెళ్ళలేదు. మధిర నియోజకవర్గంలోని ఫ్లోరైడ్ సమస్యను పారదవలటానికి బోడేపూడి సుజల స్రవంతి రక్షక త్రాగునీరు ప్రాజెక్టులను వైరా చెరువుకు అనుసంధానం చేశారు. వందలాది గ్రామాలకు పైప్ లైన్ వేసి త్రాగునీటి సౌకర్యం కల్పించారు.దీని నమూనానే తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ రూపకల్పన చేసి మిషన్ భగీరథ పథకం డిజైన్ చేశారన్నారు .ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దూదిగం బసవయ్య, వెంకటరామయ్య,కూడెల్లి నాగేశ్వరావు, గౌరరాజు రాములు, పుల్లారావు, సుబ్బారెడ్డి, అమరయ్య తదితరులు పాల్గొన్నారు

## డ్రైనేజ్ సమస్యతో ప్రజల ప్రాణాలకు ముప్పు



డ్రైనేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలి

బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సీతారాం ధూళిపాళ



అక్షర విజేత రాజేంద్రనగర్ : డ్రైనేజ్ సమస్యతో ప్రజల ప్రాణాలకు ముప్పు కలుగుతుందని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సీతారాం ధూళిపాళ అన్నారు.భారత రాష్ట్ర సమితి మణికొండ క్రిస్టియన్ మైనారిటీ విభాగపు ఉపాధ్యక్షుడు బెన్నీ స్థానిక నాయకుడు సుదీప్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా మణికొండ మున్సిపాలిటీ పరిధిలోనీ వై.ఎస్.ఆర్ చర్చికి రావడం జరిగింది.ఈ సందర్భంగా హుడా కాలనీ తానీషా నగర్ లో కట్టిన అంబియన్స్ కోర్టు అపార్ట్మెంట్ వెనుక ప్రక్కన, భాగ్యలక్ష్మి కాలనీ చివరలో ఉన్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఓయూ కాలనీ పరిధిలోని అపార్ట్మెంట్ కు సంబంధించిన డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేనందువలన డ్రైనేజ్ నుండి విడుదలైన కలుషితమైన అశుద్ధ జలాలతో పొంగి పొర్లుతు మణికొండ మున్సిపాలిటీ పరిధిలోనీ వై.ఎస్.ఆర్ చర్చి లోకి రావడం మూలాన చర్చికి వచ్చిన ప్రజానీకం స్థానిక నివాస ప్రజానీకంతో అట్టి వాసనను భరించలేక పోతున్నారని పిల్లలు వయోజనులు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని తీవ్ర ఆందోళన్న చెందుతున్నారు. ఈ విషయమై సంబంధిత జిహెచ్ఎంసీ, మణికొండ మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి ప్రజల మేలుకోరి తగిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నామని సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, రూప రెడ్డి, మాల్యాద్రి నాయుడు, యాలాల కిరణ్, మహమ్మద్ ఆరిఫ్, బానుచందర్, సుమనళిని, బాబు రావు, కందాడ ప్రవీణ్ కుమార్, చెరుకూరి బాలాజీ తది తరులు హెచ్చరిక జారీ చేయడం జరిగింది.లో గడప గడపకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యారెంటీల మోసాన్ని,బిఆర్ఎస్ అరాచక పాలన గురించి వివరిస్తూ బిజెపి తెలంగాణ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుందని,స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా బీజేపీ బలపర్చిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కెల్లేటి రమేష్,చిన్న మల్లేశం,నడిపి మల్లేశం,నాగరాజ్, గంగయ్య,పిల్లి రాజశేఖర్,బొబ్బిలి వెంకటస్వామి యాదవ్,బోట్ల ప్రసాద్,గంగారం,సంఘ శంకర్,బైరి బీరయ్య,పొనుగంటి గౌతం,కటకం లత,కొడిదల రాజయ్య,నక్క ఆనందం,మామిడి నాగరాజ్,గంగ మల్లు వెంకట్,బూత్ ఏజెంట్ పొనగంటి గౌతమ్,సంత శ్రీకాంత్,సామ మహిపాల్,పొనగంటి రమేష్,గుర్రం శ్రీధర్,రాఘవేంద్ర, మల్లేశం,చిరంజీవి,వామన్,కటకం లత కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పురస్కారం అందుకున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే ను సన్మానించిన ఆత్రం సుగుణక్క





అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- ఆసిఫాబాద్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్పుంపూర్ణతా అభియాన్ సమ్మాన్ సమరోహ్ పేరిట రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్న కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ను కలెక్టరేట్ కార్యాలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు హైదరాబాద్లోని రాజభవన్ దర్బార్ హాల్లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ పురస్కారం అందుకోవటం అభినందనీయమని జిల్లా ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలుపుతున్నట్టు సుగుణక్క పేర్కొన్నారు ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు మసాదే చరణ్ కోవ ఇందిర బాయి విజయ సిడం తిరుపతి సుజాయిత్ ఖాన్ తేకం గంగారాం ఎన్.ఎస్.యు.ఐ ప్రెసిడెంట్ జమీర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారుం

## చిగురుమామిడిలో మోడీ కానుక సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంఈఓ పావని

ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,

బిజేవైఎం జిల్లా అధ్యక్షులు దుర్శెట్టి సంపత్



అక్షర విజేత:చిగురుమామిడి : కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని నరేంద్ర మోడీ కానుక పేరుతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిల్ ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంగళవారం చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థిని - విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు. చదువుకు పేదరికం అడ్డు రావద్దని ఒక్క సదుద్దేశంతో ప్రభుత్వ పాఠశాల చదువుతున్న విద్యార్థులు, కార్పొరేట్ స్కూల్లో చదువుతున్న పిల్లలతోని పోటీ పడడానికి, వారిలో నూతన ఉత్తేజాన్ని అందించాలని ఇలాంటి బృహత్కరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినటువంటి బండి సంజయ్ కుమార్ కి చిగురుమామిడి మండల ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్,జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్,పీచుపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ బుదర్తి మహేందర్,స్కూల్ హెడ్మాస్టర్ రాబీయ బసిరి, విశ్వకర్మ సెల్ మండల కన్వీనర్ గొల్లపల్లి సదాచారి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు గొల్లపల్లి అరుణ,గ్రామ బూత్ అధ్యక్షులు దొంత కర్ణాకర్, బండారుపల్లి రాయమల్లు,బోల్లి సాయికుమార్,ముదిగిరి రాజు, మల్లం సతీష్, బిజెపి సీనియర్ నాయకులు వంగమల్లయ్య కాశవేనీ ఓదెలు,విద్యార్థిని - విద్యార్థుల తల్లిదండ్రులు చిగురుమామిడి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వక్ఫ్ భూములను పరిరక్షించాలి

### ఖమ్మం జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ కొరకు ముస్లిం మహిళల

### అడహక్ కమిటీ కార్యదర్శి నజ్నీన్, కోశాధికారి నస్రీన్




**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మంలోని వెలుగుమట్ల శివారు గొల్లగూడెం గ్రామ పరిధిలో ఈద్గా, ఖబరస్తాన్‌తో పాటు వీటిపక్కనున్న సర్వే నెంబర్ 431, 432, 425 సర్వే నెంబర్లలోని సుమారు 350 కోట్ల విలువ చేసే వక్ఫ్ భూమిని కొంతమంది ప్రయివేట్ భూమిగా చూపిస్తూ జిల్లా అధికారుల అండతో కాజేస్తున్నారని ఖమ్మం జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ కొరకు ముస్లిం మహిళల అడహక్ కమిటీ కార్యదర్శి నజ్నీన్, కోశాధికారి నస్రీన్ ఆరోపించారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ముస్తాఫానగర్‌లో సర్వే నెంబర్ 481, 482, 483, 484, 485లలో సుమారు 15 ఎకరాల 24 కుంటల భూమి ఉందని, వీటికి సంబంధించిన ముతవల్లీలు, వారి వంశీకులు కలిసి అక్రమంగా అమ్ముకున్నారని తెలిపారు. అలాగే వెలుగుమట్ల రెవెన్యూ గొల్లగూడెం పరిధిలో మొత్తం 72.29 కుంటల భూమి ఉందని తెలిపారు. ఈ భూములలో ముస్లింల ప్రార్థనా స్థలం, ఖబరస్తాన్ ఉఆన్నయని, వీటికి ఎలాంటి నష్టం జరిగినా ముస్లింల మనోభావాలు దెబ్బతింటాయని తెలిపారు. వెలుగుమట్ల రెవెన్యూలోని 431 సర్వే నెంబర్ సుమారు 12 ఎకరాల 34 కుంటల భూమి ఉందని, దీనిలో 4 ఎకరాల 11కుంటల భూమిని వక్ఫ్ భూమి కాదని వక్ఫ్ ఇన్స్‌పెక్టర్ ఆడిటర్ ఎన్ఓసి ఆర్డర్ రాసి ఇచ్చారని చెప్పి అమ్మేందుకు ఓ వ్యక్తి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ ఇన్స్‌పెక్టర్ కన్నుసైగలతో సర్వే నెంబర్ 425లో ఓ బిల్డర్ భవనాన్ని నిర్మించారని తెలిపారు. ఈ విషయమై కలెక్టర్‌కు, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్‌కు ఆధారాలు సమర్పించామని తెలిపారు. వెంటనే ఈ భూమిని ఆక్రమణ దారుల నుండి కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో నసీమా ఆర్సి, తరుణం ఫాతిమా, రఫియా, జరీనా, అనీఫా, ఆఫ్రిన్, మెహ్రాజ్, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి బోడేపూడి స్ఫూర్తితో రైతాంగ ఉద్యమం నిర్మాణం

### గోదావరి జలాలు తరలింపు కోసం సీతారామ ప్రాజెక్ట్ సత్వరమే పూర్తి చేయాలి

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు

**అక్షర విజేత ఖమ్మం:-** మధిర మాజీ శాసనసభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు, సిపిఎం శాసనసభాపక్ష నేత అమరజీవి బోడేపూడి వెంకటేశ్వరరావు స్ఫూర్తితో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం రైతు ఉద్యమాన్ని నిర్మించాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు , రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం వైరా మండలం గోలెన్ పాడ్ గ్రామం లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బోడేపూడి వెంకటేశ్వరరావు 28 వర్ధంతి ఘనంగా నిర్వహించారు. రైతు సంఘం మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో రాంబాబు, శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో కోరియర్ గా బాధ్యతలు నిర్వహించారు అని, వైరా ప్రాంతంలో విద్యా వ్యాప్తికి కృషి చేశారు, ప్రజలకు వస్తున్న అనేక జబ్బులు అనారోగ్యాలకు కారణం సరైన మంచినీటి సౌకర్యం లేకపోవడమే నేను గమనించి 1995 96 సంవత్సరాలలో వాటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే మొట్టమొదటి సృజల స్రవంతి పథకాన్ని వైరా రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేయించి మధిర నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు శుద్ధి చేసిన మంచినీరు అందించిన ఘనత బోడేపూడి ది అన్నారు, ఖమ్మం జిల్లా లో సాగు నీటి ప్రాజెక్టు లదరో నిర్మాణం కోసం సాగు నీరు చివరి భూములకు అందించే విధంగా, గిట్టుబాటు ధరలు, బ్యాంకు రుణాలు సహకార సంస్థలు బలోపేతానికి కృషి చేసిన త్యాగజీవి అని అన్నారు, శ్రామిక వర్గాల తోపాటు మధ్యతరగతి ప్రజలు ఉద్యోగ వర్గాల ఆదరాభిమానాలు చూరగొన్న ప్రజాప్రతినిధి బోడేపూడి అని అన్నారు. ముందుగా బోడేపూడి చిత్రపటానికి అమరనేని అప్పారావు, కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ చిత్రపటానికి నల్లమోతు



వెంకటనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు వెంపటి రాజా, ఆళ్ళ శ్రీనివాస్, చంద్ర ప్రసాద్,నల్లమోతు రాజా బాబు,కంచర్ల శ్రీనివాసరావు , పద్మా, రేణుక, చంద్ర రాము, వడ్లమూడి మధు ,వెంపటి సత్యం, నల్లమోతు లక్ష్మి నారాయణ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆలీ సాగర్ గుత్ప ఎత్తిపోతల ద్వారా నీళ్లు విడుదల చేయాలి

### జిల్లా కలెక్టర్ కి అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో వినతి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వర్షాకాలంలో జిల్లా వ్యాప్తంగా రైతులందరూ వరి నాట్లు వేసారని, కానీ వర్షాలు సకాలంలో లేనందున వేసిన వరి నాట్లు ఎండిపోతున్నా యని జిల్లా అధికారులు ఆలీ సాగర్ , గుత్ప ఎత్తిపోతల ద్వారా నీటిని విడుదల చేసి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య జిల్లా కలెక్టర్ ను కోరారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ ఈ ఆయకట్టు క్రింద ప్రతిసారి వేసుకున్నట్లే ఈ ఖరీఫ్ సీజన్లో కూడా రైతులు వరి నాట్లు వేసుకున్నా రైతులు వేసుకున్న పొలాలకు తగినంత వర్షాలు కురువక వాతావరణంలో వేడిగాలులు ఎండలతో పొలాలు ఎండిపోతున్నాయ న్నారు. కొన్నిచోట్ల నీళ్లు లేక ఎండు ముఖం పట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయని, ఇప్పటివరకు ప్రభుత్వం



ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఈ లిఫ్టుల ద్వారా కిందికి ఒక్క నీరు చుక్క కూడా ఇవ్వలేదన్నారు. పైనుంచి గోదావరికి వరదలు వస్తున్నాయని, కానీ అధికార యంత్రాంగం ఏమాత్రం ఈ లిఫ్టులకు నీళ్లు ఇవ్వకపోవడం లో అంతర్యమేమిటో అర్థం కావడం లేదన్నారు. ప్రతి సంవత్సరం జూన్ చివరిలోగా గాని జూలైలో మొదటి వారంలో గాని నీరు కిందికి విడుదల చేసి నారుమళ్ళకు నాటు వేసుకోవడానికి అవకాశం కల్పించే అధికారులు ఆగస్టు మొదటి వారం వరకు వచ్చిన నీళ్లు వదిలే విషయంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని అన్నారు. దీనివల్ల లక్షల రూపాయలు అప్పులు చేసి రైతులు వేసుకున్న పంట పొలాలు తమ కళ్ళముందే ఎండిపోతా యేమోనని రైతులు ఆందోళన చెందుతున్నార న్నారు. కాబట్టి ఇప్పటికైనా రైతులు వేసుకున్న పంటలు బ్రతకాలంటే ప్రభుత్వం వెంటనే అలీ సాగర్, గుత్ప ఎత్తిపోతల పథకాల ద్వారా నీళ్లు విడుదల చేసి ఈ ఆయకట్టు రైతుల పొలాలను కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేస్తుంది అని అన్నారు. కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు హగ్గు ఎర్రన్న,బోరిగాం సాయిలు, జిల్లా నాయకులు రాపాని గంగాధర్, సాయి ,తదితరులు పాల్గొన్నారు.ం

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో బహుళ జాతి

# కంపెనీలు దేశాన్ని విడిచి వెళ్లేంతవరకు పోరాడుదాం




వి.కోటేశ్వరరావు ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** విదేశీ బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఇండియాను వదిలి వెళ్లాలని "డూ ఆర్ డై" నినాదంతో క్విట్ ఇండియా ఉద్యమాన్ని బొంబాయిలో గాంధీ 1942 ఆగస్టు 9 న ప్రారంభించారని, కులాలు మతాలకు అతీతంగా ప్రజలు ఏకమయ్యారు. దీనితో బ్రిటిష్ వాడు ప్రత్యక్షంగా ఈ దేశాన్ని విడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు అన్నారు. ఏఐకేఎంఎస్, ఐఎఫ్ టి యు, పి.డి.ఎస్.యు,పివైఎల్, పిఓడబ్ల్యు, అరుణోదయ ప్రజాసంఘాల సమావేశం ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా వి. కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వాళ్లు 200 సంవత్సరాలు దేశాన్ని పరిపాలించి ఈ దేశ సంపదను, వనరులను దోచుకెళ్ళి ఈ దేశ ప్రజలను అన్ని రకాలుగా పీడించి, దోపిడీ చేశారని దీనితో ప్రజలు విసికిపోయి ఈ దేశాన్ని బ్రిటిష్ వాళ్ళ ప్రత్యక్షంగా వదిలి వెళ్లాలని క్విట్ ఇండియా ఉద్యమం కొనసాగిందని ఆ పోరాట స్ఫూర్తితో నేడు విదేశీ బహుళ జాతి కంపెనీలు ఈ దేశ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్న నేపథ్యంలో బహుళ జాతి కంపెనీలు భారత్ నుండి వైదొలగాలనే డిమాండ్ తో బలమైన పోరాటాలు నిర్వహించాలని అన్నారు. భారతదేశంలో విదేశీ బహుళ జాతి కంపెనీలైనా అమెజాన్, వాల్ మార్ట్, ఓలా, ఉబర్, సింగ్వి , మోనో లాంటి సంస్థలు ఆహారం నుండి అన్ని రకాల వస్తువుల వరకు విక్రయిస్తూ దోపిడీ చేస్తున్నాయని దీనికి ఈ దేశ కార్పొరేట్ సంస్థలు దళారీలుగా వ్యవహరిస్తూ న్నారని అన్నారు. వ్యవసాయ రంగంపై పట్టు సాధించడానికి ఆ కంపెనీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని దీనికి మోడీ తొత్తుగా వ్యవహరిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నాడని విమర్శించారు. భారతదేశ ఎగుమతి వస్తువులపై 25% సుంకం విధిస్తూ ట్రంప్ నిర్ణయించడం మనదేశ పరస్పర వాణిజ్య ఒప్పందాలను తిరస్కరించడమేనని, ప్రతీకార స్వేచ్ఛ వాణిజ్యాన్ని కొనసాగించడం సరికాదు అన్నారు. అధిక సుంకాలు విధించడంతో దేశ ఎగుమతులు తగ్గిపోయి, ఉత్పత్తులు తగ్గిపోయి, ఈ దేశంలో పరిస్థితులు దిగజారి, నిరుద్యోగం పెరిగిపోతుందని అన్నారు.మై ఫ్రెండ్ డోనాల్డ్ ట్రంప్ అని గంభీరంగా మోడీ చెప్పుకుంటుంటే మరోపక్క ట్రంపు భారత్ పై దురహంకార విధానాలను కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ సుంకాల పెంపుదలతో భారత్ రెండు లక్షల 50 వేల కోట్ల రూపాయల విలువల కలిగిన ఎగుమతి ఆగిపోతుందని తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే బహుళ జాతి కంపెనీలు భారత్ నుండి వైదొలగాలనే డిమాండ్ తో ఈనెల 13 వరకు గ్రామ గ్రామ,గ్రామాన నిరసన కార్యక్రమాలు, సభలు, సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్లగొండ నాగయ్య, ప్రధాన కార్యదర్శి డి.రవి, పిడిఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నరసమ్మ, అరుణోదయ ఉపాధ్యక్షులు బొల్లి వెంకన్న, సహాయ కార్యదర్శి ఎర్ర ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ వారి ఉచిత పశు వైద్య శిబిరం



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పెన్ పహాడ్ మండల పరిధిలో ధూపహాడ్ గ్రామంలో శ్రీ సత్య సాయి బాబా వారి శతవర్ష జన్మదిన వేడుకలలో భాగంగా ఉచిత పశు వైద్య శిబిరాలు జిల్లాలో వివిధ మండలాలలో తో పాటు వివిధ గ్రామాలలో ఏర్పాటు చేయడం జరుగుతుంది , మంగళవారం శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ వారి సహకారంతో పశు సంవర్ధక శాఖ సూర్యాపేట వారు దూపహాడ్ గ్రామంలో మెగా పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఇట్టి శిబిరం ను సూర్యాపేట జిల్లా పశు వైద్య అధికారి, పశుసంవర్ధక శాఖ అధికారి డా. డి శ్రీనివాసరావు శంకర్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యాధికారి డి శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీ సాయి బాబా ట్రస్ట్ వారు ప్రజలకు సేవాభావము తో ప్రతి గ్రామములో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయకమని ఇట్టి అవకాశాన్ని పశువులు కలిగిన రైతు సోదరులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో సత్యసాయి సేవ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు వంకాయలపాటి సుబ్బారావు, లక్ష్మారెడ్డి, రాజేష్, మరియు ఆ సంస్థ సభ్యులు , పెన్పహాడ్ మండల పశు వైద్యధికారి డా. అనంతుల వెంకన్న, అనంతారం పశు వైద్యధికారి డా.ఎర్రంశెట్టి కిరణ్ కుమార్, గడ్డిపల్లి, పొనుగోడు పశు వైద్యాధికారులు డా. జయసుధ, డా. శ్రీకాంత్ మరియు సిబ్బంది గోపాల మిత్రలు సైదులు, అలీ, నగేష్, వెంకన్న పాల్గొన్నారు, దుపహాడ్ గ్రామంలో మంగళవారం రోజున ఉచిత పశు వైద్య శిబిరంలో 55 గేదలకు, 10 పశువులను వైద్య పరీక్షలు చేయడం జరిగిందన్నారు, 20కేజీల ఖనిజా లవణం, 20లీటర్లు కాల్షియమ్ ను పాడి రైతులకు పంపిణి చేయటం జరిగిందని తెలిపినారు

# పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలి.... కమిషనర్ హన్మంతరెడ్డి,



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** అమృత మిత్ర ఉమెన్ ఫర్ ట్రీస్" ఆధ్వర్యంలో వనమహోత్సవం పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాల్సిన అవసరం ఉందని మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి అన్నారు. అమృత మిత్ర ఉమెన్ ఫర్ ట్రీస్ ఆధ్వర్యంలో వంద రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక పుల్లారెడ్డి చెరువు వద్ద నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ హన్మంతరెడ్డి మాట్లాడుతూ "పట్టణాల్లో పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం అన్నారు. మొక్కలు మన భవిష్యత్ పుత్రలకు ఆస్తి అని చెప్పారు. ప్రతి ఇంటి ఎదుటనో, ప్రతి విభాగంలోనో కనీసం ఒక్క మొక్కను నాటి సంరక్షించాలన్నారు. అదేవిధంగా ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.పర్యావరణాన్ని రక్షించడం మన బాధ్యత అన్నారు. వర్షాభావం, పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు చెట్ల కొరత ప్రధాన కారణం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క చెట్టైనా నాటి, దానిని పెంచే బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మొక్కలు నాటితే భవిష్యత్తు ప్రాణవాయువుతో నిండి ఉంటుందనే సందేశంతో కార్యక్రమం సాగింది.అనంతరం ఆయన మహిళలతో కలిసి మొక్కలు నాటారు.మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణకు ప్రత్యేక పథకాలను అమలు చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,టీఎంసీ శ్వేత ,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ ,వసుంధర ,వసీమ్ ,గోనె విజయ అమృత మిత్ర ఉమెన్ ఫర్ ట్రీస్ సభ్యులతో పాటు, మహిళా సంఘాలు, విద్యార్థినులు, పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అమ్మాయిలు అన్ని రంగాలలో రాణించాలి

### ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలను సందర్శించిన కొడకండ్ల విద్యార్థినులు

### కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం






**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలను జడ్.పి.హెచ్.ఎస్ కొడకండ్ల విద్యార్థినులు మంగళవారం రోజు సందర్శించారు.ఎంపవర్మెంట్ ఆఫ్ గర్ల్స్ స్టూడెంట్స్ త్రూ క్వాలిటీ ఎడ్యుకేషన్ లో భాగంగా ఉమెన్ ఎంపవర్మెంట్,జెండర్ ఈక్వాలిటీ తదితర అంశాలపై ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గజ్వేల్ అధ్యాపకులు విద్యార్థినులతో ఇంటరాక్షన్ జరిపారు.అనంతరం కళాశాలలోని లైబ్రరీని,సైన్స్ ల్యాబ్లను,టెర్ర వర్డ్ డే లోని కొన్ని అరుదైన మొక్కలను,వాటర్ ప్లాంట్లను,వివిధ శాఖల ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకున్నారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం మాట్లాడుతూ అమ్మాయిలు అన్ని రంగాలలో రాణించాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కమలా క్రిస్టియాన,ఐ.క్యూ.ఏ.సీ.కో-ఆర్డినేటర్ ఎం.ఎం లక్ష్మి,అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్.పి.జయరాజు,బాలచంద్రం,మురళి సార్,ఆర్.సునీత, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఈ వర్షాకాలంలో ప్రతి ఒక్కరు ఆరోగ్య జాగ్రత్తలు పాటించి ఆరోగ్యంగా ఉండటానికి ప్రయత్నించాలని వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ సూపర్ వైజర్ శాంతకుమారి తెలిపారు. నగరంలోని కోటగల్లి జిపిఎస్ కోటగల్లి శంకర్ భవన్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మధ్యాహ్నం విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. డెంగీ దోమల నుండి అప్రమత్తంగా ఉండాలని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి చుట్టూ మురికినీరు నిలువ ఉండకుండా జాగ్రత్త పడాలని సూచించారు. జ్వర పీడితులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి సందర్శించి, డాక్టర్ల వద్ద పరీక్షించుకోవాలని చెప్పారు. ఆరోగ్యం విషయంలో ముందు జాగ్రత్తలు తీసుకుంటే అనారోగ్యం గురికామని, అందుకోసం దోమల నుండి జాగ్రత్త ఉండాలన్నారు. భోజనం చేసే ముందు విద్యార్థులు చేతుల్ని శుభ్రంగా కడుక్కొని భోజనం చేయాలని, ప్రతిరోజు పండ్లు తోముకుని స్నానం చేసి ఉతికిన బట్టలు వేసుకోవాలని సూచించారు. పాఠశాలకు చెందిన వంటగదిని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్, ఉపాధ్యాయులు దయానంద్, ప్రసన్నలక్ష్మి, సవిత ,మమత, నందిని, సౌందర్య, ముకుంద్, సంతోష్, డైట్ శిక్షణార్థులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఎంఎల్ఏపై చర్యలు తీసుకోవాలి

### సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడాన్ని ఖండిస్తున్నాం

### గిరిజన తెగల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టొద్దు

### బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్

**అక్షర విజేత ఖమ్మం:-** ఎస్టి జాబితా నుండి లంబాడీలను తొలగించాలని భద్రాచలం ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావ్, ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపురావుతో పాటు మరికొంతమంది కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాన్ని ఖండిస్తున్నామని బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్




పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మరోసారి గిరిజన తెగల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి వైరాన్ని పెంచే విధంగా పాలకులు చేస్తున్నారని విమర్శించారు. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన భద్రాచలం ఎంఎల్ఏపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని మంత్రులకు, ముఖ్యమంత్రికి, రాజకీయ గురువు అయిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తెలియకుండా తెల్లం వెంకట్రావ్ పిటిషన్ వేయగలడా అని ప్రశ్నించారు. దీనిపై ప్రభుత్వం స్పందించి వెంకట్రావ్ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రావడానికి బంజారాల మద్దతు తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత వారిని విస్మరిస్తోందన్నారు. బంజారాలకు మంత్రి పదవి ఇవ్వకుండా నామమాత్రపు పదవులిచ్చి అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. లగచర్ల ఘటనను మనసులో పెట్టుకుని రేవంత్‌రెడ్డి కావాలనే లంబాడీలపై వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. వెంటనే తెల్లం వెంకట్రావ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బంజారా సీనియర్ నాయకులు బాణోత్ కిషన్ నాయక్, అడ్వకేట్ జెఏసి నాయకులు ధరావత్ వీరన్న నాయక్, ధరావత్ ప్రసాద్ నాయక్, జర్పుల బాలకృష్ణ నాయక్, బాణోత్ శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ట్రాన్స్ కో టిజి డిస్కం అంతర్ జిల్లాల హాకీ టోర్ని విజేత వరంగల్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ ట్రాన్స్ కో,డిస్కమ్స్ ఇంటర్ సర్కిల్ హాకీ టోర్నమెంట్ (బ్రిడ్జి ఛాంపియన్ షిప్) విజేతగా వరంగల్ జట్టు గెలపోందింది. గత రెండు రోజులుగా జరిగిన తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ కో డిస్కం అంతర్ జిల్లాల హాకీ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ మంగళవారం జరిగింది. ఈ మ్యాచ్ లో వరంగల్ జట్టు విజేతగా నిలిచింది. నిజామాబాద్ జట్టు రన్నరప్ గా నిలిచింది. ఈ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఓఎంసీ ఎస్ ఇ పివి రావు ముఖ్య అతిథిగా ఎస్ ఈ ఆపరేషన్ నిజామాబాద్ రాపేల్లి రవింధర్ సభాధ్యక్షులుగా విచ్చేసి బహుమతి ప్రధానోత్సవం చేశారు. వరంగల్ సర్కిల్ కు ప్రథమ స్థానంలో ట్రోఫీతో పాటు నగదు బహుమతి అందజేశారు. నిజామాబాద్ జట్టుకు రెండో స్థానం ట్రోఫీతో పాటు నగదు బహుమతి అందజేశారు. తృతీయ స్థానంలో కరీంనగర్ జిల్లాకు తో పాటు నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. ఓటమి గెలుపునకు పునాది గెలిచిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో డిఇ లు ఏ రమేష్,ఎం శ్రీనివాస్,వెంకట్ రమణ,విక్రమ్,ఎస్ ఏ ఓ శ్రీనివాస్,టోర్నమెంట్ ఆర్గనైజర్స్ ఎడి ఈ తోట రాజశేఖర్,ఏవో గంగారం,సురేష్ కుమార్,శంకర్ నాయక్ స్పోర్ట్స్ సెక్రటరీ ఏ గోపి,ఉత్తమ్,దినేష్ ,కె ఎస్ ఆర్ మూర్తి,సీనయ్య,సతీష్ ,సుభాన్, పఠాన్,సత్యనారాయణ, హాకీ టోర్నమెంట్ కు ఎంపైర్స్ గా స్వామి, శ్రీకాంత్, ఎన్ శ్రీకాంత్, హరీష్, గంగాధర్లు వ్యవహరించారు.

# జాతీయస్థాయి శిక్షణకు ఎన్నికైన దామరకుంట ఉపాధ్యాయులు వై.చిన్న బ్రహ్మయ్య

### అభినందనలు తెలిపిన మండల విద్యాధికారి ఏ.వెంకట రాములు



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం దామరకుంట ఉన్నత పాఠశాలకు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు వై చిన్న బ్రహ్మయ్య జాతీయస్థాయి వర్క్ షాప్ మరియు శిక్షణకు ఎన్నిక కావడం జరిగింది.వారు గత మే మాసంలో మర్రి చెన్నారెడ్డి మానవ హక్కుల భవనం యందు ప్రదర్శించిన ఉత్తమమైన బోధనా పద్ధతుల నుండి వారితో పాటు మరో ముగ్గురిని ఢిల్లీ లో నిర్వహించబడబోయే జాతీయస్థాయి నూతన విద్యా విధానముపై వర్క్ షాప్ మరియు శిక్షణ కార్యక్రమంకు ఎన్నిక చేయడం జరిగింది.వారు ఆగస్టు 12 నుండి సెప్టెంబర్ 2 వరకు 21 రోజులపాటు ఢిల్లీ సిసిఆర్టి భవన్ యందు ఈ శిక్షణకు హాజరు కావలసినదిగా రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ సెక్రటరీ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.జాతీయస్థాయి వర్క్ షాప్ కు ఎన్నికైన దామరకుంట పాఠశాల ఉపాధ్యాయుడు వై.చిన్న బ్రహ్మయ్యను,స్థానిక మండల విద్యాధికారి ఏ.వెంకట రాములు మరియు పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ కమిటీ మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.ం

# ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవు..

ట్రాఫిక్ చిక్కులు లేకుండా వ్యాపారాలు చేసుకోవాలి..

సూర్యాపేట పట్టణ సీఐ వెంకటయ్య..



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** చిరు వ్యాపారులు రోడ్లను ఆక్రమించి ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించవద్దని పట్టణ సీఐ వెంకటయ్య సూచించారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణ సీఐ వెంకటయ్య ఆధ్వర్యంలో పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం కుడ కుడ రోడ్డులో పర్యటించి దుకాణదారులు బోర్డులు ఇతర సామాగ్రి ఏర్పాటు చేయగా వాటిని తొలగించి మరోసారి పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా వ్యాపారాలు చేసుకుంటే మంచిదని తెలిపారు. పట్టణ ప్రజలు ఎదురుకుంటున్న ట్రాఫిక్ ఇబ్బందులను ప్రజల సహకారంతో రోడ్డులపై ఉన్న ఆక్రమణలను తొలిగించి పాదచారాలుకు, వాహనదారులకు ఎదురు అవుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించారు. పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించి ఆక్రమణలను తొలిగించి ట్రాఫిక్ ఇబ్బందులను దూరం చేసిన పోలీస్, మున్సిపల్ సిబ్బందికి వాహనదారులు, ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# కామాంధుడు లెక్చరర్ గణేష్ ని వెంటనే రిమాండ్ చేయాలి

ఎస్ఆర్ కళాశాల ఎదుట కామంధుడు గణేష్ దిష్టిబొమ్మ దగ్ధం






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మైనర్ బాలికను శారీరకంగా వేధించిన లెక్చరర్ గణేష్ దిష్టి బొమ్మను వినాయక్ నగర్ లోని ఎస్ఆర్ కళాశాల ఎదుట మంగళవారం తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ ఆధ్వర్యంలో దహనం చేశారు. అనంతరం నగరంలోని వినాయక్ నగర్ గల ఎస్ఆర్?ఇంటర్ కళాశాలకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ని కాలేజ్ కి పిలిపించి సంఘట గురించి వివరించారు. ఇటీవల కాలంలో కార్పొరేట్ కళాశాలలో కామాంధులైనటువంటి లెక్చరర్ల పైశాషికలు పెరిగిపోతున్నాయని, ఇటువంటి లెక్చరర్ వాళ్ళ విద్యా వ్యవస్థ పై నానాటికి నమ్మకం తగిపోతుందన్నారు.కొంతమంది బాలికలు విషయాలను బయటకి చెప్పకుండా లోలోపల కుమిలిపోయి హత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలి ప్రతి క్లాస్ లో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. అదే విధంగా గర్ల్స్ క్యాంపస్ లో కేవలం మహిళా సిబంధిని ఏర్పాటు చేయాలని అన్నారు.లక్షల్లో ఫీజులు తీసుకుంటున్న కార్పొరేట్ కళాశాలలో ఆడపిల్లల రక్షణను గాలికి వదిలేసిందనడానికి ఈ ఘటనకు పూర్తి బాధ్యత యాజమాన్యం వహించాలని నిందితుడిని రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి వినయ్ కార్యకర్తలు ధర్మేందర్,సిద్ధు,మహేష్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కల్మషం లేనిది.. కష్టాల్లో తోడుగా నిలిచేది నిజమైన స్నేహం!

మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన స్నేహితులు.!!



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని బిజిలి పూర్ గ్రామానికి చెందిన నరేష్ అనారోగ్యంతో మరణించిన విషయాన్ని స్నేహితులు తెలుసుకొని.2002-2003, పదవ తరగతి స్నేహితులు అందరూ కలిసి కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి మనోధైర్యం తెలిపి మేమున్నామని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. అనంతరం ఆ కుటుంబానికి 31,000 వేలు రూపాయలు అందజేశారు. అందజేసిన వారిలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, కందికొండ అశోక్, సురేందర్ యాదవ్, జనార్ధన్ రెడ్డి, వెంకటేష్ ,చంద్రశేఖర్, శ్రీనివాస్ యాదగిరి సలీం తదితరులు ఆర్థిక సహాయం అందజేశారు.

# కోరుట్ల సంగేమ్ ఏఖిన్ పూర్ వంతెనల స్థలాలను పరిశీలించిన జువ్వడి కృష్ణారావు





**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి :** కోరుట్ల పట్టణం నుండిసంగేమ్ అలాగే ఏఖిన్ పూర్ గ్రామాలలో అసంపూర్ణంగా ఉన్న వంతెన లను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వా డి కృష్ణారావు ఈరోజు పరిశీలించారు కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీమతి సీతక్కను కలిసి ఈ వంతెనలను పూర్తి చేయడానికి ని నిధులు మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేయగా కోరుట్ల సంగేమ్ గ్రామాల మధ్యనున్న వాగుపై వంతెన కోసం మూడున్నర కోట్లు అలాగే ఎఖి న్ పూర్ సంగేమ్ గ్రామాల మధ్య ఉన్న వాగుపై వంతెనల పూర్తి కోసం ఒకటిన్నర కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని అన్నారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరాష్ట్ర మంత్రి శ్రీమతి సీతక్క కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావుకు కృతజ్ఞతలు తెలిపారు వంతెనల నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మునిసిపల్ మాజీ చైర్మన్ శీలం వేణుగోపాల్ ఉపాధ్యక్షుడు నయీం డిసిసి మాజీ జనరల్ సెక్రెటరీ నేమురి భూమయ్య జిందం లక్ష్మీనారాయణ పోతుగంటి శంకర్ తదితరులు ఉన్నారు

# ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన రాళ్ల బండి బాలకృష్ణ



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి మంగళవారం కర్కపట్ల గ్రామ బిఆర్ఎస్ యువ నాయకుడు రాళ్ల బండి బాలకృష్ణ ఆధ్వర్యంలో 1,25,000 రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా పాక్స్ వైస్ చైర్మన్ బాలరాజు మాట్లాడుతూ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా ఆలయంలో టైల్స్ వేయడానికి రాళ్లబండి బాలకృష్ణ 1,25 000 విరాళం వారి పుట్టినరోజు సందర్భంగా అందజేయడం సంతోషంగా ఉందని రాళ్ల బండి బాలకృష్ణ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ముక్కోటి దేవతలు అనుగ్రహం వారికి, వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ, ఆలయ నిర్మాణానికి సహకరించేవారు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు.ం

# కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్











**అక్షర విజేత ఖమ్మం :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాళేశ్వరంపై మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ వీక్షించేందుకు పెద్ద ఎత్తున హాజరైన ఖమ్మం జిల్లా గులాబీ పార్టీ శ్రేణులు. ప్రెజెంటేషన్ కార్యక్రమాన్ని వీక్షించేందుకు వచ్చిన గులాబీ శ్రేణులకు ప్రెజెంటేషన్ ఉద్దేశాన్ని వివరించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ . తెలంగాణ ఉద్యమానికి పూర్తి మద్దతు మరియు సహాయ సహకారాలు అందించిన జార?ండ్ రాష్ట్ర సాధకుడు శిబూ సురేన్ అకాల మరణం పట్ల సమావేశం సంతాపం ప్రకటించింది. ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల నుండి వందలాదిగా తరలివచ్చిన ముఖ్య నాయకులతో ఉత్సాహ భరితంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ , ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ , మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, బానోతు చంద్రావతి, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖమర్, ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, బి.ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, వీరు నాయక్, పెంట్యాల పుల్లయ్య, రాపూరి శ్రీనివాసరావు, కరమూరి వెంకటేశ్వరరావు, భాష బోయిన వీరన్న, బాణాల వెంకటేశ్వర్లు కనకాల వెంకటరావు, వీర మోహన్ రెడ్డి, యాగంటి శ్రీనివాసరావు, నాయకులు ఉప్పల వెంకటరమణ, ఆర్. జె. సి కృష్ణ, కర్ణాటి కృష్ణ, గిరిబాబు నాయక్, బానోత్ మంజుల నాయక్, ముత్యాల వెంకట అప్పారావు, డోగుపర్తి సుబ్బారావు, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, షేక్ మక్బూల్, జ్యోతి రెడ్డి, మహమ్మద్ రఫీ, ఆసిఫ్ పాషా, షేక్ సద్దాం , హెచ్ ప్రసాద్, మాటే కిరణ్, షారుక్, కార్పొరేటర్లు, తెలంగాణ ఉద్యమకారులు, పాలేరు, సత్తుపల్లి, మధిర, వైరా, ఖమ్మం నియోజవర్గాల పార్టీ ముఖ్య నేతలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖతీజాబేగంపై చర్యలు తీసుకోవాలి

సంస్థకు ఎన్నికలు నిర్వహించాలి

ది గాడ్ థెరిస్సా మహిళా మండలి సభ్యురాలు నాగరాణి, ఉమ




**అక్షర విజేత ఖమ్మం:-** ఎగ్జిక్యూటివ్ కమిటీకి సంబంధం లేని వ్యక్తిని సంస్థ ట్రెజరర్‌గా నియమించి ఖాతాను ఓపెన్ చేసి ఐదేళ్లుగా మోసం చేస్తున్న ది గాడ్ థెరిస్సా మహిళా మండలి అధ్యక్షురాలు ప్రెసిడెంట్ ఖతీజాబేగంపై చర్యలు తీసుకోవాలని మహిళా మండలి సభ్యురాలు నాగరాణి, ఉమ డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సంస్థలో జరుగుతున్న మోసాలపై తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీకి, జిల్లాలోని డిఏపిసియుకు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, ఈ కేసును ఇల్లందు సిఐకి బదిలీ చేశారని తెలిపారు. కేసు దర్యాప్తు జరుగుతున్న సమయంలో ఇప్పుడు సంస్థకు ఎన్నికలు నిర్వహిస్తామంటూ కార్యవర్గ సభ్యులకు తెలియకుండా ప్రెసిడెంట్ ఏకపక్ష నిర్ణయంతో ఎన్నికల నోటీసులను జారీ చేశారని పేర్కొన్నారు. సంస్థలో జరుగుతున్న అన్యాయాలు, ఆర్థిక లావాదేవీలకు మణుగూరు ప్రాజెక్టు మేనేజర్ సాగర్ రెడ్డి, ఖమ్మం డిపిఎం సత్యకుమార్ అండదండలున్నట్లు ఆరోపించారు. ఫోర్జరీ సంతకం చేశానని తప్పును అంగీకరించి లెటర్ రాసి ఇచ్చి ఖతీజాబేగం ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హురాలని తెలిపారు. వెంటనే ఆమెపైనా, ఆమెకు సహకరించిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో సంస్థ సభ్యులు పద్మ, రాణి, రమ, లక్ష్మీ , సంజన తదితరులు పాల్గొన్నారు.

# గద్దెరేగడిలో యువకుడిపై దాడి

శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

సీఐ శశిధర్ రెడ్డి హెచ్చరిక.



**అక్షర విజేత రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గద్దెరేగడిలోని భవాని రెస్టారెంట్ వద్ద ఓ యువకుడిపై దాడికి పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) శశిధర్ రెడ్డి తెలిపారు. కేసు వివరాల్లోకి వెళితే ఆగస్టు 03 న రాత్రి 10 గంటల సమయంలో గద్దెరేగడికి చెందిన ఊటూరి హరీష్ అనే ట్రాక్టర్ డ్రైవర్ భవాని రెస్టారెంట్ వద్దకు వెళ్ళాడు. అక్కడ ఉన్న పంగ శ్రీధర్ అనే వ్యక్తి, తనకు మద్యం ఇప్పించాలని హరీష్‌ను కోరాడు. అందుకు హరీష్ నిరాకరించడంతో, పంగ శ్రీధర్ తన స్నేహితులైన కురుమ మహేందర్, కుదురుపాక తిరుపతిలతో కలిసి హరీష్‌పై దాడికి పాల్పడ్డారు. వారు హరీష్‌ను చేతులతో, కాళ్లతో తీవ్రంగా కొట్టి, ప్రాణహాని తలపెడతామని బెదిరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో పాత నేరచరిత్ర కలిగిన ప్రధాన నిందితుడు పంగ శ్రీధర్, బొక్కలగుట్ట శ్రీధర్‌ను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచామని సీఐ వెల్లడించారు. పంగ శ్రీధర్ బొక్కలగుట్ట శ్రీధర్ అనే వ్యక్తిపై గతంలో పలు కేసులు నమోదు కాగా అతనిపై రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో రౌడీషీట్ కూడా ఓపెన్ చేయడం జరిగింది. పరారీలో ఉన్న మిగతా ఇద్దరు నిందితులు కురుమ మహేందర్, కుదురుపాక తిరుపతి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని. సీఐ హెచ్చరిక ఈ సందర్భంగా సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోము అని హెచ్చరించారు. రాత్రి సమయాల్లో మద్యం సేవించి రోడ్లపై తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. పాత నేరస్థులపై రౌడీ షీటర్ల పై గట్టి నిఘా ఉంచాం. వారి నడవడికలను, కదలికలను నిరంతరం పరిశీలిస్తున్నాము.అని సీఐ శశిధర్ రెడ్డి తెలిపారు.

# రాయికల్ మండల పాత్రికేయుల ఐక్యత, ఆదర్శం

జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తా


ఐ.జే.యూ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాస్ రావు






**అక్షరవిజేత, రాయికల్:** జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండల పాత్రికేయుల ఐక్యత జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తుందన్నారు .జర్నలిస్టుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానని ఐ.జె.యూ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. రాయికల్ పట్టణంలోని మార్కండేయ పద్మశాలి సంఘ భవనంలో మంగళవారం నాడు రాయికల్ మండల జేఏసీ ఆధ్వర్యంలో ఐ.జే.యూ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గానికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఐజేయు నూతన జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్టులకు రెండు పడకల గదుల ఇళ్ల నిర్మాణం, ఆరోగ్య కార్డులు, జీవిత భీమా వంటి పథకాలను అందించేందుకు నా శాయశక్తుల కృషి చేస్తానని తెలుపుతూ, పాత్రికేయులు ప్రజలసమస్యలనుప్రభుత్వానికి, ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే ఒక వారధిలా పనిచేస్తున్నారని వారి సంక్షేమం, సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని ప్రజాప్రతినిధులకు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. రాయికల్ జర్నలిస్టులు ఐక్యతతో ఉన్నందున రాయికల్ ప్రెస్ జే.ఏ.సి.ని అభినందిస్తూ ఇతర ప్రాంతాల్లో కూడా దీనిని ఆదర్శంగా నిలపాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐ.జే.యూ. జిల్లా నూతన ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ , అల్లే రాము, సంయుక్త కార్యదర్శి గుర్రం చంద్రశేఖర్, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి రఘుపతి , ఇందూరునరేష్, బురుం లక్ష్మణ్, పెరంబుదూరు శ్రీకాంత్, రాయికల్ ప్రెస్ జెఎసి జేఏసీ అధ్యక్షుడు వాసవి రవి, సెక్రెటరీ కడకుంట్ల జగదీశ్వర్, కల్చరల్ సెక్రెటరీ డా: ఎద్దండి ముత్యంరాజు రెడ్డి, పాత్రికేయులు సురేష్, సింగిడి శంకర్ బొంగోని శ్రీనివాస్ సింగని శ్యాంసుందర్, గన్నవరం గంగాధర్, తిగుళ్ల గోపాల్ రెడ్డి, తిరుమల శంకర్ ఇమ్మడి విజయ్ కుమార్, ప్రవీణ్, లక్ష్మణ్ అనుపురం లింబాద్రిగౌడ్, వాసంలింబాద్రి,ఎద్దండి జితేందర్ రెడ్డి, దుగ్యాల రామపతిరావు,కిరణ్ రావ్ కళ్యాణ్ కృష్ణారెడ్డి, నరేష్, సి.హె చ్.మల్లేశం, భీమరాజం, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించడమే లక్ష్యంగా కార్యాచరణ







జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లాలో పెండింగ్ ఉన్న 1132 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించడమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై సంబంధిత అధికారులతో మంగళవారం చర్చించి పలు సూచనలు చేశారు. ఖమ్మం జిల్లాలో 7229 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాగా 6107 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయ్యాయని, 655 ఇండ్లు పురోగతిలో ఉన్నాయని, 467 ఇండ్ల నిర్మాణం ప్రారంభించలేదని అధికారులు కలెక్టర్ కు నివేదిక అందించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎప్రారంభం కాని 467 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మినహాయిస్తే ఖమ్మం జిల్లాలో 6762 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉంటాయని, వీటిలో 5630 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పటికే పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేశామని, మిగిలిన 1132 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు పంపిణీ చేయడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 260 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్దిదారులకు పంపిణీకి సిద్దంగా ఉన్నాయని, 217 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయి మౌళిక వసతుల కల్పన పెండింగ్ ఉన్నాయని, 655 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వివిధ దశలలో ఉన్నాయని అన్నారు.రెవెన్యూ శాఖ పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. 217 ఇండ్ల వద్ద పెండింగ్ ఉన్న ఇన్ ఫ్రా పనులు యుద్ధ ప్రాతిపదికన ఆగస్టు నెలాఖరు వరకు పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు ర్యాండమైజేషన్ పద్ధతిలో కేటాయింపు జరగాలని అన్నారు. జిల్లాలో వివిధ దశల్లో ఉన్న 655 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇండిపెండెంట్ గా ఉన్న 383 ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల నమూనాలో లబ్దిదారులే నిర్మించుకునేలా చూడాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రస్తుత స్థితిగతుల ఆధారంగా లబ్ధిదారుడికి ప్రభుత్వ సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిం1, జిం2 మోడల్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు ప్రత్యేకంగా ప్రభుత్వం మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్, ఎన్.పి.డి.సి.ఎల్., పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారుం

# విద్యా ప్రమాణాలు పెంచేందుకు పటిష్ట చర్యలు








### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

### 8వ తరగతి చదివే ఆడపిల్లలకు సైకిల్స్ పంపిణీ.

### ఏదులాపురంలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి 110 కోట్లు మంజూరు.

### ఏదులాపురం మున్సిపల్ ప్రాంతంలో పర్యటించి పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిల్ లను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి.

**అక్షర విజేత ఏదులాపురం మున్సిపాలిటీ :-** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంగళవారం ఏదులాపురం జెడ్పీ హైస్కూల్ ఆవరణలో పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్, ఏదులాపురం మునిసిపల్ పరిధిలో 1వ, 59వ, 60వ డివిజన్ లలో 8వ తరగతి చదివే ఆడ పిల్లలకు సైకిల్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది పాలేరు నియోజక వర్గంలోని 8 నుంచి 10వ తరగతి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాలికలకు సైకిల్స్ పంపిణీ చేశామని మంత్రి గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఈ సంవత్సరం 8వ తరగతి వచ్చిన బాలికలకు, ఇంటర్ ప్రభుత్వ కళాశాలల్లో కొత్తగా చేరిన బాలికలకు సైకిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలో, ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో 3 డివిజన్ కలుపుకుని 191 సైకిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. డ్రాప్ ఔట్ తగ్గాలని, బాలికల విద్య ప్రోత్సహించాలని వ్యక్తిగతంగా ట్రస్ట్ నుంచి అందిస్తున్నామని అన్నారు. పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు కల్పించాలనే లక్ష్యంతో తల్లిదండ్రులు కొవ్వొత్తుల కరిగి పోతూ, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మనల్ని చదివిస్తున్న అమ్మా, నాన్నలను గుర్తు చేసుకుంటూ మనం పెట్టుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు కృషి చేయాలని, తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని అన్నారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. గతంలో గురుకులాల్లో పిల్లలకు సరైన ఆహారం పెట్టలేదని అన్నారు. ఎన్నికల సమయంలో హామి ఇవ్వకపోయినా గురుకులాల దుస్థితి చూసి 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచామని అన్నారు. విద్యార్దులలో ఉన్న నైపుణ్యాలను బయటకు తీసి జీవనోపాధి కల్పించేలా స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేసామని తెలిపారు. పాలేరు నియోజక వర్గంలో 46 కోట్లతో ఐటిఐ మంజూరు చేయడం జరిగిందని, త్వరలో తిరుమలాయ పాలెం లో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఏదులాపురంలో గత ప్రభుత్వం పేరుకు జేఎన్టియూ కళాశాల మంజూరు చేస్తే మన ప్రభుత్వం రాగానే మొదటి విడత 110 కోట్లు మంజూరు చేసామని, త్వరలో ఈ పనులు పూర్తి చేస్తామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో 200 కోట్లతో 3 వేలకు పైగా పిల్లలు చదువుకునేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు చేసుకున్నామని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన విద్యా రంగాన్ని బలోపేతం చేస్తూ, నూతనంగా మెగా డి.ఎస్సీ ద్వారా 11 వేల ఉపాధ్యాయులను ఇందిరమ్మ ప్రభుత్వం నియమించిందని, అంతేకాకుండా 30 వేలమంది టీచర్ల పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా పూర్తి చేసామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ191 సైకిల్స్ మంత్రి చేతుల మీదుగా అందుకుంటున్న విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత అందిస్తుందని అన్నారు. మన ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ఏఐ ల్యాబ్ లను అన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి ప్రఖ్యాత కంపెనీలతో టై అప్ చేసుకొని ల్యాబ్స్ ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. మధ్యాహ్నం భోజనం నాణ్యత ఉండే విధంగా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. సీఎం ఆదేశాల మేరకు మధ్యాహ్న భోజనం వండే సమయంలో పొగ రాకుండా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా వంట జరిగేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. జూన్ 12న పాఠ్యాంశాలు వరకు బుక్స్ సంబంధించిన పుస్తకాలు పూర్తి స్థాయిలో అందించామని అన్నారు. ప్రైవేట్ కు దీటుగా మెరుగైన విద్య ప్రభుత్వ పాఠశాలలో అందే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. పిల్లలు బాగా చదువుకుని పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ విద్యాధికారి నాగ పద్మజ, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఎంఇఒ శ్రీనివాసరావు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇమామ్ మోజం లకుగౌరవ వేతనం ఇవ్వాలి !

## యధావిధిగా గత కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చినట్టు గౌరవ వేతనం ఇవ్వాలి !!

### మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి లాయక్!!!



**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు భారత రాష్ట్ర సమితి పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు ఎండి లాయక్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చినట్టుగా గౌరవ వేతనం ఇవ్వాలి దేశంలో ఎక్కడా లేనివిధంగా మరి తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఇమామ్ మోజంలను గౌరవ వేతనం ఎలాంటి నిబంధనలు లేకుండా ఇచ్చారు మరి ఇప్పుడున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్కమ్ సర్టిఫికెట్ అడుగుతున్నారు మరి దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు మనతెలంగాణ రాష్ట్రంలోని మసీదులలో పనిచేస్తా ఉన్నారు మరి వారికి ఇన్కమ్ సర్టిఫికెట్లు ఎలా వస్తాయి అని ఆలోచించాల్సిందిగా ప్రభుత్వంలో ఉన్న పెద్దలను కోరుతా ఉన్నాను ఇప్పుడు ఆదయాద్వీకరణ పత్రం. అడగడం సరైంది కాదు మరి వాళ్లు ఎక్కడి నుంచి తీసుకొస్తారు వాళ్ల దగ్గర సమయం కూడా ఉండదు ఆధార్ కార్డు పాన్ కార్డు ప్రతిపాదికన గత ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది మరి ఇప్పటి వరకు కూడా అలాగే ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక కూడా అదే ప్రకారం ఇచ్చారు ఇప్పుడు కొత్త నిబంధన పెట్టడం వలన ఇమామ్ మౌజం లుఇబ్బంది పడుతున్నారు అని నిబంధనను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని అలాగే ఎన్నికల అప్పుడు ఇమామ్ మోజం లకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం టిఆర్ఎస్ ప్రభుత్వం 5000 ఇస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇమా ములకు12000, మోజంలకు 10000, ఇస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా వారి గౌరవేతనం వెంటనే చెల్లించాలనిడిమాండ్ చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ప్రత్యేక అధికారి



**అక్షర విజేత ఇల్లంతకుంట:** ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రత్యేక అధికారి రమణారావు మంగళవారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలని సందర్శించారు. ఆయనతో పాటు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డీఐఈఓ శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు తరగతులను సందర్శించి, బోధన విధానాలపై సమీక్ష చేపట్టారు. విద్యార్థుల హాజరు, అకడమిక్ రికార్డుల నిర్వహణ, డిజిటల్ తరగతుల నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు. తరగతుల్లో బోధన పద్ధతులను నేరుగా గమనించి, విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులతో జరిగిన ముఖాముఖి సమావేశంలో ప్రత్యేక అధికారి విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ, చదువుపై దృష్టి కేంద్రీకరించాలనీ, ప్రభుత్వ వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలనీ సూచించారు. వారు క్రమశిక్షణతో మెలిగి, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని కోరారు. విద్యే జీవితాన్ని మారుస్తుందని, అందుకే ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజం కృషిని ప్రత్యేక అధికారి అభినందించారు. విద్యార్థుల ప్రగతికి ఆయన తీసుకుంటున్న చర్యలు, కళాశాల పరిపాలనలో చూపుతున్న నిబద్ధతను ప్రశంసించారు. అధ్యాపకుల బోధనను నేరుగా పరిశీలించిన అధికారులు, సాంకేతికతో కూడిన బోధన చేయాలని సూచించారు. విద్యార్థులలో విజ్ఞానం, నైతికత, సామాజిక విలువలను పెంపొందిస్తూ, వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న అధ్యాపక సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు నయీమొద్దీన్, సతీష్ రెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ లలో సైబర్ నెలగాలతో జాగ్రత్త ఉండండి

### ఎస్ఐ సిరిసిల్ల అశోక్




**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండల ప్రజలకు పోలీసు వారి సూచనలు ఏమనగా సైబర్ నేరగాల వల్ల ఫోన్లను హ్యాక్ చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలు జాగ్రత్త వహించి మీ ఫోన్లోని వాట్సాప్ గ్రూపులలో మీకు అప్లికేషన్ పంపించడం జరుగుతుంది అందులో భాగంగా పీఎం కిసాన్ అంటూ ఎస్బిఐ రివార్డ్,క్రెడిట్ కార్డ్ వివిధ రూపాల్లో ఉన్న మన వాట్సాప్ గ్రూప్ లలోకి పంపించి మన ఫోన్లను సైబర్ నేరగాళ్లు ఆధీనంలోకి తీసుకునీ హ్యాక్ చేయడం జరుగుతుంది, అలాగే ఫోన్ పే గూగుల్ పే ద్వారా మన యొక్క అకౌంట్లో డబ్బులు తీసుకొని మాయం చేయడం జరుగుతుంది. కాబట్టి మండల ప్రజలు వాట్సాప్ గ్రూప్ లలో వచ్చే లింకుల ద్వారా కానీ ఏపీకే ఫైర్స ద్వారా గాని లింకులు డౌన్లోడ్ చేసుకోవద్దు ఇలాంటివి ఏమైనా గ్రూపులలో వస్తే అడ్మిన్ వాటిని చూసి డిలీట్ చేయగలరు, అందరూ అప్రమత్తంగా ఉండాలి ఈ మధ్యకాలంలో టెలిగ్రామ్ యాప్ లో కూడా ఇలాంటివి రావడం జరుగుతుంది, మండల ప్రజలు వాట్సాప్ గ్రూప్ లలో ఎలాంటి యాప్ లను క్లిక్ చేయకుండా జాగ్రత్త వహించాలని మండల ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా తెలియజేయడం జరుగుతుంది అని ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ మండల ప్రజలకు తెలియజేయడం జరిగింది.

## కాళేశ్వరంపై కుట్రలను, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

### బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**అక్షర విజేత మరిపెడ:-** కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను, వాస్తవాలను ప్రజల్లో తీసుకు వెళ్లవల్సిన బాధ్యత ప్రతి నాయకులు, కార్యకర్తలపై ఉందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గోదావరి నదిపై అడ్డగోలుగా ప్రాజెక్టులు కట్టి తెలంగాణకు నీళ్లు రాని పరిస్థితుల్లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టి పూర్తి చేయడం వల్ల తెలంగాణ సస్యశ్యామలం అయిందని అన్నారు. అలాంటి కాళేశ్వరం పై తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రజలు ఊరుకోరని పేర్కొన్నారు. అబద్దపు మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను పక్కకు పెట్టి రాజకీయ కక్ష్య సాధింపులే లక్ష్యంగా పనిచేస్తుందని విమర్శించారు. తెలంగాణ రైతాంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు..వర్షాలు లేక పంటలు ఎందుకుంటే కనీసం రైతులకు సాగు నీరు ఇవ్వాలన్న సోయి లేకుండా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 420 హామీల అమలు ఎప్పుడూ అని ప్రశ్నించారు. రైతులకు 100శాతం ఋణ మాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందాని అన్నారు. మహిళలకు 2500 ఇస్తామని చెప్పి ఇంతవరకు ఏమీ లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుడిపూడి నవీన్ రావు,గుగులోతు వెంకన్న, తేజావత్ రవీందర్, గాయం జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్దూరి లక్ష్మీ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన పిఎసిఎస్ చైర్మన్!


### చింతల వెంకట్ రామ్ రెడ్డి.!!



**అక్షర విజేత, శివంపేట :** శివంపేటమండల కేంద్రంలోని ఉసిరిక పల్లి (కొట్టాల) గ్రామానికి చెందిన మద్దూరి శ్రీశైలం వారి తల్లి మద్దూరి లక్ష్మీ మరణించడం జరిగింది . ఆ విషయమును గ్రామస్తులు శివంపేట్ మండల్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం తెలిపి నేనున్నాను అని భరోసా కల్పించి ఆ కుటుంబానికి తన సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ ఛైర్మెన్ వేణుగోపాలరెడ్డి, శేఖర్ గౌడ్, సత్యగౌడ్, లక్ష్మి నారాయణ, బిక్షపతి గౌడ్, రాంచేందర్ గౌడ్ ప్రవీణ్,దుర్గ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించాలి

### మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండలంలోని రేపాక గ్రామములో మంగళవారం ఇల్లు ఇల్లు తిరుగుతూ బిజెపి ప్రభుత్వం నరేంద్రమోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల తయారీలో భాగంగా మహాసంపర్క్ అభియాన్ ఇంటి ఇంటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకే పట్టం కట్టాలని అభ్యర్థించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజల మద్దతు కోరుతూ 9240015366 నంబర్ కి మిస్ కాల్ ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, జిల్లా నాయకులు రొండ్ల మధుసూదన్ రెడ్డి, మామిడి హరీష్, బూత్ అధ్యక్షులు బోల్లం రామ్ సాగర్ ,అంతగిరీ అనిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్యూరిఫైడ్ వాటర్ అన్నదానానికి దాతల వితరణ




**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్మూర్ శ్రీరాం కాలనీకి చెందిన జమ్మలగిరి విరాటమ్మ గంగారం దంపతులు వాటర్ ప్యూరిఫైడ్ 3,లక్షల 60 వేలు బేతాళ స్వామి ఆలయం ప్రక్కన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కరీంనగర్ కు చెందిన ఎస్ఆర్ కె డైరీ బండారు మారుతి 1 సంవత్సరం పాటు రోజుకు 100 మంది చొప్పున అన్నదానానికి అవసరమయ్యే సరుకులను అందజేస్తానని వాగ్దానం చేసినట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు ప్రకటనలో తెలిపారు.

## ఇందుర్తిలో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**అక్షర విజేత:చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామానికి చెందిన బల్ల బాలయ్య (55) తండ్రి రాజయ్య అనే వ్యక్తి ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ, తన నివాసంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడనీ ఆయనకు గతంలో హృదయ సంబంధిత బైపాస్ శస్త్రచికిత్స జరిగినట్టు సమాచారం. ఆ తరువాత నుండి తన ఆరోగ్యం పట్ల తీవ్రమైన ఆందోళనతో, తరచూ అనారోగ్య సమస్యలు ఎదురవడం వల్ల మానసిక ఒత్తిడికి లోనై ఈ చర్యకు పాల్పడినట్టు కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఎస్.ఐ సాయి కృష్ణ తెలిపారు. ఈ ఘటనపై సమాచారం మంగళవారం ఉదయం 7 గంటలకు పోలీసులకు అందిందన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలన చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్.ఐ తెలిపారు

## ఎంపీ బండి సంజయ్ కుమార్ నిధులతో దేవాలయం వద్ద బోరు వేయించిన బిజెపి నాయకులు




**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండలంలోని రేపాక గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ముదిరాజ్ ల ఇలవేల్పు పెద్దమ్మ తల్లి దేవాలయం దగ్గర బోర్ వేయిచమని అడగ్గానే అమ్మవారి సేవకై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించి ఎంపీ నిధులు తో మంగళవారం సాయంత్రం బోర్ వేయించడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కీ రేపాక భారతీయ జనతా పార్టీ నాయకులు,రేపాక ముదిరాజ్ సంఘం సభ్యులు,రేపాక గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపాక భారతీయ జనతా పార్టీ నాయకులు రోండ్ల మధుసూదన్ రెడ్డి,అంతగిరి అనిల్, కామల్లఎల్లయ్య, ముదిరాజ్ సంఘం పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీకు నందు పతకాలు సాధించిన సిబ్బందిని, పోలీస్ డాగ్ రోలెక్స్ ను అభినందించిన జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ఈనెల 1, 2 వ తేదీలలో వరంగల్ జిల్లా మామునూరు పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నందు జరిగిన తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ నందు యాదాద్రి జోన్ తరపున సూర్యాపేట జిల్లా పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు. శాస్త్ర సాంకేతికత దర్యాప్తు నందు నిర్వహించిన పోటీల్లో హెడ్ కానిస్టేబుల్ కళ్యాణ చక్రవర్తి తృతీయ స్థానంలో మెడల్ సాధించారు అలాగే ఈ పోటీల నందు నార్కోటిక్ డాగ్ రొలెక్స్ ఉత్తమ ప్రతిభ చూపి మత్తు పదార్థాల తనిఖిల నందు ద్వితీయ స్థానం మెడల్ పొందినది డాగ్ ట్రైనర్ సతీష్ ఉత్తమ ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ కళ్యాణ చక్రవర్తి, ఆర్మడ్ కానిస్టేబుల్ సతీష్ లను జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ తన కార్యాలయం నందు ఈరోజు అభినందించారు. పూణే పట్టణంలో జరగనున్న జాతీయస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నందు ప్రతిభ చూపి పతకాలు సాధించాలని రాష్ట్ర పోలీస్ శాఖకు జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు ఎస్పీ వెంట అడ్మిన్ అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, ఆర్ డీస్పీ నరసింహ చారి ఉన్నారు.

## పసుపు కుంకుమలు చల్లంగా ఉండాలని మంగళ గౌరీ వ్రతం ఆచరించిన మహిళలు




**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి :** పవిత్రమైన శ్రావణమాసమును పురస్కరించుకొని మంగళవారం శ్రీ దుర్గా దేవాలయం కాలేజ్ గ్రౌండ్ లో తమ పసుపు కుంకుమలు చల్లంగా ఉండాలంటూ మహిళలందరూ అధిక సంఖ్యలో సామూహిక మంగళ గౌరీవ్రతం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. సామూహిక మంగళగౌరి వ్రతం మహిళలందరూ మంగళహారతులచే భక్తిశ్రద్ధలచే అర్చకులు పాలేపు రాము శర్మ వైదిక నిర్వహణలో ఇట్టి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెండెం గణేష్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పట్టణ పురోహితులు పాలెపు రాము శర్మ ,వినయ్ శర్మ ,శుక్లా జీ, ఆలయ నిర్వహాకులు ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కిష్టాపూర్ నుండి ఇల్లంతకుంట వరకు నాలుగు వరుసల రోడ్డు పనులు మొదలు పెట్టాలి

మాజీ సర్పంచ్ ఒగ్గు నర్సయ్య యాదవ్



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండల కేంద్రంలో డివైడర్ నుంచి అటు ఇటు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ పనులు పూర్తి కావడం లేదంటూ దాంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి ఆ రోడ్డు పనులు తొందరగానే పూర్తి చేయాలని కోరడం జరుగుతుంది అని అదే విధంగా సిద్దిపేట నుంచి ఇల్లంతకుంట వరకు నాలుగు వరుసల రోడ్డు మంజూరు కాగా పనులు సిద్దిపేట నుంచి చిన్నకోడూరు వరకు చేపట్టగా కానీ చిన్నకోడూరు నుంచి కిష్టాపూర్ మీదుగా ఇల్లంతకుంట వరకు పనులు మాత్రం ఆపడం జరిగింది దీన్ని దృష్టిలో ఉంచుకొని మండల ప్రజాప్రతినిదులు ఎమ్మెల్యే దృష్టి కి తీసుకెళ్లి నాలుగు వరుసల రోడ్డు పనులు ప్రారంభం అయ్యే విధంగా చూసి పనులు మొదలు పెట్టలని మాజీ సర్పంచ్ ఓగ్గు నరసయ్య యాదవ్ కోరడం జరుగుతుంది,జిల్లెళ్ళ ఎక్స్ రోడ్డు నుంచి ఇల్లంతకుంట వరకు 13కోట్ల తో రోడ్డు మంజూరు కాగా అది కూడా పనులు జరగడం లేదు, అలాగే 50 పడకల ఆసుపత్రి పనులను మానకొండూరు నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమి పూజ చేసి పనులు ప్రారంభం చెయ్యడం జరిగింది, ఆ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నాము. ఎందుకంటే మండల ప్రజలు పల్లె దవాఖానలోకి వెళ్లాలంటే దారి సరిగా లేక ఇబ్బంది పడుతున్నారు కాబట్టి పల్లె దవాఖాన ను వేరే చోటికి మార్చి దాంతో రోజు ఆరోగ్య రీత్యా బాగాలేని వారు సులభంగా రావడం జరుగుతుంది, మండలములో ఉన్న వారు దీన్ని రాజకీయము గా చూడకుండా అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చెయ్యాలన్న ఉద్దేశంతో చెప్పడం జరుగుతుంది అని మాజీ సింగిల్ విండో చైర్మన్ మాజీ సర్పంచ్ ఒగ్గు నర్సయ్య యాదవ్ అన్నారు.

## ఎమ్మెల్యే జన్మదిన వేడుక... నాయకుల సంబరాలు




**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్, మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కేక్ కట్ చేసి మిఠాయిలు పండ్లు పంచిపెట్టారు. అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు కలాల్ నర్సింహులు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు,కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకోవడం జరిగింది, జై మనోహర్ అన్న జిందాబాద్ అని నినాదాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, శంకర్ రెడ్డి, పవన్ ఠాకూర్, సాయిలు గౌడ, నరేష్ చౌహన్ , రాజవర్ధన్ రెడ్డి,ఆర్ఎంపీ డాక్టర్, నర్సింలు చంద్రశేఖర్ , సంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి,నరేష్ , రవి,మునీర్, మోహన్, బాలకృష్ణ నర్సింలు,కాలిద్, శ్రీనివాస్, పైజోల్లా,మధుసూదన్ గౌడ్, భాస్కర్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు, వరదల ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు అధికారులు సమయాత్తం కావాలి




రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్.

ములుగు జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవోలతో కలిసి ముందస్తు జాగ్రత్తలపై అధికారులతో స్పెషల్ సిఎస్ సమీక్ష.

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** వర్షాకాలంలో తలెత్తే ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా సమాయాత్తం కావాలని రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఏటూర్ నాగారం ఐ టి డి ఏ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐ టి డి ఏ పి. ఓ చిత్ర మిశ్రా, ఏ ఎస్ పి ఓ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి లతో కలిసి వర్షాకాలంలో వరదల ముంపు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు ప్రణాళికల్లో భాగంగా, వరద ముంపు ప్రాంతాలను గుర్తించడం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయక చర్యలకు సిద్ధంగా ఉండటం వంటి అంశాలపై కూలంక షంగా సమీక్షించి సమర్థ వంతంగా నిర్వహించుటకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్ మాట్లాడుతూ గతంలో వరద ముంపు సమయంలో ప్రజలు పడిన ఇబ్బందులు పునరా వృతం కాకుండా చూడాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు తీసుకోవాలని, సకాలంలో స్పందించకపోతే చిన్న సమస్య కూడా పెద్ద విపత్తుగా మారే అవకాశం ఉంటుందని అరవింద్ కుమార్ అధికారులను హెచ్చరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో ఎన్ డి ఆర్ ఎఫ్, జిల్లా అగ్నిమాపక శాఖ బృందాలు భారీ వర్షాల వల్ల నష్టం జరగకుండా ముంపు నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎప్పటి కప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. జిలా అధికారులతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటుచేసి ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలే నేపథ్యంలో ముఖ్యంగా తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్ మాట్లాడుతూ, ముందస్తుగా వరద నివారణ ప్రణాళికలను చేసుకొన్నచో సునాయసంగా వరదనుండి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో తక్షణ చర్యలకు అవసరమైన సిబ్బంది వాహనాలు సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందుగానే సమర్థవంతమైన ప్రణాళికతో ఉన్నట్లు తెలిపారు. సత్వర సహాయార్థం జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలో ఎన్ డి ఆర్ ఎఫ్, అగ్నిమాపక శాఖ బృందాలతో సేవలు వినియోగించు కోనున్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు సానిటేషన్ నిర్వహణతో పాటు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టుటకు అప్రమత్తంగా ఉంచడం జరిగిందన్నారు. వర్షాకాలంలో ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో తాగునీటి కలిషితం కాకుండా ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు. భారీ వర్షాలు కురిసే క్రమం లో ప్రజలను సురక్షితం గా పునరావాస కేంద్రాలకు తరలించి వారికి బెడ్ షీట్లు ఆహారం అందించేలా ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శిథిల భవనాలకు నోటీసులు జారీ, వారిని తక్షణమే ఖాళీ చేయించడం జరుగుతున్నదని అన్నారు. ఈ సందర్భంగా పి ఓ చిత్ర మిశ్రా మాట్లాడుతూ ఐ టి డి ఏ. కార్యాలయం లో టోల్ ఫ్రీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందనీ, వర్షానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్న సత్వరమే సహాయం అందించనున్నట్లు తెలిపారు. అంతకముందు కన్నాయి గూడెం మండలం తుపాకుల గూడెం సమ్మక్క సాగర్ బ్యారేజ్ ను రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా తో కలసి క్షేత్ర స్థాయిలోపరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఏ పి ఓ వసంతరావు, జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారి అప్పల నాయుడు, పంచాయితి రాజ్ , అగ్నిమాపక , ఆర్ డబ్లు ఎస్, అగ్రికల్చర్, సివిల్ సప్లై, విద్యుత్, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాలు మానుకో... అభివృద్ధికి అందరితో కలిసి రా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి :** గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పల్లెల నుంచి పట్టణాలకు వచ్చి వ్యాపార చేసుకునే వారి కోసం అన్నపూర్ణ క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే భోజనం ఏర్పాటు చేశారు ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని చెప్పిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఎన్నికల ముగిశాక ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఐదు రూపాయల భోజనం అన్నపూర్ణ క్యాంటీన్ ను ఎందుకు మూసివేశారని యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు... ఈ ఐదు రూపాయల భోజనం తింటున్నది తెలంగాణ ప్రజలే కదా ఇతర రాష్ట్రాల ప్రజలు కాదు కదా ఎందుకు బంద్ చేశారో సమాధానం చెప్పాలన్నారు కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఐదు రూపాయల భోజనం పథకాన్ని ప్రారంభించి ఎన్నికల ముగిసాక మూసి వేయించారన్నారు దీనిని ప్రజలు గమనించాలని కోరారు రూరల్ డెవలప్మెంట్ లో భాగంగా తిరుమల ఇంజనీరింగ్ కళాశాలను హైదరాబాదుకు తరలించింది కల్వకుంట్ల కుటుంబం కాదా అని ప్రశ్నించారు కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి జరిగింది అంటే అది కేవలం స్వర్గీయ మాజీ మంత్రి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప మీరు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలన్నారు ప్రజల సౌకర్యార్థం ఫిల్టర్ బెడ్ ని ఏర్పాటు చేస్తే అందులోని మిషనరీస్ ను కూడా అమ్ముకున్న మీరు మా నాయకుల గురించి మాట్లాడే అర్హత మీకు లేదన్నారు 1989 నుండి జువ్వాడి కుటుంబం రాజకీయాల్లో ముఖ్యంగా కోరుట్ల నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు కానీ మీరు 2009లో రాజకీయాల్లోకి వచ్చారన్న విషయాన్ని మర్చిపోయి మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురి దేవస్థాన ఆలయ చైర్మన్ గా పని చేసిన గొప్ప వ్యక్తి గురించి ఏ రాజకీయం చేశాడని మాట్లాడడం బిఆర్ఎస్ నాయకులకు సబబు కాదన్నారు కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి అంటే ఆటో వెటర్నరీ కళాశాల ఇటు పాలిటెక్నిక్ కళాశాలను తీసుకువచ్చిన ఘనత స్వర్గీయ రత్నాకర్ రావు దేనన్నారు గడిచిన 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో మీరు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన యూరియా కంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2166 మెట్రిక్ టన్నుల యూరియాను అదనంగా సప్లై చేయడం జరిగిందన్నారు అవగాహన లేనితనంతో మాట్లాడడం తగదని ఇప్పటికైనా గడిచిన 10 సంవత్సరాలలో మీరు చేసిన దానికంటే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే మీ కంట రెట్టింపు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా పేదవారు కూడా కడుపునిండా తినాలని సంకల్పంతో సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందని దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు కళ్ళ బొల్లి కబుర్లు పక్కన పెట్టి అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడాలని కోరారు కొనరావుపేట రైతు సబ్ స్టేషన్ గురించి విద్యాసాగర్ రావు ను అడిగితే మీరు నాకు ఊరికనే ఓటు వేశారా డబ్బులు ఇస్తే వేశారు కదా నేను మీకు పని ఎందుకు చేయాలని అన్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు విద్యాసాగర్ రావు ఎమ్మెల్యేగా గెలిచిన 100 రోజుల వ్యవధిలోనే షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని లేదంటే ఫ్యాక్టరీ గేటుకు ఉరి వేసుకుంటానన్న మాట వాస్తవం కాదా కొండ్రికల్ల బ్రిడ్జి నిర్మాణం కోసం బాండ్ పేపర్ రాసిచ్చిన మీరు ఎన్నికల్లో గెలిచాక బ్రిడ్జి ప్రస్తావని తీసుకురాకుండా కాలం వెళ్ళదీసిన మాట వాస్తవం కాదా కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొండ్రికర్ల బ్రిడ్జి నిర్మాణం కోసం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కృషితో నిధులు మంజూరు చేయించడం జరిగిందని ఇది ప్రజలందరికీ తెలుసునన్నారు పూడూరు కాది పోడు భూములను అక్రమంగా పార్టీ నేతలకు అమ్ముకుంటే విజిలెన్స్ విచారణ జరుగుతున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు కాలేశ్వరం ప్రాజెక్టులో విద్యాసాగర్ రావు 100 కోట్ల బినామీ వల్ల ప్రాజెక్టు పగుళ్లు రావడానికి మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు కారణం కాదా అని ప్రశ్నించారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఏ పదవి ఉందని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు మీరు చేస్తే సంసారం ఇతరులు చేస్తే వ్యభిచారం అని ప్రశ్నించారు జువ్వాడి కుటుంబం గత 17 సంవత్సరాలుగా ఏ పదవి లేకుండా ప్రజా క్షేత్రంలో ఉంటూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్నారన్నారు వారు స్థానికులు కాదు అని మాట్లాడడం తగదన్నారు...ఈ కార్యక్రమం లో కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల గంగాధర్,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కరిపెల్లి అజయ్,కోరుట్ల మండల యూత్ ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నాగరాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు తోకల అక్షయ్, తోకల నవీన్, డానియల్, రిశ్వంత్,విజయ్, అజయ్, సాగర్,తదితర నాయకులు పాల్గొన్నారు...



## విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్.

విద్యార్థులతో కలిసి భోజనం చేసిన స్పెషల్ సీఎస్, కలెక్టర్, పి ఓ.



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ సూచించారు. మంగళవారం ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల ను స్పెషల్ సీఎస్, కలెక్టర్, పి ఓ తో కలిసి సందర్శించి, వంటశాల, ఆహారం నాణ్యత, స్టోర్ రూము, కూరగాయలు నిల్వలు, హాజరు పట్టిక, ఆహారం నాణ్యతపై విద్యార్థులు వ్రాసిన ఫీడ్ బ్యాక్, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు బాగా చదువు కోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందించాలని స్పష్టం చేశారు. తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియో గించాలని, నాణ్యత, లేని సరుకులు వాపసు చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల పఠనా సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈరోజు ఉదయం ఏం టిఫిన్ చేశారు, మంచిగా ఉందా.. అంటూ విద్యార్థుల ను అడిగారు. బావుందని చెప్పడంతో ఇలానే నాణ్యత పాటించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రావొద్దని సూచించారు. అనంతరం స్పెషల్ సీఎస్, కలెక్టర్, పి ఓ తో కలిసి వై టి సి లో భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న నీటి వరదలకు అత్యవసరంగా సహాయక చర్యలు అందించుటకు సిద్ధంగా ఉన్న 25 మంది ఏన్ డి ఆర్ ఎఫ్ బృందం ఉపయోగించు పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, ఏ పి ఓ వసంత రావు, డి డి పోచం, మండల ప్రత్యేక అధికారి రాంపతి, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డ్ ఇవ్వలేదు మంత్రి శ్రీధర్ బాబు

బీఆర్ఎస్ నేతలు పేదలకు ఇచ్చే రేషన్ కార్డుల పంపిణీని అడ్డుకునే కుట్ర

కాంగ్రెస్ నేతల తిరుగుబాటుతో తోక ముడిచిన మాజీమంత్రి అనుచరులు

మల్లాపూర్ కన్వెన్షన్ లో పేదలకు సన్నబియ్యంతో బువ్వ పెట్టిన కేఎల్ఆర్



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం మల్లాపూర్ వై ఏ ఆర్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించేటువంటి పేదలకు ఇచ్చే రేషన్ కార్డుల పంపిణీలో కార్యక్రమంల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ. గత ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలను ప్రభుత్వ కార్యక్రమాలకు రాకుండా హౌస్ అరెస్టులు చేసిన సంగతి మాజీ మంత్రి సబిత మరిచిపోయినట్లుందని ఎద్దేవా చేశారు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. మహేశ్వరం నియోజకవర్గంలో 12 వేల నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మల్లాపూర్ వై ఏ ఆర్ కన్వెన్షన్ హాల్ లో ప్రారంభించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన లబ్దిదారులకు మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రేషన్ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి అనుచరులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో గందరగోళం కాసేపు సృష్టించారు.ప్రతీగా కేఎల్ఆర్ జిందాబాద్. సబిత గోబ్యాక్ అంటూ కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేశారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు వెనుదిరిఎన్ని అడ్డంకులు ప్రతిపక్షాలు సృష్టించినా. పేదలకు ఇచ్చిన హామీలు, రేషన్ కార్డుల పంపిణీని కచ్చితంగా కొనసాగించి తీరుతామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రజాపాలనలో పేదలకు రెండేళ్లలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వటం సంతోషం అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో 10 ఏళ్లు ఎదురు చూసినా పేదలకు ఒక్క సంక్షేమ పథకం అందలేదని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటే పేద ప్రజలు బీఆర్ఎస్ నాయకులపై తిరగబడే పరిస్థితి వస్తుందని లక్ష్మారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేషన్ కార్డుల లబ్దిదారులు, ఇందిరమ్మ కమిటీలు, జిల్లా ఉన్నతాధికారులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువ నేత యుగంధర్ కి ధన్యవాదాలు




**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరంలోని 46 వ డివిజన్ లో జూబ్లీ పుర ప్రభుత్వ పాఠశాల యందు గతంలో ఉన్న నీటి బోరు పాడైపోయి నీటి సౌకర్యం లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను స్కూల్ యాజమాన్యం ద్వారా తెలుసుకుని, ఆ యొక్క సమస్యను యువ నాయకుడు తుమ్మల యుగంధర్ దృష్టికి తీసుకువెళ్లగా,, వెంటనే స్పందించిన యువనేత .ఈ రోజు కే ఎం సి కమిషనర్ ద్వారా 46 డివిజన్లోని జూబ్లీ పుర స్కూల్ ( రామాలయం సెంటర్) నందు సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్, 46 వ డివిజన్ కార్పొరేటర్,కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు తుపాకుల మధు, స్థానిక కాంగ్రెస్ నాయకులు దయ్యాల నాగేశ్వరరావు,మరాఠీ బీరేశ్, , మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొబ్బరికాయ కొట్టి , పూజా కార్యక్రమం నిర్వహించి బోరు వేయడం జరిగింది. ఈ సందర్భంగా మా స్కూల్ సమస్య తెలుసుకుని రెండు, మూడు రోజుల్లోనే పరిష్కరించిన యుగంధర్ కి డివిజన్ ప్రజల, స్కూల్ యాజమాన్యం పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఖమ్మం నియోజక వర్గం లో ఏ ప్రాంతం లోనైన సమస్య ఉన్నది అని తెలిసిన వెంటనే స్పందిస్తూ , సమస్యను పరిష్కరిస్తున్న యుగంధర్ కి ప్రత్యేక ధన్యవాదములు., తండ్రికి తగ్గ తనయుడుగా వర్ధిల్లుతున్న యుగంధర్ ప్రజల మౌలిక సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టడం చాలా ఆనందకరం. జై తుమ్మల-జై జై తుమ్మల.

# జలహక్కులపై ఉమ్మడి కుట్రలు



అరువై ఏండ్ల పాటు ఉమ్మడి పాలకులు నీళ్లు ఇవ్వకనే తెలంగాణ వాకిలి పొక్కిలైంది. తలాపున పారే కృష్ణా, గోదావరి నీళు తెలంగాణ బీళ్లను తడపకుండా, ఈ గడ్డపై నిలవకుండా.. పడ్డ చినుకు పడ్డట్టుగా తరలించుకుపోయిన కుట్రల ఫలితంగానే తెలంగాణ వలసబాట పట్టింది. కరువుకు.. రైతన్నల ఆత్మహత్యలకు నెలవైంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల్లో నదీజలాల హక్కులు ప్రధానంగా నిలిచాయి. ఉద్యమనేత కేసీఆర్ సారథ్యంలో సీమాంధ్ర పాలకుల జల కుట్రలను బట్టబయలు చేసి, కాలరాయబడిన హక్కులను అవిశ్రాంత పోరాటంతో తెలంగాణ తిరిగి సాధించుకున్నది. చెరువుల పూడిక తీసుకున్నది. మూలకుపడ్డ ప్రాజెక్టులను పట్టాలెక్కించింది. కృష్ణమ్మ, గోదారమ్మను ఒడిసిపట్టింది. మొత్తంగా పదేండ్ల స్వరాష్ట్రంలో జల ఫలాలను తెలంగాణ పల్లె అనుభవించింది. నీటి వాటాలను పూర్తిగా వినియోగించుకునే ప్రణాళికలను సిద్ధం చేసుకున్నది. రాష్ట్రం ప్రగతిపథంలో పరుగులు తీస్తున్న వేళ మళ్లీ ఇప్పుడు ఉమ్మడి కుట్రలకు తెరలేచింది. తెలంగాణ జల హక్కులను కబళించే పన్నాగాలకు పదునెక్కింది. దాని పేరే పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు. సూత్రధారి ఏపీ సీఎం చంద్రబాబు, పాత్రధారి కేంద్రంలోని బీజేపీ. ప్రేక్షకుడు రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు సారథి రేవంత్‌రెడ్డి. 'ఏపీ అన్నింటికన్న దిగువనున్న రాష్ట్రం. ఏటా సముద్రంలోకి 3 వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయి. అందులో నుంచి 200 టీఎంసీల వరద జలాలనే బనకచర్లకు మళ్లించి రాయలసీమకు అందిస్తాం.' ఇదీ ఏపీ చెప్తున్న మాట. కానీ, వరద ఎక్కడి నుంచి వస్తున్నది? ఎందుకు పోతున్నది? మళ్లింపు వల్ల వచ్చే నష్టమేంటి? అన్నవే అసలు ప్రశ్నలు. మొదటగా వరద ఎక్కడిదో తెలుసుకుందాం. బచావత్ ట్రిబ్యునల్ గోదావరి బేసిన్‌ను 12 సబ్‌బేసిన్లుగా విభజించింది. ఆ తర్వాత 75 శాతం డిపెండబులిటీ అంటే కనీసం నాలుగేండ్లలో మూడేండ్ల పాటు కచ్చితంగా వచ్చే వరద ప్రవాహాలు. ఆ ప్రకారం గోదావరిలో ఏటా ఎంత నీరు అందుబాటులో ఉంటుందో లెక్కగట్టింది. ఆ జలాలన్నింటినీ బేసిన్‌లోని ఉమ్మడి ఏపీతో పాటు, పూర్వ మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, కర్ణాటక రాష్ట్రాలకు వాటి వాటి పరీవాహక ప్రాంతం ఆధారంగా పంపిణీ చేసింది. 2023లో సీడబ్ల్యూసీ (కేంద్ర జలసంఘం) గోదావరిలో ఎంత నీరుందనే దానిపై అధ్యయనం చేసింది. ఆ గణాంకాలు తేల్చిందేమంటే 75 శాతం డిపెండబులిటీపై గోదావరిలో నీటిలభ్యత 3,396.9 టీఎంసీలు.

50 ఏండ్ల సగటు నీటి లభ్యత 4,535.1 టీఎంసీలు. ఈ లెక్కన మిగులుతున్నది 1138.2 టీఎంసీలు. వాస్తవంగా ఇది మిగులు కాదు. ఇవి బేసిన్‌లోని రాష్ట్రాలు వినియోగించుకోని నికరజలాలే. ఉమ్మడి ఏపీకి ట్రిబ్యునల్ 1,486 టీఎంసీలను కేటాయించింది. అందులో తెలంగాణ వాటా 968 టీఎంసీలు, ఏపీ వాటా 531 టీఎంసీలు. అయితే, రాష్ట్ర ఏర్పాటు నాటికీ తెలంగాణ తన వాటాలో కనీసం 200 టీఎంసీలను కూడా వినియోగించుకోని దుస్థితి. అలాగే ఛత్తీస్‌గఢ్ కూడా తన వాటా 400 టీఎంసీలను ఇప్పటికీ వినియోగించుకోవడం లేదు. మహారాష్ట్ర కూడా అంతే. అందుకే గోదావరిలో వరద కనిపిస్తున్నది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ నీటి నిల్వ సామర్థ్యం పెంచుకున్నది. కాళేశ్వరం ద్వారానే 141 టీఎంసీల రిజర్వ్ కెపాసిటీ పెరుగగా, 400 టీఎంసీలకు పైగా వినియోగించుకునే వ్యవస్థలను ఏర్పాటుచేసుకుంది. ఇవికాకుండా సమ్మక్కసాగర్ 44, సీతమ్మసాగర్ 67 టీఎంసీలు మొత్తంగా నికర వాటాలో 824 టీఎంసీలను వినియోగించుకునేలా ప్రణాళికలను సిద్ధం చేసింది. భవిష్యత్తు అవసరాల కోసం ఒక 144 టీఎంసీలను రిజర్వ్ చేసి పెట్టుకున్నది. ఛత్తీస్‌గఢ్ కూడా ఇటీవల సుబోధ్‌ఘాట్ ద్వారా 90 టీఎంసీలు, మహానది-ఇంద్రావతి లింక్ ద్వారా 150 టీఎంసీలను వినియోగించుకునేలా ప్రాజెక్టులను రూపకల్పన చేసుకున్నది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఈ ప్రాజెక్టులన్నింటి ద్వారా నీటి వినియోగం పెరిగితే ఆ మేరకు జలాలు దిగువకు పోవన్నది కండ్లముందు కనబడుతున్న సత్యం. వరద మాటున ఏపీ జలాల వినియోగానికి అంగీకరిస్తే తెలంగాణకే కాదు, బేసిన్‌లోని అన్ని రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీనే కండ్లముందు కనబడుతున్న సజీవ సాక్ష్యం. రేపటి రోజున బనకచర్ల కూడా మరో పోతిరెడ్డిపాడులా మారుతుంది. బనకచర్ల ద్వారా ఒక్క గోదావరినే కాదు, కృష్ణా జలాలను కబళించేందుకు ఏపీ ప్రణాళికను సిద్ధం చేసుకున్నది. సాగర్ కుడికాలువ 80 కిమీ వద్ద బొల్లాపల్లి రిజర్వాయర్‌ను కట్టనున్నది.

బనకచర్ల ద్వారా ఇటు గోదావరి, అటు కృష్ణా జలాలు తెలంగాణకు దక్కకుండాపోయే ప్రమాదం ఉన్నది. అదీగాక ఏపీ ఇప్పటికే గోదావరి ట్రిబ్యునల్ కోసం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. రేపటి రోజున అది ఏర్పడితే బనకచర్లకు చట్టబద్ధత వచ్చే ప్రమాదం ఉంటది. అదే జరిగితే తెలంగాణ వాటాకు గండిపడే ప్రమాదం ఉన్నది. ఎఎందుకంటే ట్రిబ్యునల్ ఎప్పుడైనా ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్‌డ్ అనే సూత్రాన్ని పాటిస్తుంది. అప్పటికే నిర్మించిన ప్రాజెక్టులకే నీటి కేటాయింపుల్లో ప్రాధాన్యం ఇస్తుంది. దీనికి సాగర్ కింద కృష్ణా డెల్టాకు కేటాయించిన 180 టీఎంసీలే నిదర్శనం. వరదజలాలు పుష్కలంగా ఉన్నప్పుడు తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వకూడదని గతంలో ఏపీ ఎందుకు అడ్డుకున్నది? కారణం సుస్పష్టం. తెలంగాణకు నదీజలాలు దక్కకూడదు. నాడైనా, నేడైనా ఏపీదీ అదే కుట్ర. గోదావరిలో మిగులు జలాలు లేనే లేవు. బనకచర్ల వద్దంటూ కేంద్ర సంస్థలే ముక్తకంఠంతో తెగేసి చెప్తున్నాయి. అయినా వాటిని పట్టించుకోకుండా ఏపీకి కేంద్రం దన్నుగా నిలుస్తున్నది. ఈ కుట్రలకు సీఎం రేవంత్ సహకరిస్తున్నారు. ఇంత జరుగుతున్నా తెలంగాణకు చెందిన 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది బీజేపీ ఎంపీలు, ఆ రెండు పార్టీలకు చెందిన ఇతర ప్రజాప్రతినిధులు ఒక్కరూ గొంతు విప్పకపోవడం విషాదం. తెలంగాణ జల హక్కులను ప్రశ్నించకుండా పెదవులు మూసుకోవడం దారుణం. ఈ కుట్రలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ తెలంగాణ నీటిహక్కుల కోసం నిలదీస్తున్నది బీఆర్ఎస్ ఒక్కటే. ఉద్యమనేతగా కేసీఆర్ ఆనాడు కృష్ణా జలాల కోసం యుద్ధమే చేశారు. పోతిరెడ్డిపాడు అక్రమ విస్తరణకు వ్యతిరేకంగా గులాబీ నేతలు పదవులను త్యాగం చేశారు. కంఠ నరాలు చిట్లిపోయేలా గర్జించారు. పేగులు తెగుతున్నా కొట్లాడారు. విలీనం వల్ల కోల్పోయిన జల హక్కులను సెక్షన్-3 సాధించడం ద్వారా తెలంగాణకు తిరిగి దక్కేలా చేశారు కేసీఆర్. ప్రాజెక్టులను పూర్తిచేశారు. జల ఫలాలను అందించారు. ఇప్పుడు బనకచర్లపైనా గర్జిస్తున్నది కేసీఆర్ సారథ్యంలోని ఆ బీఆర్ఎస్ సైన్యమే. జల కుట్రలను నిలదీస్తున్న తీరే అందుకు నిదర్శనం. ఏపీ, కేంద్రం, రేవంత్ సర్కార్లకు ఎదురొడ్డి పోరాడుతున్నది కేసీఆర్ ఆశయసాధకులే. నాడైనా, నేడైనా, రేపైనా తెలంగాణ జల హక్కులను కాపాడేది, అందుకోసం బరిగీసి కొట్లాడేది ఒక్క బీఆరెస్సే. ఒక్క కేసీఆరే.

# తండ్రికి రాహుల్ ఘన

సరిగా 40 ఏండ్ల క్రితం నాటి విషయం గుర్తుకువస్తున్నది. అది 1985వ సంవత్సరం. ప్రస్తుత కాంగ్రెస్ నాయకుడైన రాహుల్‌గాంధీ తండ్రి రాజీవ్‌గాంధీ అప్పుడు దేశానికి ప్రధానమంత్రి. దురదృష్టవశాత్తు ఇతరుల కారణంగా బోఫోర్స్ కేసులో ఇరుక్కుని పదవిని కోల్పోయారు తప్ప అది ఆయన పూనిక వల్ల జరిగిన అవినీతి కాదు. కాకపోతే వారిని కాపాడజూశారు. యథాతథంగా తను ఉత్తముడే గాక, మంచి పనులు, తనకన్న ముందటి ప్రధానుల కన్న భిన్నమైన పనులు దేశం కోసం కొన్ని చేశారు. అందుకు చాలా ప్రశంసలు కూడా పొందారు. అటువంటి మంచి పనులలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ఒకటి. ఆ విషయాన్ని ఇప్పుడు ఆయన కుమారుడు రాహుల్‌గాంధీకి గుర్తుచేయవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ చట్టం గురించి రాహుల్‌గాంధీకి తెలియదని కాదు. 1970లో జన్మించిన ఆయనకు, ఆ చట్టాన్ని 1985లో చేసినప్పుడు 15 సంవత్సరాల వయసు. కనుక, విషయం తెలియకపోయే అవకాశం లేదు. అంతకు 18 ఏండ్ల క్రితం 1967లో హర్యానాలో గయాలాల్ అనే ఎమ్మెల్యే కేవలం రెండు వారాలలో మూడుసార్లు పార్టీలు మారడంతో 'ఆయారాం, గయారాం' అనే ఈసడింపు మాట వాడుకలోకి రావడం, అధికారం కోసం సభ్యుల పార్టీ ఫిరాయింపులు, తమ అధికారాన్ని కాపాడుకునేందుకు రాజకీయ పార్టీలు దానిని ప్రోత్సహించడం, ఆ క్రమంలో పదవీ ప్రలోభాలు, ధన ప్రలోభాలు విచ్చలవిడిగా మారిన నేపథ్యంలో, రాజీవ్‌గాంధీ ఆ చట్టం చేశారు. కనుకనే ఆయనకు దేశవిదేశాలలో కూడా ప్రశంసలు లభించాయి. ఇదంతా కూడా రాహుల్‌గాంధీకి, ఆయన తల్లి సోనియాగాంధీకి పూర్తిగా తెలిసి ఉంటుందనే భావించాలి. ఆ చట్టాన్ని తర్వాత కాలంలో అదే కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు భ్రష్టు పట్టించాయన్నది వేరే విషయం.

అంతమాత్రాన రాజీవ్‌గాంధీ పేరు చరిత్రలో చెరిగిపోదు. కాకపోతే, తను చేసిన మంచిని భంగపరిచిన పార్టీలలో కాంగ్రెస్ పేరు కూడా కనిపిస్తుంది. అటువంటి రాజీవ్‌గాంధీ 1991లో హత్యకు గురైన తర్వాత 36 సంవత్సరాలకు ఆయన ఏకైక కుమారుడు, రాజకీయ వారసుడు అయిన రాహుల్‌గాంధీ, తన తండ్రి వారసత్వానికి అర్పిస్తున్న ఘనమైన నివాళిని గమనించినప్పుడు, ఆశ్చర్యం కలుగుతుంది. పార్టీలో అంతర్గతంగా కొంత వ్యతిరేకత ఉండి, తొందరపాటు తగదన్న సూచనలు వచ్చినప్పటికీ వాటిని తోసిపుచ్చి, ప్రజాస్వామ్యం కోసం, పార్లమెంటరీ వ్యవస్థ కోసం 52వ రాజ్యాంగ సవరణను చేయడమే గాక, దానిని రాజ్యాంగపు 10వ షెడ్యూలులో చేర్చిన ఆ తండ్రి ఎక్కడ? ఈ కుమారుడు ఎక్కడ? అనే ప్రశ్న ముందుకు వస్తుంది. అనగా, ఏ 'ఆయారాం గయారాం' సంస్కృతికి వ్యతిరేకంగానైతే తండ్రి ఆ నాటి చట్టం చేశారో, అదే సంస్కృతితో లాభపడేందుకు, అధికార ప్రయోజనాలు పొందేందుకు కుమారుడు తిరిగి అదే మార్గాన్ని అనుసరిస్తున్నారన్న మాట. ఆత్మలు, ఆకాశం నుంచి చూడటాలు అనే మాటలను నమ్మనక్కరలేదు గాని, ఆ చట్టం వల్ల రాజీవ్‌గాంధీ చరిత్రలో నిలిచిపోయారని పైన అనుకున్నాము గనుక, తను ఆ చరిత్ర పుటలలోంచి వర్తమానంలోకి తొంగిచూసే పక్షంలో ఆయన మనసు తప్పక క్షోభించగలదని చెప్పవచ్చు. రాహుల్‌గాంధీ పతనపు తీరు కూడా ఆ తర్వాతి పుటలలో ఎక్కడో నమోదవుతుంది గనుక, ఇరువురి మధ్య వ్యత్యాసమేమిటో భావి తరాలు తెలుసుకొని వివేచించగలవు. విశేషమేమంటే, తండ్రి చేసిన సవరణను చేర్చి ఉన్న రాజ్యాంగం ప్రతినే పట్టుకొని తిరుగుతున్నారు ఆ కుమారుడు.

ప్రస్తుతపు తెలంగాణ ఎమ్మెల్యేల ఫిరాయింపు ఉదంతంలో అర్థంకాని మిస్టరీ ఏమీ లేదు. న్యాయశాస్త్ర కోవిదులకు, దేశ అత్యున్నత న్యాయస్థానపు న్యాయమూర్తులకు బోధపడని న్యాయపరమైన చిక్కుముడులేమీ అందులో లేవు. కావాలంటే ఇరుపక్షాల న్యాయవాదదురంధరులు, అంతిమంగా తమ తీర్పులో న్యాయమూర్తులు సంక్లిష్టమైన వివరణలను ఎన్నయినా ఇవ్వవచ్చు. వాటన్నింటిని జాగ్రత్తగా, ఓపికగా చదివితే మనకు బోధపడే విషయాలు తప్పకుండా ఎన్నయినా ఉంటాయి.



కానీ, మొత్తం ఉదంతపు పిండితార్థాన్ని ఏ సామాన్యుడైనా రెండు ముక్కలలో సులభమైన భాషలో చెప్పగలడు. అది ఈ విధంగా ఉంటుంది: బీఆర్ఎస్ పక్షాన అసెంబ్లీకి ఎన్నికైనవారిలో 10 మంది ఏదో ఆశించి కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్‌ను బలహీనపరచాలని వారికి ఏవో ఆశలు చూపి చేర్చుకున్నది. ఆ పని పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టానికి వ్యతిరేకమని చేరినవారికి, చేర్చుకున్నవారికి కూడా తెలుసు. ఆ చట్టాన్ని కచ్చితంగా వర్తింపజేస్తే తమ సభ్యత్వాలు రద్దవుతాయని తెలుసు. అయినప్పటికీ రకరకాల ఉపాయాలతో అట్లా జరగకుండా ఉండేందుకు ఛప్పన్నారు ప్రయత్నాలు చేస్తున్నారు. చమత్కారపు వాదనలు చేస్తున్నారు. కాంగ్రెస్ కూడా. బయట రాజకీయంగా చేసే ఎదురువాదనలు ఒకటి కాగా, స్పీకర్ త్వరగా నిర్ణయించడానికి వీలుకాని పరిస్థితులు సృష్టించడం మరొకటి. ఇక కింది కోర్టులు, పై కోర్టులు, ఇంకా పై కోర్టులలో వీలైనంత సాగదీస్తూపోవడం ఇంకొకటి. చివరకు, సుప్రీంకోర్టు జూలై 31న తన తుది తీర్పులో వ్యాఖ్యానించినట్లు, ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగిసే వరకు విషయం సాగుతుండటం. 'ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్' అన్నట్లుగా విషయం ముగియడం. రాజీవ్‌గాంధీ ప్రభుత్వం చట్టం చేసిన తర్వాత ఈ 40 సంవత్సరాలలో కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు ఈ పని చేశాయి. కానీ, కాంగ్రెస్ పార్టీ తన నాయకుడి ఆదర్శాన్ని నిలిపిందెక్కడ, ఆయనకు నివాళిని అర్పించిందెక్కడ అనేది ప్రశ్న. సూటిగా చెప్పాలంటే ఆయనకు వెన్నుపోటు పొడుస్తున్నారు. ఇదే ప్రశ్న రాహుల్‌గాంధీకి కాంగ్రెస్ నాయకుడిగానే గాక, రాజీవ్‌గాంధీ కుమారుడిగా ఎదురవుతున్నది. ఇంకా చెప్పాలంటే రాజీవ్ భార్యగా సోనియాగాంధీకి కూడా. చట్టం జరిగినప్పుడు రాహుల్ ఇంకా యుక్త వయస్కుడు కాలేదని మినహాయింపు ఇవ్వదలచినా, అది ఆమెకు వర్తించదు. ఇప్పుడు ఇద్దరికీ వర్తించదు. ఆ పని ఇతరులు చేశారు గనుక తామూ చేస్తామనడం టక్కరి వాదన అవుతుంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక విధానంలో అనేక విషయాలు ఇమిడి ఉన్నాయి. ప్రజాస్వామ్యం, పార్లమెంటరీ నియమనిబంధనలు, రాజకీయంతోపాటు నైతిక విలువలు కూడా. ఆ విలువలు తమను ఎన్నుకున్న ప్రజల పట్ల కూడా. ఒకవేళ ఫిరాయింపులు ప్రలోభాల కారణంగానైతే చట్టపరమైన అంశాలు సైతం వస్తాయి.

చట్టం చేయబూనినప్పుడు రాజీవ్‌గాంధీ ఏమేమి చర్చలు చేసి ఉంటారో మనకు తెలియదు గానీ, ఇవన్నీ అనివార్యంగా ప్రస్తావనకు వచ్చి ఉంటాయి. వీటిలో వ్యక్తిగత నైతికతలు, రాజకీయ నైతికతలు, తమ ప్రజల పట్ల నైతికతలు అనే మూడూ ఉంటాయి. వాస్తవానికి ప్రజాస్వామ్యంలో తక్కిన అన్నింటికన్న ఈ మూడు విధాలైన నైతికతలే ముఖ్యమైనవి. అందుకే గాంధీజీ స్వాతంత్ర్యోద్యమ క్రమంలో, స్వాతంత్ర్యానంతరం కూడా పాటించవలసిన విషయాలలో అన్నింటికన్న నైతికతలు ప్రధానమన్నారు. గాంధీ కుటుంబానికి గల ఆ పేరుతో గాంధీజీకి ఏ సంబంధం లేదని తెలిసిందే. ఇందిరాగాంధీ భర్త ఫిరోజ్‌గాంధీ అయినందున ఆ ఇంటి పేరు వచ్చింది. అయినప్పటికీ, ఆ పేరు ఉన్నందుకైనా వారు తగిన నైతికతలను పాటించడం మంచిది. అందులోనూ రాజీవ్‌గాంధీ అందుకు అనుగుణమైన చర్యను ఫిరాయింపుల విషయంలో తీసుకున్నందుకు. తెలంగాణ ఫిరాయింపులకు సంబంధించి రాహుల్‌గాంధీ కాని, సోనియాగాంధీ కాని ఎటువంటి నీతినిజాయితీలు చూపుతున్నట్లు లేదు. పరిస్థితిని సరిదిద్దడం అంతకన్న లేదు. రాష్ట్ర నాయకత్వానికి ఏ విధంగానైతే రాజకీయ ప్రయోజనాలు తప్ప మరేమీ అక్కరలేదో, వారిద్దరికి కూడా అదే పరమావధి అని భావించాలి. రాజీవ్‌గాంధీకి అదే తగిన నివాళి అన్నది వారి ఆలోచనగా తోస్తున్నది. అందుకు వారిని నిందించలేమేమో కూడా. ఒకప్పుడు మొత్తం దేశాన్ని ఏకచ్ఛత్రాధిపత్యంగా పాలించిన పార్టీ ఇప్పుడు ఏ స్థితిలో ఉన్నదో రాయడం కూడా అనవసరం. భవిష్యత్తు సైతం ఆశాజనకంగా లేదు. రాహుల్‌గాంధీ వంటి బలహీనుని నాయకత్వాన, కనీసం ప్రస్తుత బలం నిలబడినా గొప్ప విషయమే అవుతుంది. అందువల్ల నైతికతలు పనిచేయవు మరి. రాజీవ్ ఆత్మ అశాంతికి గురైతే వారు చేయగలిగిందీ లేదు. ఇదంతా అట్లుంచి, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌కు సుప్రీంకోర్టు విధించిన మూడు నెలల గడువు నాటికి ఏమి జరగవచ్చునన్నది ఉత్కంఠగా మారింది. నిర్ణయమైతే జరగాలి. కానీ, అది సభ్యులను అనర్హులుగా ప్రకటించేది అవుతుందా? అటువంటి నిర్ణయం కోర్టు తీర్పులో లేదు, అసెంబ్లీ నిర్ణయం ఆ విధంగా ఉండాలనే నిర్దేశమూ లేదు గనుక ఏమి కావచ్చు? తీర్పులకు నిర్వచనాలు చిత్రవిచిత్రంగా ఉంటాయి. అంతిమంగా విషయం, మళ్లీ న్యాయమూర్తులే సూచించినట్లు, పార్లమెంటు పరిధిలో అన్నీ స్పష్టంగా చట్టం చేయవలసినదిగా మిగులుతుందా? ఈలోగా పరిష్కారం లభించాలంటే జరగవలసింది సోనియా, రాహుల్‌గాంధీలు రాజీవ్‌గాంధీ స్ఫూర్తిని ఆవాహన చేసుకొని పది మంది సభ్యత్వాలను రద్దు చేయడమే.

## మంగపేట ఉన్నత పాఠశాలలో టై, బెల్ట్ మరియు ఐడీ కార్డుల పంపిణీ

**విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసిన ముప్పిడి సుస్మిత రెడ్డి, వై జయంత్ రెడ్డి దంపతులు.**




**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** మంగపేట ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేనక ఆధ్వర్యంలో విద్యార్థులకు టై, బెల్ట్ , ఐడీ కార్డుల పంపిణీ జరిగింది. ప్రవాస భారతీయులు అయిన ముప్పిడి సుష్మిత రెడ్డి, వై జయంత్ రెడ్డి దంపతులు తన జన్మ దినం సందర్భంగా విద్యార్థులకు దాదాపు 20000/- విలువైన టై,బెల్ట్ మరియు ఐడీ కార్డులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సుష్మిత రెడ్డి మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు సేవ చేయడంతన అదృష్టం అని పేర్కొన్నారు.విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థాయి కి ఎదగాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా సుష్మిత రెడ్డి తండ్రి అయిన ఎడవెల్లి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, వార్షికపరీక్షల్లో ప్రథమ స్థానంలో ఉన్న వారికి 1000/హ, ద్వితీయ స్థానం లో ఉన్నవారికి 500/- బహుమతి ఇవ్వడం జరుగుతుందని ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఇట్టి విరాళం అందించడానికి సహాయం చేసిన వేలూరి నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం నూతన విద్యార్థులకు కూడా టై,బెల్ట్ మరియు ఐడీ కార్డ్స్ అందించడం జరుగుతుందని టీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విరాళం అందించిన సుష్మిత రెడ్డి దంపతులకు ,దామోదర్ రెడ్డి గార్లకు,విరాళం అందించడం లో సహకారం అందించిన నారాయణ రెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలియ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రాంతి,చంద్రశేఖర్, నాగేందర్,నాగేశ్వర్రావు, అనంతరావు,నాగేందర్, సతీష్ ,పూర్ణ తదితరులు పాల్గొన్నారు.


## పైపు లీకేజీలను పట్టించుకోని గ్రామ కార్యదర్శి





**అక్షరవిజేత కురవి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామపంచాయతీ పరిధిలో బంచరాయితండ గ్రామంలోకి వెళ్లే రహదారి ఎంట్రీ లోనే బంచరాయితండ బొడ్రాయి గల్లీలో రోడ్డు పక్కన పైపు లీకేజీలు,బంచరాయితండ గ్రామ పంచాయతీ పైప్ లీకేజీలలో కోరుకుపోయి ఉన్నా కూడా గ్రామ కార్యదర్శి పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.పైపు లీకేజీలు అయినా కూడా పైపులలో నీళ్లు వచ్చినప్పుడు ఆ యొక్క నీళ్లు పైకి వచ్చి అంత బురదమయంగా మారుతుంది.లీకేజ్ పై నుండి వాహనాలు వెళ్లి పైకొచ్చిన నీరు అంతా బురద బురద అయిన తరువాత ఆ పైపులో నీళ్లు ఆగిపోయిన తరువాత పగిలిన పైపులో బురద నీరు వెళ్లిపోయి ఆ యొక్క నీళ్లు నల్లాల రూపంలో గాబులల్లో హౌస్లలో రావడం వల్ల గ్రామ ప్రజలకు గజ్జి దురద తామర గోకుడు కలరా లాంటి విష జరాలతో ఇబ్బందులు పడుతున్నారు.గ్రామ కార్యదర్శికు పైపు లీకేజీలు ఉన్నాయని వాటి సమస్యలను పరిష్కరించమని పలుమార్లు మొరపెట్టుకున్న పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్యదర్శి పైపు లీకేజ్ అయినయి అంటే మరి నేనేం చేయను బిల్లులు రాని దానికి అనేసి చేతులు దులుపుకుంటున్నారు.రాగానే ఇంటి పన్నులు వసూలు చేసిన కార్యదర్శి గ్రామపంచాయతీలో ఫండు లేదు దేనితో చేయాలి నేను పని అని చేతులు దులుపుకుంటున్నారు.తక్షణమే పై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## దంపతులకు గ్రీన్ కార్డు రూల్స్ మరింత కఠినం.. ట్రంప్ సర్కారు నిర్ణయం



గ్రీన్‌కార్డు నిబంధనలను అమెరికా మరింత కఠినతరం చేసింది. కుటుంబం, మరీ ముఖ్యంగా వివాహం ఆధారంగా దాఖలయ్యే వలసదారుల దరఖాస్తులను మరింత కట్టుదిట్టంగా పరిశీలించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన విధానాలను యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) విడుదల చేసింది. చట్టబద్ధ శాశ్వత నివాసం (గ్రీన్ కార్డు) కోసం గతంలో సమర్పించిన, కొత్తగా సమర్పించే దరఖాస్తులకు ఈ మార్గదర్శకాలు వర్తిస్తాయి.

**ఏమిటి ఈ నిబంధనలు?**

దంపతులు తమ మధ్య వైవాహిక బంధం నిజమైనదేనని నిరూపించుకునేందుకు ఉమ్మడి ఆర్థిక రికార్డులను సమర్పించాలి. బ్యాంకు ఖాతాలు, యుటిలిటీ బిల్స్‌లో వారి పేర్లు ఉండాలి. దంపతులిద్దరూ కలిసి ఉన్న ఫొటోలను సమర్పించాలి. బంధుమిత్రుల నుంచి వచ్చే వ్యక్తిగత వ్యాఖ్యలు లేదా లేఖలను అందజేయాలి. సేమ్ స్పాన్సర్ లేదా అప్లికెంట్ గతంలో ఇలాంటి దరఖాస్తులు చేశారేమో కూడా యూఎస్‌సీఐఎస్ పరిశీలించవచ్చు. దంపతుల వివాహం చెల్లుబాటును మదింపు చేయడం కోసం వారిద్దరికీ తరచూ వ్యక్తిగతంగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు.

# వంకాయలను తరచూ తింటే ఇన్ని లాభాలు ఉన్నాయా..? తెలిస్తే వెంటనే తినడం ప్రారంభిస్తారు..!



మనకు అందుబాటులో ఉండే అనేక రకాల కూరగాయల్లో వంకాయలు కూడా ఒకటి. వంకాయలతో ఏ కూర చేసినా చాలా రుచిగా ఉంటుంది. వంకాయల్లో మనకు పలు రకాల కాయలు అందుబాటులో ఉన్నాయి. సాంకేతికంగా చెప్పాలంటే వంకాయలు పండ్ల జాబితాకు చెందుతాయి. కానీ వీటిని మనం కూరగాయల్లా ఉపయోగిస్తున్నాం. అయితే వంకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వంకాయలను తింటే అనేక పోషకాలు లభిస్తాయి. పలు వ్యాధులను సైతం నయం చేసుకోవచ్చు. వంకాయల్లో మాంగనీస్ అధికంగా ఉంటుంది. ఇది ఎముకల సాంద్రతను పెంచుతుంది. ఎముకల నిర్మాణానికి సహాయం చేస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. పిండిపదార్థాలను సరిగ్గా జీర్ణం చేసేందుకు పనిచేస్తుంది. కొలెస్ట్రాల్, షుగర్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుతుంది.

**నాడీ మండల వ్యవస్థకు..**

వంకాయల్లో ఫోలేట్ (విటమిన్ బి9) అధికంగా ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి దోహదపడుతుంది. గర్భంతో ఉన్న మహిళలకు ఈ పోషక పదార్థం ఎంతగానో మేలు చేస్తుంది. పుట్టబోయే పిల్లల్లో లోపాలు రాకుండా ఉంటాయి. వంకాయల్లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది ఎలక్ట్రోలైట్‌గా పనిచేస్తుంది. శరీరంలో ద్రవాలను సమతుల్యంలో ఉంచుతుంది. దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. అలాగే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. కండరాల పనితీరు మెరుగు పడుతుంది. వంకాయల్లో విటమిన్లు కె, సి అధికంగా ఉంటాయి. ఇవి మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి.

**చర్మ సంరక్షణకు..**

వంకాయల్లో ఆంథో సయనిన్స్ ఉంటాయి. అందుకనే ఈ కాయలు పర్పుల్ రంగులో ఉంటాయి. నాసునిన్ అనే సమ్మేళనం కూడా వీటిల్లో ఉంటుంది. వంకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీర కణజాలం డ్యామేజ్ అవకుండా రక్షిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీని వల్ల చర్మ కణజాలం సురక్షితంగా ఉంటుంది. చర్మంపై ఉండే ముడతలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. వంకాయల్లో ఉండే ఆంథో సయనిన్స్ యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి శరీరంలో తీవ్రమైన వాపులను సైతం తగ్గిస్తాయి. కనుక ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..**

వంకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా వీటిని తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. వంకాయలను తరచూ తింటే పొటాషియం లభించి శరీరంలో సోడియం స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. దీంతో బీపీ అదుపులోకి వస్తుంది. హైబీపీ ఉన్నవారికి ఈ కాయలు ఎంతగానో మేలు చేస్తాయి. వంకాయల్లో క్యాలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. పొట్ట నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

## తుమ్మెద రెక్కల మీద మువ్వన్నెవిల్లుల ఆకాశం



1. ఏ పాలపుంతల్ని దాటొచ్చావో కానిఇంతకుముందెన్నడూ మేమెరుగని పిల్లనగ్రోవులపంటవు నువ్వు. లోకం వెంట లోకాన్ని దించి మాకు పల్లకీలు కట్టించిన మెరుపులచెండువు నువ్వు... మడతలు విప్పుకున్న పద్యాలుగా మమ్ము విప్పార్చిన మొగలీసంపెంగల మహోత్సవానివి కదూ నువ్వు

2. ఆ అనిమేష వీక్షణాల నిండా విరగబూచే తీగ సంపెంగల పందిరి పరిచి ఆ పందిళ్ల నిండా నన్నొక చిన్నిచిన్ని పిట్టలగుంపును చేసి%- తీరొక్కరాగాల కోలాటాలాడించి పాడడమే ఎరుగని నన్నెంత మహాగాయకుణ్ణి చేసి ఆహో.. ఎన్ని కచేరీలు చేయిస్తున్నావో

3. నీ ఆ పెదవి అంచున విరుపులో దోగాడే పసిసిగ్గు వేలవేల కలువరాయళ్లను దూసిపోస్తూ ఆకాశాల్ని అరచేతికందిస్తుంటే కొత్తపాటల్ని కట్టుకుంటూ ఎన్నిసార్లు కొత్తమొదళ్లమైపోతున్నా ఎఇంకేదో వెలితిలో ఈ చిన్నిగుండెల్ని జోలెలుగా పట్టి నీ కనురెప్పలవాకిట భిక్షకులం కావడం ఎంతటి మహదానందంగా ఉందో

4. నువ్వే దేవభాషను మాట్లాడుతుంటావో తెలీదుకానీ నీతో సంభాషించడానికి మా వర్ణమాలనంతా మరచిపోయి లిపికందని ఏదో మధురభాషతో నీతో పోటీపడుతున్నా నీ కేరింతలు, ఉంగా, ఊ లతో దేహాన్నంతా చిత్రభాషగా మలచి చిత్తుగా ఓడించేస్తుంటే మనసును చెంగుపట్టి రోజూ వంద ఓటముల్ని ఎత్తుకోవడానికైనా మేం తయారే.

5. ఈ ప్రపంచమింకా బతికుందనడానికి ఈ నేల ఇంకా నవ్వుతూనే ఉందనడానికి ఈ గాలి ఇంకా కలల తొక్కిసలాటలో పండుతూనే ఉందనడానికి కాలం ఇంకా మమ్మల్ని పలకరిస్తూనే ఉందనడానికి ఒకే ఒక్క నిదర్శనం చివుళ్లుతొడిగే కొత్తలోకాల్ని కుక్కి కుక్కి మోసుకొచ్చిన ను.. వ్వే.. గా.

6. మేమూ, కాలం అదిగో ఆ రైలుపట్టాల్లా ఎప్పుడూ ఎడమెడమే అదిగో అక్కడెక్కడో మలుపులో మా దూరాల్ని బద్ధలుకొడుతున్నట్లున్న ఆ దవ్వుల్లో- ఇప్పటికైతే- మా జుగల్‌బందీకి వేదికా నువ్వే , వాద్యమూ నువ్వే గాత్రమూ నువ్వే, గానమూ నువ్వే ముగింపన్నదే లేని కచేరీ నువ్వే

7. ఇసుకకొండల్లా ఎండకాగుతున్న మమ్మల్ని మళ్లీ నదుల్ని చేసిన చిలుకపాటల చిరుజలపాతం లాంటి నీ జలతారునవ్వులు, నేరుగా చందమామలోంచి రా సెలయేళ్లలో ఈత కొట్టొచ్చిన సమీరాల్లాంట నీ తేనెచూపులు తుంచిపోస్తున్న కాశ్మీరాల్లో తూలీ, సోలీ చుక్కల్ని కోసుకున్న మైకంలో- ఓ కొండపల్లిబొమ్మా.. నీకెంత కవిత్వాన్ని బాకీ పడిపోతున్నానో! -యార్లగడ్డ రాఘవేంద్రరావు.

## కొబ్బరి నీళ్లు ఎన్ని తాగాలి?



కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి మేలని అందరికీ తెలిసిందే. ఎవరికైనా చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా

కొబ్బరి నీళ్లు తాగమని సలహా ఇస్తుంటారు. రోగాలతో ఉన్నవాళ్లకే కాదు ఆరోగ్యంగా ఉన్నవాళ్లకూ ఇందులో ఉండే పోషకాలు అవసరమే. అయితే, అధికంగా పోషకాలు ఉండే కొబ్బరి నీళ్లను ఎన్ని తాగాలి? ఎన్నిసార్లు తాగాలో అవగాహన తక్కువే! పరిమితిని మించితే ఔషధం కూడా వికటిస్తుంది. ఎక్కువ మోతాదులో లవణాలు ఉండే కొబ్బరి నీళ్లను పరిమితంగా తాగడమే మేలని చెబుతున్నారు నిపుణులు. కొందరైతే.. కొబ్బరినీళ్లు లీటర్ బాటిల్ కొని గటగటా తాగేస్తుంటారు. ఇంకొందరు రెండుసార్లు విరామం ఇస్తూ లీటర్ పట్టిస్తారు. అన్నేసి కొబ్బరినీళ్లు తాగితే.. కిడ్నీలు, ఇతర అవయవాలపై భారం పడుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఒకసారి 150-200 మిల్లీలీటర్లు తాగితే సరిపోతుందని సలహా ఇస్తున్నారు. ఆరోగ్యవంతులు వారంలో మూడు నుంచి నాలుగుసార్లు కొబ్బరినీళ్లు తాగొచ్చు. అది కూడా ఉదయం, సాయంత్రాల్లో శారీరక శ్రమ చేసిన తర్వాత లేదా వ్యాయామం ముగించిన తర్వాత కొబ్బరి నీళ్లు తాగడం మేలు! కొబ్బరి నీళ్లలో ఉండే పొటాషియం రక్తపీడనాన్ని నియంత్రణలో ఉంచుతుంది. శరీరానికి కావాల్సిన గ్లూకోజ్‌ను వేగంగా అందిస్తుంది. కాళ్ల తిమ్మిర్లు

## రోజుకు అసలు ఎన్ని కప్పుల గ్రీన్ టీని తాగాలి.. ఏ సమయంలో తాగితే మంచిది..?



ఆరోగ్యంగా ఉండాలని చెప్పి ప్రస్తుతం చాలా మంది గ్రీన్ టీని సేవిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది గ్రీన్ టీని అధికంగా తాగుతుంటారు. చైనా సంప్రదాయ వైద్యంలోనూ గ్రీన్ టీని తాగమని సూచిస్తుంటారు. గ్రీన్ టీలో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. గ్రీన్ టీని రోజూ తాగడం వల్ల పలు వ్యాధులు సైతం నయమవుతాయి. అయితే గ్రీన్ టీ తాగుతాం, బాగానే ఉంటుంది, కానీ రోజుకు ఎన్ని కప్పులు తాగాలి, ఏ సమయంలో తాగాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు పోషకాహార నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. గ్రీన్ టీ అనేది ఎవరి ఆరోగ్య స్థితిని బట్టి వారు తాగాల్సి ఉంటుంది. కొందరు ఎక్కువ కప్పులు తాగినా పెద్దగా ప్రభావం ఉండదు. కొందరు ఒక కప్పు కూడా తాగలేకపోతారు. కనుక అలాంటి వారు గ్రీన్ టీకి దూరంగా ఉండడమే మంచిది.

**3 కప్పుల వరకు..**

సాధారణంగా ఎవరైనా సరే రోజుకు 1 నుంచి 3 కప్పుల వరకు గ్రీన్ టీని తాగవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల గుండె పోటు రాకుండా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. పలు అధ్యయనాలు చెబుతున్న ప్రకారం రోజుకు 3 కప్పుల వరకు గ్రీన్ టీని సేవిస్తుంటే క్యాన్సర్లు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని తేలింది. మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఒక కప్పు గ్రీన్ టీలో సాధారణంగా 50 మిల్లీగ్రాముల వరకు కెఫీన్ ఉంటుంది. అమెరికాకు చెందిన ఎఫ్‌డీఏ చెబుతున్న ప్రకారం ఒక వ్యక్తి రోజుకు 400 మిల్లీగ్రాములకు మించి కెఫీన్‌ను తీసుకోకూడదు. అంటే 8 కప్పుల వరకు గ్రీన్ టీ తాగవచ్చని అర్థం వస్తుంది. కానీ ఒక వ్యక్తి రోజుకు 8 కప్పుల వరకు గ్రీన్ టీని సేవించలేరు. కనుక 3 కప్పులకు పరిమితం చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.


**ఈ సమయంలో అయితే..**

ఇక గ్రీన్ టీని రోజులో ఏ సమయంలో సేవించాలని కూడా చాలా మంది సందేహిస్తుంటారు. గ్రీన్ టీని ఆహారం తినడానికి 1 గంట ముందు లేదా గంట తరువాత తాగాలి. లేదంటే మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్, విటమిన్ సి వంటి పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకోలేదు. కనుక బ్రేక్ ఫాస్ట్ చేశాక గంట సేపు ఆగి తాగితే మంచిది. మధ్యాహ్నం లంచ్ అయ్యాక 1 గంట విరామం ఇచ్చి కూడా తాగవచ్చు. రాత్రి పూట మాత్రం సేవించకూడదు. ఇందులో ఉండే కెఫీన్ కారణంగా నిద్ర పట్టదు. రాత్రి పూట గ్రీన్ టీని తాగితే నిద్రకు ఆటంకం కలుగుతుంది. ఇలా గ్రీన్ టీని తాగితే అనేక లాభాలను పొందవచ్చు. గ్రీన్ టీని తాగడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించి గుండె పోటు, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా చూస్తాయి.

**లాభాలు ఇవే..**

గ్రీన్ టీలో ఉండే కెఫీన్, ఎల్-థియానైన్ అనే అమైనో యాసిడ్ కారణంగా మెదడు ఉత్తేజంగా మారుతుంది. చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. బద్ధకం పోతుంది. నిద్ర మత్తు వదిలిపోతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. గ్రీన్ టీని సేవించడం వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనే ప్రయత్నంలో ఉంటే రోజూ గ్రీన్ టీని తాగుతుంటే ఫలితం ఉంటుంది. గ్రీన్ టీలో పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి.

# సహస్ర వృత్తుల సమస్త చిత్రం




తలచుకోగానే ఎవరైనా కళ్లబడితే వారికి 'నిండు నూరేళ్ళు' అంటాం. అట్లా కాపు రాజయ్యకి నిండు ఆయుర్దాయం నేటికి నిండినదేమీ కాదు, మలిదశ తెలంగాణ ఉద్యమంలోనే వారి యాది సంపూర్ణం. శతాయువు మాత్రమే కాదు, వారు అనునిత్యం చిరంజీవి. అయితే ఇక ముందు వారి మరో అంకం సాగనుంది. అదే ఈ వ్యాసం సారాంశం. ఎవరైతే తమ గడుల్లో బలవంతంగా బతుకమ్మ ఆడించారో వారే బతుకమ్మ ఆడే స్థితి తెలంగాణ ఉద్యమం తేనే తెచ్చింది. వాళ్ళ మెడలు వంచి బతుకమ్మను, బోనాలను నెత్తిమీద పెట్టుకునేలా చేయనే చేసింది. అంతేకాదు, సకల జనుల సమిష్టి చేతనలోకి మన సాంస్కృతిక ఆనవాళ్ళు బలీయమై, ఉద్యమ ?సోయిలోకి వచ్చేసరికి మళ్ళీ సజీవ స్మృతిలోకి వచ్చి చేరిన రెండే రెండు బొమ్మలు, రాజయ్య గీసినవే. ఒకటి%-% సద్దుల బతుకమ్మ, రెండు బోనాలు, ఈ రెండు బొమ్మలు రాష్ట్ర పండుగలుగా అయ్యేనాటికి ఎంతో ముందు, అనేక దశాబ్దాల క్రితమే వారు ఆ ఉత్సవాలను అపురూపంగా పదిలపరిచారు. చిత్రమేమిటంటే, 'ఫక్తు రాజకీయాల దశ' పోయి 'ప్రజా పాలన' అని మూడో దఫా ప్రభుత్వం వచ్చేనాటికి తెలంగాణ తల్లి చేతుల్లో బతుకమ్మ మాయం అయి ఉండొచ్చు గాక. కానీ, ఆయన చేసిన పని అంతకుముందే పరిసమాప్తి అయింది. అవును, వారు చిత్రించి పెట్టిన ఆ రెండు బొమ్మలు చేయవలసిన పని చేశాయి. ఇప్పుడు మిగితావి కూడా బయలుపడతాయి. అదే శత జయంతి ఆన. నేటి (ఆగస్టు 3) సాయంత్రం హైదరాబాద్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో కాపు రాజయ్య శత జయంతి ఉత్సవ సందర్భంగా కళా ప్రదర్శన ప్రారంభం. ఆగస్టు పది వరకూ ఉంటుంది. ఈ ప్రదర్శనలో బహుశా అనేక చిత్రాలు నూతన అంకురానికి ప్రేరేపణ ఇస్తాయనే నమ్ముతాను నేను. అవును, రాజయ్య సబ్బండ వర్ణాల చిత్రకారులు. వారు పండుగలు, పబ్బాలను మాత్రమే చిత్రించలేదు. నేడు బీసీ కుల గణన ద్వారా మొదటిసారిగా దేశవ్యాప్తంగా మెజారిటీ ప్రజగణన జరిగే తరుణం ఆసన్నమయ్యే సరికి వారు అసలైన ఉత్సవ రథాన్ని మన ముందుకు చేర్చనే చేర్చారు. ఆయన తీరొక్క కులాన్ని, వారి వ్యావృత్తులతో కూడి, కడు సుందరంగా ఎప్పుడో చిత్రించి ఉన్నారు. ఇకముందు వారి అన్ని చిత్రాలూ ఊరేగక మానవు. వెలికి తీయవలసిన సందర్భం ఇది. ఒక్క మాటలో భారతదేశ చిత్రకళా మండలంలోకి ఒకనాడు పరిపుష్టంగా తులతూగిన తెలంగాణ గ్రామాన్ని, అందలి మెజారిటీ కుల సముదాయాలను కాపు రాజయ్య ప్రతిక్షేపించి చూపినంత ఘనంగా మరొకరు చేయలేదు. వారు సహస్ర వృత్తుల సమస్త చిహ్నాలను ఉపరితల మానకంగా వేయలేదు. ఆయా వృత్తిదారులను వారి పనిపాటలే రక్తమాంసాలతో తమవైన అచ్చట్లు ముచ్చట్లతో తమవైన అలంకారాలతో ఒక కోలాటంగా చిత్రించి పెట్టారు. నేడు వాటిని చూడటం అంటే వాంఛితంగా నైరూప్యం చేసిన మెజారిటీ ప్రజల గ్రామీణ జీవన ఉత్సవాన్ని తిరిగి వాస్తవికంగా దర్శించడమే. అదే ఇప్పటి కవి సమయం లేదా చిత్రకళా పునరుజ్జీవన సందర్భం.

అనేకులకు వారి బతుకమ్మ, బోనాలతో పాటు రాజయ్య గీసిన రాధాకృష్ణుల చిత్రం తెలుసు. చాలామందికి తాటి చెట్టు ఎక్కుతున్న గౌడ్ తాలూకు 'రిస్కీ లైఫ్' తెలుసు. కానీ, వారి కాన్వాసు పెద్దది. అందులో కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, బెస్త, స్వర్ణకారి, మేదరి, పద్మశాలీ, వడ్డెరలు, నకాషీలే కాదు, యాదవులు, దూదేకులు, రజకులు ఎందరో ఉన్నారు. పరమాత్మ, జీవాత్మలతో సహా ఇంకా ఎన్నో చిత్రించారు. నిజానికి వారు సహస్ర వృత్తుల సమస్త చిహ్నంగా చూపింది 'కళ'ను. అవును. కళే ఒక్కో కులానికి ఉన్న బహుజన ప్రజల అసలైన విద్యా ఉద్యోగ ఔపాధిక సంస్కృతి అని, అదే స్వరాజ్యం అని ఆయన చిత్రించారు. అదే రాజయ్య రాజరికం. నిజానికి బహుజన సమాజాన్ని, ఒక్కో సముదాయంగా తరతరాలుగా వారు చేపట్టి అభివృద్ధి చేసిన పనులను 'వృత్తులు' అనే చాలా మంది భావించారు. వాటిని 'హస్తకళలు' అనే మాట్లాడారు. కానీ రాజయ్య తన లలిత కళలో ఒక్కో కులాన్ని గొప్ప జీవకళగా అభివ్యక్తం చేసి చూపారు. ఒకరి చేతుల్లో ఒకరు చేయుంచి ఊరు ఉమ్మడిగా సకల కులాల సమ్మేళనంగా, తీరొక్క మనుషుల సమిష్టి జీవన గ్రామంగా ఆయన దేనికదే ఒక బొమ్మగా చిత్రించి పెట్టారు. అదే వారి 'కళా భవనం'. మరో మాటలో ఆయన గ్రామాన్ని తన జానపద చిత్తమూ చిత్రంతో పల్లకీ ఎక్కేలా చేశారు. ఆ బోయలే అందులో ఊరేగేలా చిత్రించారు. ధ్వంసం కాకముందరి గ్రామాన్ని, మనం కోల్పోయిన గ్రామ పునాదిని, అందలి నాగరికతలను వారు చూపినంత విశిష్టంగా ఇంతటి వైవిధ్యంతో దేశంలోనే మరే చిత్రకారుడూ చిత్రించలేదు. అందువల్లే రాజయ్య శత జయంతి ఉత్సవం ఒక్క తెలంగాణకు, తెలుగు రాష్టాలకు పరిమితం కారాదు, దేశంలోని బహుళ ప్రజానీకపు బతుకులకు ఈ వేడుక పునరుజ్జీవన కానుక. ఒక ఎరుక. గణన. అందుకే సరికొత్తగా అనడం, వారి కళ సహస్ర వృత్తుల సమస్త చిహ్నం అని. అది ఒకనాడు కేవలం బతుకమ్మ బొమ్మగానే కానవచ్చింది. కానీ నేడు వారి శత జయంతి సమయానికి, ఒక్కో కులానికి చెందిన వారి బొమ్మలన్నీ తీరొక్క పూల వంటి ఒక సాంస్కృతిక సమ్మేళనంగా, ఒక గణనీయమైన వైవిధ్యంగా మన ముందుకు వచ్చాయని. అదే దేనికదే నిజమైన 'బతుకమ్మ'. విభిన్న పండుగగా చూడాలి. ఇక వారి ఒక్కో బొమ్మను లెక్కించి చూడాలి. అదే వారికి మనమిచ్చే ఘనమైన నీరాజనం.

## మీకు ఈ నట్స్ గురించి తెలుసా..?
## రోజూ గుప్పెడు తినండి చాలు, ఎన్నో లాభాలను పొందవచ్చు..!



బాదంపప్పు, పిస్తా, జీడిపప్పు.. ఇలా చాలా రకాల నట్స్ గురించి మనకు తెలుసు. కానీ మీరు ఎప్పుడైనా టైగర్ నట్స్ గురించి విన్నారా..? వీటిని మీరు సూపర్ మార్కెట్లలో చూసే ఉంటారు. కానీ వీటి పేరు టైగర్ నట్స్ అని మీకు తెలిసి ఉండదు. ఇతర నట్స్ లాగే ఈ నట్స్ కూడా మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిని కూడా మనం ఆహారంలో భాగం చేసుకోవచ్చు. టైగర్ నట్స్‌ను చుఫా లేదా ఎర్త్ ఆల్మండ్స్ అని పిలుస్తారు. అయితే ఇవి నట్స్ జాబితాకు చెందుతాయి. కానీ భూగర్భంలో పండుతాయి. ఈ నట్స్ మీద ముడతలు పడినట్లు తొక్క ఉంటుంది. ఇవి కాస్త తియ్యగా, క్రీమ్ రుచిని కలిగి ఉంటాయి. సాధారణ నట్స్ అంటే అలర్జీ ఉన్నవారు టైగర్ నట్స్‌ను తీసుకోవచ్చు. టైగర్ నట్స్‌ను రోజూ గుప్పెడు మోతాదులో తింటే అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ నట్స్‌ను తింటుంటే పలు వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

టైగర్ నట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. ఈ నట్స్‌లో రెసిస్టెంట్ స్టార్చ్ ఉంటుంది. ఇది కూడా ఫైబర్ లాగే పనిచేస్తుంది. ఈ నట్స్‌ను తింటే ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. టైగర్ నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తి మెరుగు పడుతుంది. ముఖ్యంగా అమైలేజ్, లైపేజ్, కాటలేజ్ అనే ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. దీంతో గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్తి తగ్గుతాయి.

**గుండె సంరక్షణకు..**

టైగర్ నట్స్‌ను తింటే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. ఇవి శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. టైగర్ నట్స్‌లో అర్జినైన్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది. ఇది రక్త నాళాలను వెడల్పుగా చేస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు రోజూ ఈ నట్స్‌ను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. ఈ నట్స్‌లో విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండెను, రక్త నాళాలను సంరక్షిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె సురక్షితంగా ఉంటుంది.

**డయాబెటిస్ ఉంటే..**

టైగర్ నట్స్‌లో అధికంగా ఉండే ఫైబర్ కారణంగా తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు రక్తంలో నెమ్మదిగా గ్లూకోజ్‌గా మారుతాయి. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఈ నట్స్‌లో ఉండే ఆర్జినైన్ అనే సమ్మేళనం ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతుంది. శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకునేలా చేస్తుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు ఈ నట్స్‌ను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. టైగర్ నట్స్‌లో విటమిన్ సి, ఇ అధికంగా ఉంటాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు సైతం ఎక్కువగానే ఉంటాయి, ఇవి ఇన్ ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఈ నట్స్‌లో అధికంగా ఉండే జింక్, ఐరన్ రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. టైగర్ నట్స్‌లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ నట్స్‌ను తింటే బ్యాక్టీరియా ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి. ఇలా టైగర్ నట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## ట్రంప్‌కు తలొగ్గిన మోదీ సర్కార్!.. రష్యా నుంచి చమురు దిగుమతులు కట్!

**అమెరికా నుంచి రెట్టింపు స్థాయిలో కొనుగోళ్లు**

**ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 114 % పెరుగుదల**

**అయినా లెక్కచేయనిట్రంప్.. టారిఫ్ వాత**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలకు లొంగిపోయిన కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆయనను ప్రసన్నం చేసుకోవడానికి శతవిధాలా చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టాయి. గత ఏప్రిల్‌లో ట్రంప్ చేసిన సుంకాల ప్రకటనతో బెదిరిపోయిన మోదీ ప్రభుత్వం అమెరికా నుంచి ముడి చమురు కొనుగోళ్లను రెట్టింపు చేసింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అమెరికా నుంచి ముడి చమురు కొనుగోళ్లు 114 శాతం పెరగడం విశేషం. 2024 ఏప్రిల్, జూన్ మధ్య త్రైమాసికంలో అమెరికా నుంచి దాదాపు రూ. 15,000 కోట్ల విలువైన చమురును భారత్ కొనుగోలు చేసింది. 2025 ఏప్రిల్, జూన్ మధ్య ఈ మొత్తం రూ. 32,000 కోట్లకు చేరుకుందని వర్గాలు వెల్లడించాయి.

**ట్రంప్ రాకతో పెరిగిన కొనుగోళ్లు**

2025 జనవరి, జూన్ మధ్య అమెరికా నుంచి రోజుకు 2,71,000 బ్యారెళ్ల ముడి చమురును భారత్ కొనుగోలు చేసింది. 2024లో అదే కాలంలో రోజుకు 1,80,000 బ్యారెళ్ల ముడి చమురు కొనుగోలు జరిగింది. గత ఏడాదితో పోలిస్తే ఇది 51 శాతం పెంపును సూచిస్తోంది. ఈ ఏడాదిలో ఒక్క జూలై నెలలోనే జూన్‌తో పోలిస్తే అమెరికా నుంచి ముడి చమురు దిగుమతులలో 23 శాతం పెరుగుదల ఉంది. భారత్ దిగుమతి చేసుకునే మొత్తం ముడి చమురులో అమెరికా వాటా 3 శాతం నుంచి 8 శాతానికి పెరగడం గమనార్హం.

**భారత్‌పై సుంకం విధింపు**

రష్యా నుంచి సైనిక పరికరాలు, చమురును కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు జూలై 30న ట్రంప్ ప్రకటించారు. ఉక్రెయిన్‌లో ప్రజలను చంపడం రష్యా ఆపాలని ప్రతి ఒక్కరూ కోరుతున్నప్పటికీ భారత్ మాత్రం రష్యా నుంచి చమురు దిగుమతులను కొనసాగిస్తూనే ఉందని, ఇది మంచిది కాదని ట్రంప్ అన్నారు. రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తున్నందుకు ఆగస్టు 1 నుంచి భారత్ 25 శాతం సుంకం, జరిమానా కట్టాలని ప్రకటించారు. ప్రస్తుతం భారత్ తన చమురు అవసరాలలో సుమారు 40 శాతాన్ని రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్నది. రష్యా నుంచి ప్రతిరోజు 11.50 లక్షల బ్యారెళ్ల ముడి చమురును భారత్ ప్రస్తుతం దిగుమతి చేసుకుంటున్నది.

**అమెరికా ఒత్తిడికి తలొగ్గి**

అమెరికా నుంచి వస్తున్న ఒత్తిళ్లు, పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకుని రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ దాదాపు నిలిపివేసిందని రాయిటర్స్ వార్తాసంస్థ కథనం పేర్కొంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం వంటి భారతీయ చమురు కంపెనీలు రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేశాయని తెలిపింది. రాయితీలు తగ్గడం, సరకు రవాణాలో ఇబ్బందులు తలెత్తడమే ఇందుకు కారణమని వార్తాసంస్థ పేర్కొంది. రష్యా నుంచి ముడి చమురును 2022 నుంచి కొనుగోలు చేస్తున్నా మొట్టమొదటిసారి అతి తక్కువ రాయితీ ఇప్పుడే లభిస్తున్నదని, దీంతో రష్యా నుంచి కొనుగోళ్లను భారతీయ చమురు సంస్థలే నిలిపివేశాయని వార్తాసంస్థ పేర్కొంది. అయితే, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేస్తున్నట్లు వస్తున్న వార్తలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. రష్యా నుంచి ఇక ఎక్కువ కాలం చమురును భారత్ కొనుగోలు చేయదని వార్తలు వస్తున్నాయని, అయితే ఈ వార్తలలోని నిజానిజాలు తనకు తెలియవని ఆయన వ్యాఖ్యానించారు. ఒకవేళ అదే జరిగితే మంచి విషయమేనని అన్నారు. తర్వాత ఏం జరుగుతుందో వేచి చూద్దామని కూడా ఆయన వ్యాఖ్యానించారు. దీనిపై విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ స్పందిస్తూ.. భారత చమురు అవసరాలకు సంబంధించి అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల ఆధారంగా, అప్పటి అంతర్జాతీయ పరిస్థితులను బట్టి నిర్ణయాలు ఉంటాయని చెప్పారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపివేశారా లేదా అన్నది సూటిగా సమాధానం చెప్పలేదు.

**భారత్‌పై మోయలేని భారం**

అమెరికా ఒత్తిడికి తలొగ్గి రష్యా నుంచి ముడి చమురు, రక్షణ పరికరాల దిగుమతులను భారత్ పూర్తిగా నిలిపివేసిన పక్షంలో భారత్ చమురు దిగుమతి ఖర్చులు ఏటా 1100 కోట్ల డాలర్లకు (దాదాపు 95 వేల కోట్లు) పెరుగుతాయని నిపుణులు హెచ్చరించారు. ప్రపంచంలోనే మూడవ అతి పెద్ద చమురు దిగుమతిదారైన భారత్ భారీ రాయితీతో రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకుని గణనీయ స్థాయిలో ప్రయోజనం పొందింది.

## టెస్లా సెకెండ్ షోరూం ప్రారంభానికి రంగం సిద్ధం..
## ఎప్పుడు, ఎక్కడో తెలుసా..?



ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజంటెస్లా అధికారికంగా భారత విపణిలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. గత నెల 15న ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూంను ప్రారంభించింది. ఇప్పుడు రెండో షోరూం ప్రారంభించేందుకు టెస్లా సిద్ధమైంది. దేశ రాజధాని ఢిల్లీ లో తన సెకెండ్ షోరూంను తెరవబోతోంది. ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో గల ఏరోసిటీ లో టెస్లా సెకెండ్ షోరూంను ఆగస్టు 11న ఓపెన్ చేయనుంది.ఇందుకోసం వరల్డ్‌మార్క్ కాంప్లెక్స్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ లీజుకు తీసుకున్నట్లు తెలిసింది. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను నెలకు రూ.25 లక్షలు అద్దె చెల్లించేలా కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ డీల్ కుదుర్చుకున్నట్లు తెలిసింది.

### మోడల్ కార్ల అమ్మకాలు..

ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన 'వై' మోడల్ కార్లను భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది టెస్లా. %=ఔణ% (రియర్-వీల్ డ్రైవ్), లాంగ్-రేంజ్ వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్-వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు, లాంగ్-రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది. వీటి 'ఆన్ రోడ్' ధరల్ని పరిశీలిస్తే %=ఔణ% వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్-రేంజ్ వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జీఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది. ఈ వాహనాలు చైనాలోని టెస్లా షాంఘై గిగాఫ్యాక్టరీ నుంచి దిగుమతయ్యాయి. ఈ వై మోడల్ వేరియంట్ ధరలు అమెరికాలో 44,990 డాలర్లు (భారత కరెన్సీలో రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్ (రూ.31.57 లక్షలు), జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09 లక్షలు)గా ఉన్నాయి. వీటితో పోలిస్తే భారత్‌లోనే ఈ వై మోడల్ ధరలు అధికం కావడం గమనార్హం. దిగుమతి సుంకం, లాజిస్టిక్స్ ఖర్చులే ధర పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది.

## ఆల్ టైమ్ రికార్డ్..
## ఒక్కరోజే 70 కోట్ల యూపీఐ లావాదేవీలు!




డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) సరికొత్త మైలురాయిని చేరుకుంది. చరిత్రలో తొలిసారి ఈ నెల 2న ఒకే రోజులో ఏకంగా 70 కోట్ల లావాదేవీల మైలురాయిని అధిగమించి ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది. గత రెండేళ్లలో రోజువారీ లావాదేవీల సంఖ్య రెట్టింపు అయ్యింది. 2023 ఆగస్టులో యూపీఐ రోజుకు దాదాపు 350 మిలియన్ల (35 కోట్ల) లావాదేవీలను నమోదు చేసింది. ఇక గతేడాది ఆగస్టులో దాదాపు 500 మిలియన్ల (50 కోట్ల) లావాదేవీలు జరిగాయి. కాగా, ఈ ఏడాది జూన్ నాటికి దేశంలో రోజువారీ యూపీఐ లావాదేవీల సగటు 61.3 కోట్లు దాటిపోయింది. వాటి విలువ రూ.80 వేల కోట్లు. కేవలం కొన్ని వారాల్లోనే ఈ సంఖ్య 70 కోట్లు దాటడం విశేషం. 2027 నాటికి రోజువారీ యూపీఐ లావాదేవీల సంఖ్య 100 కోట్లకు చేరుకుంటుందని నిపుణుల అంచనా. భవిష్యత్తులో రోజుకు 100 కోట్ల లావాదేవీలను చేరుకోవడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామని యూపీఐ నిర్వాహక సంస్థ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) పేర్కొంది. సులభమైన వినియోగ విధానం, వ్యాపారుల నుంచి లభిస్తున్న ఆదరణే ఈ వృద్ధికి కారణమని ఎన్‌పీసీఐ తెలిపింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 49.1 కోట్ల మంది వినియోగదారులు, 6.5 కోట్ల మంది వ్యాపారులు యూపీఐని వాడుతున్నారు.

### రూ.80 వేల కోట్లకు పెరిగిన విలువ

2016లో సాధారణంగా ప్రారంభమైన యూపీఐ చెల్లింపులు ఇప్పుడు తారాస్థాయికి చేరాయి. 2017 జూన్‌లో యూపీఐ లావాదేవీల రోజువారీ సగటు 3.5 లక్షలుగా ఉండగా.. ఈ ఏడాది జూన్ నాటికి అది 1,750 రెట్లు పెరిగి 61.3 కోట్లకు చేరింది. ఇదే సమయంలో రోజువారీ యూపీఐ లావాదేవీల విలువ రూ.80 వేల కోట్లు దాటిపోయింది.

## గత ఐదేండ్లలో జీఎస్టీ ఎగవేతలు..
## రూ.7.08 లక్షల కోట్లు

ఐటీసీ మోసాలే రూ.1.79 లక్షల కోట్లు




ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన ఐదేండ్ల కాలంలో కేంద్ర వస్తు, సేవల పన్ను (సీజీఎస్టీ) ఫీల్డ్ అధికారులు దాదాపు రూ.7.08 లక్షల కోట్ల పన్ను ఎగవేతల్ని గుర్తించారు. ఇందులో సుమారు రూ.1.79 లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) మోసాలు కూడా ఉన్నట్టు సోమవారం లోక్‌సభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి ప్రకటించారు. ఈ ఐదేండ్లలో 91,370 పన్ను ఎగవేత కేసులు నమోదవగా, వీటిలో 44,938 కేసులు ఐటీసీ మోసాలకు సంబంధించినవే. కాగా, పన్నుల రికవరీల్లో భాగంగా జరిగిన వాలంటరీ డిపాజిట్లు రూ.1.29 లక్షల కోట్లుగా ఉన్నట్టు మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. పన్ను ఎగవేతల్ని నియంత్రించడానికి అటు ప్రభుత్వం, ఇటు జీఎస్టీఎన్ కలిసి ఈ-ఇన్వాయిసింగ్ ద్వారా డిజిటైజేషన్ వంటి అనేక చర్యలు చేపడుతున్నాయన్నారు. మరోవైపు ఐరన్, స్టీల్ రంగంలో రూ.47.12 కోట్ల ఐటీసీ మోసాన్ని జీఎస్టీ అధికారులు గుర్తించారు. సీజీఎస్టీ ఢిల్లీ సౌత్ కమిషనరేట్ పరిధిలోని పన్ను ఎగవేతల నియంత్రణ అధికారులు ఈ కేసులో ఒకరిని అరెస్టు చేసినట్టు ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. రూ.261 కోట్ల నకిలీ ఇన్వాయిస్‌లతో అక్రమార్కులు ఈ మోసానికి తెగబడ్డారు. కాగా, దేశవ్యాప్తంగా జీఎస్టీ అప్పిలెట్ ట్రిబ్యునల్ బెంచీలు పనిచేసేలా కృషి చేయాలని, నిర్దిష్ట వ్యవధిలో దీన్ని పూర్తిచేసేందుకు అన్ని రాష్ట్రాలతో ముందుకెళ్లాలని కేంద్రానికి పార్లమెంటరీ కమిటీ సూచించింది.

## వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కేది అప్పుడే..
## ప్రకటించిన రైల్వే మంత్రి..ఎలా ఉంటుందో తెలుసా?



మొదటి వందే భారత్ స్లీపర్ రైలు ఏ మార్గాల్లో నడుస్తుందో రైల్వేలు ఇంకా స్పష్టం చేయలేదు. రైల్వే బోర్డు త్వరలో ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటుంది. సుదూర ప్రయాణానికి డిమాండ్ ఎక్కువగా ఉన్న మార్గాల్లో ఈ రైలు నడుస్తుందని భావిస్తున్నారు.. భారతీయ రైల్వేలు త్వరలో తన సెమీ హై-స్పీడ్ రైళ్ల నెట్‌వర్క్‌కు కొత్త పేరును జోడించబోతున్నాయి. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు ఉన్న అపారమైన ప్రజాదరణ దృష్ట్యా, రైల్వేలు ఇప్పుడు వందే భారత్ స్లీపర్ రైలును ప్రారంభించాలని నిర్ణయించాయి. గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వందే భారత్ స్లీపర్ రైలు సెప్టెంబర్ 2025 నుండి నడపడం ప్రారంభిస్తామని ప్రకటించారు. సుదూర ప్రయాణాల సమయంలో వందే భారత్‌లో సౌకర్యవంతమైన స్లీపర్ కోచ్ సౌకర్యాన్ని కోరుకునే ప్రయాణికులకు ఈ వార్త ప్రత్యేకమైనది. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ దాని వేగం, ఆధునిక సౌకర్యాలకు ప్రసిద్ధి చెందింది. కానీ ఇప్పటివరకు ఇది చైర్ కార్ (సిట్టింగ్ సీట్) రైలుగా మాత్రమే నడుస్తోంది. సుదూర ప్రయాణాలలో కూర్చున్నప్పుడు ప్రయాణికులు ప్రయాణించడంలో అసౌకర్యాన్ని ఎదుర్కొనేవారు, అలాగే రాత్రిపూట ఈ సమస్య మరింత పెరిగేది. ఈ లోపాన్ని అధిగమించడానికి రైల్వేలు వందే భారత్ స్లీపర్ రైలును నడపడానికి సన్నాహాలు ప్రారంభించాయి. ఈ రైలు వచ్చే నెల అంటే సెప్టెంబర్ 2025 నుండి ట్రాక్‌పై ఎక్కనుందని రైల్వే మంత్రి స్పష్టం చేశారు. ఈ రైలు ట్రయల్ రన్ కూడా పూర్తయింది. ఇప్పుడు కొన్ని తుది సాంకేతిక పరీక్షలు, కమీషనింగ్ ప్రక్రియ జరుగుతోంది. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే, రైలు ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుంది.

### వందే భారత్ స్లీపర్ రైలులో ప్రత్యేకత ఏమిటి?

వందే భారత్ స్లీపర్ రైలును ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ లోని (భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్) తయారు చేసింది. ఈ రైలు పూర్తిగా ఎయిర్ కండిషన్డ్ గా ఉంటుంది. 16 కోచ్‌లు ఉంటాయి. ఈ కోచ్‌లను మూడు వర్గాలుగా విభజించారు.

**ఫస్ట్ క్లాస్:** అత్యంత ప్రీమియం, సౌకర్యవంతమైన కోచ్. దీనిలో ప్రయాణికులకు ప్రత్యేక సౌకర్యాలు లభిస్తాయి.

**సెకండ్ టైర్:** మిడిల్ లెవల్ కోచ్. ఇది సౌకర్యం, సౌలభ్యం, ఉత్తమంగా ఉంటుంది.

**త్రీ టైర్:** ఆర్థికంగా చౌకైనది. కానీ ఆధునిక సౌకర్యాలతో కూడిన కోచ్.

ఈ రైలులో ఒకేసారి 1128 మంది ప్రయాణికులు ప్రయాణించవచ్చు. ప్రతి కోచ్‌ను సుదూర ప్రయాణంలో కూడా ప్రయాణికులకు పూర్తి సౌకర్యం లభించే విధంగా రూపొందించారు.

### ఈ సౌకర్యాలు వందే భారత్ స్లీపర్‌లో..

వందే భారత్ స్లీపర్ రైలులో ఇలాంటి అనేక సౌకర్యాలు ఉంటాయి. ఇవి ఇతర రైళ్ల కంటే భిన్నంగా ఉంటాయి. రైల్వేలు ఈ రైలును ఆధునిక సాంకేతికత, ప్రయాణికుల సౌకర్యాలతో అమర్చాయి. టచ్-ఫ్రీ బయో-వాక్యూమ్ టాయిలెట్: పరిశుభ్రత, పరిశుభ్రతపై పూర్తి శ్రద్ధ పెట్టి కోచ్‌లను తయారు చేశారు.


**అటెండెంట్ బటన్:** ప్రయాణికులు ఏదైనా సహాయం కోసం వెంటనే అటెండెంట్‌కు కాల్ చేయవచ్చు.

**మాడ్యులర్ ప్యాంట్రీ:** ఆహారం, పానీయాల సౌకర్యాలను మరింత మెరుగుపర్చేలా సదుపాయాలున్నాయి.

**సీసీటీవీ:** భద్రత కోసం రైలులో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు.

అయితే మొదటి వందే భారత్ స్లీపర్ రైలు ఏ మార్గాల్లో నడుస్తుందో రైల్వేలు ఇంకా స్పష్టం చేయలేదు. రైల్వే బోర్డు త్వరలో ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటుంది. సుదూర ప్రయాణానికి డిమాండ్ ఎక్కువగా ఉన్న మార్గాల్లో ఈ రైలు నడుస్తుందని భావిస్తున్నారు. వీటిలో ఢిల్లీ-ముంబై, ఢిల్లీ-హౌరా లేదా ముంబై-అహ్మదాబాద్ వంటి రద్దీ మార్గాలు ఉండవచ్చు.

## టాటా, అంబానీ చేయలేనిది పతంజలి చేసింది..
## భారీ లాభాలను ఆర్జించేలా చేసింది




జూలైలో పతంజలి కంపెనీ భారీ లాభాలను ఆర్జించింది. జూన్ చివరి ట్రేడింగ్ రోజున పతంజలి ఫుడ్స్ షేర్లు రూ. 1,650.35 వద్ద ఉన్నాయి. జూలై 31న ఇది రూ. 1,882.40కి చేరుకుంది. అంటే పతంజలి స్టాక్ రూ. 232.05 పెరిగింది. కంపెనీ మార్కెట్ క్యాప్ మంచి.. దేశంలో అతిపెద్ద సంస్థాగత పెట్టుబడిదారు ఎల్ఐసి జూలై నెలలో రూ. 66 వేల కోట్ల నష్టాన్ని చవిచూసింది. ఈ నష్టాన్ని దేశంలోని పెద్ద బ్లూ చిప్ కంపెనీలు మాత్రమే చవిచూశాయి. వీటిలో ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా గ్రూప్‌లోని అతిపెద్ద కంపెనీ టిసిఎస్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐడిబిఐ బ్యాంక్ మొదలైనవి ఉన్నాయి. మరోవైపు దేశంలోని ప్రముఖ ఎఫ్ఎంసిజి కంపెనీలలో ఒకటైన పతంజలి ఫుడ్స్, ఎల్ఐసిని డబ్బు సంపాదించడంలో ఎటువంటి ప్రయత్నం చేయలేదు. అంటే దేశంలోని బ్లూ చిప్ కంపెనీలు ఎల్ఐసికి నష్టదాయక ఒప్పందంగా నిరూపించాయి. మరోవైపు పతంజలి ఎల్ఐసికి లాభదాయక ఒప్పందంగా నిరూపించింది. ఎల్ఐసికి పతంజలి ఎంత రాబడిని ఇచ్చిందో కూడా తెలుసుకుందాం.

### పతంజలితో ఎల్ఐసీకి ఎంత బెనిఫిట్!

దేశంలోని ప్రముఖ కంపెనీలలో ఒకటైన పతంజలి ఫుడ్స్ కి అంత రాబడిని ఇచ్చి ఉండకపోవచ్చు. కానీ పోర్ట్‌ఫోలియోలో జూలై నెలలో పడిపోతున్న మార్కెట్‌లో కి రాబడిని ఇచ్చిన కంపెనీలలో పతంజలి ఉంది. స్టాక్ మార్కెట్ డేటా ప్రకారం.. జూలై నెలలో పతంజలి కి 14 శాతం రాబడిని ఇచ్చింది. మనం దానిని రూపాయలలో చూస్తే పోర్ట్‌ఫోలియోలో పతంజలి పెట్టుబడి విలువ రూ. 768 కోట్లు పెరిగింది. పతంజలితో పాటు %×జ×జ×% బ్యాంక్, బ్యాంక్ కూడా కి రాబడిని ఇచ్చాయి. మరోవైపు స్టీల్, మారుతి సుజుకి, అంబుజా సిమెంట్స్ కూడా సానుకూల రాబడిని ఇచ్చాయి.


### జూలైలో పతంజలి ఎంత లాభం పొందింది?

జూలైలో పతంజలి కంపెనీ భారీ లాభాలను ఆర్జించింది. జూన్ చివరి ట్రేడింగ్ రోజున పతంజలి ఫుడ్స్ షేర్లు రూ. 1,650.35 వద్ద ఉన్నాయి. జూలై 31న ఇది రూ. 1,882.40కి చేరుకుంది. అంటే పతంజలి స్టాక్ రూ. 232.05 పెరిగింది. కంపెనీ మార్కెట్ క్యాప్ మంచి పెరుగుదలను చూసింది. జూన్ 30న కంపెనీ వాల్యుయేషన్ రూ. 59,826.23 కోట్లు. జూలై 31న ఇది రూ. 68,238.19 కోట్లకు పెరిగింది. అంటే కంపెనీ వాల్యుయేషన్ ఒక నెలలో రూ. 8,411.96 కోట్లు పెరిగింది.

### కంపెనీ షేర్ల ప్రస్తుత స్థితి ఏమిటి?

కంపెనీ షేర్ల ప్రస్తుత స్థితిని పరిశీలిస్తే.. జూలై 5న మధ్యాహ్నం 12:20 గంటలకు కంపెనీ షేరు ఒక శాతం క్షీణతతో రూ.1,844.05 వద్ద ట్రేడవుతోంది. కంపెనీ షేరు కూడా రూ.1,839.65తో రోజు కనిష్ట స్థాయికి చేరుకుంది. కంపెనీ షేరు రూ.1,854.05 వద్ద తగ్గుదలతో ప్రారంభమైంది. సోమవారం కంపెనీ షేరు రూ.1,862.60 వద్ద కనిపించింది. అంటే ఆగస్టు నెలలో కంపెనీ షేరు 2.27 శాతం తగ్గింది.

## అబ్బబ్బో చల్ల చల్లగా..! సామాన్యులకు పోర్టబుల్ ఏసీలు.. ధర వెరీ చీప్..




అన్-సీజనల్ ఉక్కపోత, వేడికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమయంలో ఏసీ, కూలర్‌లతో కరెంట్ బిల్లు తడిసిమోపెడు చేసుకునే బదులు.. ఈ పోర్టబుల్ ఏసీలపై ఓ లుక్కేయండి. వీటిని ఎక్కడికైనా తీసుకుని వెళ్లొచ్చు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఓసారి లుక్కేయండి. అసలే ఇప్పుడు వర్షాకాలం. వర్షాలు మొత్తుతాయ్ అని అందరూ అనుకుంటుంటే.. అవి కాస్తా ముఖం చాటేశాయి. చల్లచల్లగా ఉండాల్సిన వాతావరణంలో కూడా ఉక్కపోత, వేడి పెరిగిపోతోంది. ఈ అన్-సీజనల్ ఉక్కపోతకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి సమయంలోనే ఏసీ, కూలర్‌ల వైపు మొగ్గుచూపుతున్నారు. అయితే ఈ ఏసీ, కూలర్‌లు.. ఒక గంట వేస్తే చాలు.. కరెంట్ బిల్లుతో చుక్కలు చూడాల్సిందే. మరి అలాంటప్పుడు.. మీ చేతిలోనే రిమోట్ ఉండేలా.. తక్కువ కరెంట్ ఖర్చుతో మీరుంటున్న రూమ్‌ను ఈజీగా చల్లబరుచుకోవచ్చు. అదే పోర్టబుల్ ఏసీ. ఈ-కామర్స్ సైట్లలో ఈ పోర్టబుల్ ఏసీలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. వీటిని మీరు ఇంట్లో ఎక్కడైనా పెట్టొచ్చు, ఎక్కడికైనా తీసుకుని వెళ్లొచ్చు. బరువు కూడా చాలా తక్కువ. మరి లేట్ ఎందుకు ఓ పోర్టబుల్ ఏసీ గురించి.? దాని ఫీచర్ల గురించి ఇప్పుడు తెలుసుకుందామా.. ఈ పోర్టబుల్ ఏసీ ఈ-కామర్స్ సైట్ అమెజాన్‌లో అందుబాటులో ఉంది. దీని అసలు ధర రూ. 2,889 కాగా.. 48 శాతం తగ్గింపుతో రూ. 1489కి లభిస్తోంది. దీనిలో 2400 చార్జబుల్ బ్యాటరీ ఉండగా.. సీ-కేబుల్, పవర్ బ్యాంక్, కార్ చార్జర్, యూఎస్బీ డివైజ్.. ఇలా వేటితోనైనా దాన్ని చార్జ్ చేసుకోవచ్చు. ఈ పోర్టబుల్ ఏసీని ఎక్కడికైనా తీసుకెళ్లేందుకు హ్యాండిల్ సౌకర్యం కూడా ఉంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com